Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యమతి

కె. వి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

oundation

Gurukul Ka

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded free of cost with the compliments of the Department of Education Government of India, New Delhi.

30
DONATION

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యమతి



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

భాగ్యనగర నిర్మాణ ప్రేరకురాలు

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యమతి

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय
8630

కె. వి. భూపాలరావు

ప్రచురణ :
మహామంత్రి మాదన్న ట్రస్టు
3-4-526/41, లింగంపల్లి, హైదరాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ : 16-3-1993

ప్రతులు : 1000

సర్వస్వామ్య సంకలితము

వెల : 25-00

ముద్రణ : లక్ష్మీ గణపతి ప్రింటింగ్ ప్రెస్,
SRT-199, 1-1-379-50/1, జవహర్‌నగర్,
హైదరాబాద్ - 500 020.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిచయము

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

—డా॥ బి. విష్ణుకృష్ణశాస్త్రి

ఆత్మీయులు, చిరకాల మిత్రులు శ్రీ కె. వి. భూపాలరావుగారు తమ భాగమతి పుస్తకానికి పరిచయ వాక్యాలు వ్రాసి పంపమని ఒక ఉత్తరంతో సహా తమ వ్రాత ప్రతిని పంపినపుడు అంతటి సమర్థత లేకున్నా ఆజ్ఞా నిబద్ధుడనై సాహసించాను. పరిచయ వాక్యాలు వ్రాయ మనటంలో శ్రీ భూపాలరావుగారి పరమోద్దేశం కులీ కుతుబ్‌షా ప్రియురాలు భాగమతి అనే ఆమె అస్థిత్వాన్ని నమ్ముతున్నావా లేక కట్టు కథేనా అనే విషయాన్ని నా నుండి రాబట్టాలనే కానీ, వారి పుస్త కాన్ని పరిచయం చేసే నా అర్హతను పరీక్షించాలని కాదేమో!

భాగమతి అస్తిత్వం గూర్చి నేటివరకు తర్జనభర్జనలు జరుగు తూనే ఉన్నాయి. కొందరు ఈ కథ ఒట్టి పుక్కిటి పురాణమనీ, కొందరు కుతుబ్‌షాహీ వంశ చరిత్రలో భాగమతి ఒక మైలురాయి వంటిదని నమ్ముతున్నారు. భూపాలరావుగారు తమ పుస్తకంలో నుడివినట్లు కొందరు ఛాందస చరిత్రకారులు ఆమె చరిత్ర కట్టుకథని వ్రాయటం జరిగింది. మన దురదృష్టం ఏమంటే ఆమె కథలోని నిజా నిజాలు నిరూపణ చేయాలనే తపనకంటే, ఆ కథను వారి వారి అవస రాలకు మలచుకోవాలనే ప్రయత్నాలు నేటివరకు ఎక్కువగా జరిగినాయి. అభాగ్యురాలు ఆమె కూడా నేటి రాజకీయాలకు అతీతురాలు కాలేక కన్నీరు కారుస్తూ చరిత్ర పుటల్లో దాగున్నది.

భాగమతి ఖులీ కుతుబ్‌ల ప్రణయగాథ సత్యదూరమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దనటానికి ఏ మాత్రం అవకాశం లేదు. ఈ విషయాన్ని నిరూపించ టానికి శ్రీ భూపాలరావుగారు ఎంతగానో శ్రమించారు. క్రీ.శ. 1590-94 మధ్యకాలంలో అహ్మద్ నగరంలో మొగలు రాజు ప్రతినిధి ఫైజీ భాగమతి ఒక ముదుసలి వేశ్యయని మహ్మద్ ఖులీ యొక్క ఉంపుడు గత్తె అని (ఫహిషాయి కున్హా అనీ) ఆమె జ్ఞాపకార్థం భాగ్‌నగరాన్ని నిర్మించాడని వ్రాశాడు. సరిగా అదే కాలంలో అంటే క్రీ.శ.1590-91 ప్రాంతంలో హైదరాబాద్ నగరం నిర్మింపబడింది. ఇంచుమించు సమ కాలీనుడైన నిజాముద్దీన్ తను వ్రాసిన "తబాకతీ అక్బర్‌షాహి" అనే గ్రంథంలో భాగమతి, ఖులీల ప్రేమను ఉటంకిస్తూ ఆమె పేరుమీదనే నగర నిర్మాణం జరిగిందని వ్రాశాడు. మహ్మద్ ఖులీ అవసాన దశ అంటే 1610 ప్రాంతంలో ఫెరిస్తా అనే చరిత్రకారుడు భాగమతిని ఒక వేశ్యగా చెప్తూ ఆమె గోల్కొండ సందర్శించినప్పుడల్లా ఆమె వెంట 1000 మంది అశ్వికులు వెళ్లేవారని ఆమె పేరున భాగ్‌నగర్ నిర్మింపబడిందనీ, తదనంతరం హైదరాబాదుగా మారిందని వ్రాశాడు. ఇంతమంది సమకాలీనుల వ్రాతలు హరోన్‌ఖాన్ షేర్వాణికి అవాస్త వాలుగా గోచరించటం విస్మయ పరుస్తుంది. మహ్మద్‌ఖులీ మరణించిన 70 సం॥ల తదనంతరం హైదరాబాద్ సందర్శించిన టావర్నియర్ ఇది ఉద్యానవనాలున్న నగరం కాబట్టి భాగ్‌నగరం అని పిలువబడేదని వ్రాసిన మాటలో షేర్వాణీగారికి నిజం కనబడటం చరిత్రకు ద్రోహం చేయటం కాక మరేమిటి? ఫైజీ, నిజాముద్దీన్, ఫెరిస్తాలు మహ్మద్ ఖులీకి భాగ్యనగర నిర్మాణానికి ఇంచుమించు సమకాలీనులు. టావర్ని యర్ హైదరాబాద్ సందర్శించినప్పుడు మహ్మద్‌ఖులీ మనుమడు అబ్దుల్లా రాజ్యం చేస్తున్నాడు. 1666 వ సంవత్సరంలో హైదరాబాద్ సందర్శించిన థీవెనా ఈ నగరాన్ని భాగ్‌నగరమని, హైదరాబాద్ అనీ రెండు పేర్లతోను పిలుస్తారని వ్రాశాడు.

కుతుబుషాహి రాజుల కాలం వారి ఆధ్వర్యంలో వ్రాయించబడ్డ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తారీఖ్ మహమ్మద్ కుతుబ్‌షా అనే గ్రంథంలో భాగమతి గాథ లేక పోవటం చేత భాగమతికే అస్తిత్వమే లేదనటం సమంజసం కాదు. మహమ్మద్ కులీ జామాత, వారసుడు అయిన సుల్తాను మహమ్మద్ ఒక ఛాందసుడు. నిరంతరం భగవదారాధనలో కాలం వెళ్ళబుచ్చే వాడు. కాబట్టే అతడి రాజ్య కాలంలో అతడి భార్య హయత్‌బక్షీ బేగం అన్ని రాచకార్యాలు చక్కపెడ్తూ వుండేది. సుల్తాన్ మహమ్మద్ కాలంలో వ్రాయించబడ్డ తారీఖ్ మహమ్మద్ కుతుబ్‌షాలో తన మామ ఒక హిందూ "ముసలి వేశ్య" భాగమతి పేరుమీద పట్టణం నిర్మిం చాడని వ్రాయకపోవడంలో ఆశ్చర్యమేముంది? ఆ "ముదుసలి వేశ్య" తన అత్తగారే అయివుండ వచ్చునని భూపాలరావుగారు చక్కగా ఊహించారు. తరువాతి కాలంలో వ్రాయబడ్డ హదీఖతుస్ సలాతీన్‌లో గాని, హదాయిక్ఉస్ సలాతీన్‌లలోకూడా భాగమతి గాథ లేకపోవటానికి కారణం మహమ్మద్ కులీ వారసులు ఆమె గాథ తమ వంశ ప్రతిష్ఠకు భంగం కలుగచేస్తుందని తలచి ఉండవచ్చు. తమతమ ప్రత్యేకతలను చూపుకోవడానికో లేక తమ ఛాందస భావాలతో నిజాలని కప్పిపుచ్చ ప్రయత్నించే కొందరు ఆధునిక చరిత్రకారుల భావాలెలావున్నా భాగమతి గాథ పరమ సత్యమని వ్రాసిన భూపాలరావుగారికి నా జోహార్లు. సత్యమని చెప్పడం వలనగాని అసత్యమని చెప్పడంవలన గాని మనకి ఒరిగేది ఏమీలేదు. సత్యాన్ని అసత్యమని, అసత్యాన్ని సత్యమని చెప్పడం చరిత్రకు, జాతికి ద్రోహం చేయడమే. ఆ విచక్షణ లేని వ్రాతలు చరిత్రలనిపించుకోవు" పుక్కిటి పురాణాలవుతాయి.

భద్రాచలంలోని రామాలయాన్ని నిర్మించిన కంచర్ల గోపన్న అనే రామదాసుకు ప్రస్తుత ఆధారాలనిబట్టి చరిత్రలో స్థానం లేదు. కాని భద్రాచల రామాయణం సత్యం అతడు చేయించి, అతని కీర్తనలలో వర్ణించిన ఆభరణాలు సత్యం, అతడు జన్మించిన ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి సత్యం. అతడి మేనమామలు అక్కన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాదన్నలు సత్యం. అబుల్ హసన్ తానీషా సత్యం. గోల్కొండలో అతడు బందీచేయబడ్డ చీకటికొట్టు సత్యం. అతడు వ్రాసిన శతకం, కీర్తనలు సత్యాలు. ఇవన్నీ వాస్తవాలయినప్పుడు రామదాసు ఉనికి గూడా వాస్తవమే. చరిత్ర రచనలకు ప్రజా బాహుళ్యంలో ప్రచారంలో ఉన్న కథలు గూడా ఎంతగానో ఉపయోగపడ్డాయి.

మరొక ముఖ్య ఉదాహరణ. పెక్కుమంది చరిత్రకారులలో మహమ్మద్ కులీ రాజ్యకాలం ఒక స్వర్ణయుగమని భావన ఉన్నది. ఆయన కాలంలో కుతుబుషాహి వాస్తుశిల్పం ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది. అనేకమంది హిందువులు ఉన్నత పదవులు అలంకరించారు. హిందూ ముస్లింలు అరమరికలు లేకుండా సఖ్యంగా జీవించేవారని నమ్ముతున్నాం. కొండవీటిసీమలో పరిస్థితులు చక్క పెట్టడానికి మహమ్మద్ కులీ నియమించిన అమీనుల్ ముల్కు చేసిన ఆగడాలకు అన్యాయాలకు అంతులేదు. కొండవీడు దగ్గర్లోని దేవాలయాన్ని ఊడదీసి మసీదులు కట్టించాడు. పరివార దేవతల, మూల విరాట్టుల విగ్రహాలను చిన్నాభిన్నం చేయించాడు. దుర్గామాత విగ్రహాన్ని పగులగొట్టి, గోపురాన్ని తదితర కట్టడాలని ఊడదీసి మసీదు నిర్మించాడు. యాబలూరులోని శివాలయాన్ని కేశవస్వామి ఆలయాన్ని ధ్వంసంచేసి ఊడదీయించాడు. జలపాలేశ్వర దేవాలయాన్ని పడగొట్టి ఆ దేవాలయంలోని 16 స్తంభాలతో మసీదు నిర్మించాడు. ఆ మసీదు మీద 4 స్తంభాలతో మహల్ నిర్మించి మల్కామహల్ అని పేరుంచాడు. జిజియా పన్ను విధించి ప్రజలను కాల్చుకుతిన్నాడు. మసీదు పై భాగంలో నిర్మించిన మల్కా మహల్‌లో విలాస స్త్రీలతో సంభోగించేవాడు. ఈ రాక్షస కృత్యాలు స్థానిక కరణాల ద్వారాను నాదెండ్ల సమితి చౌదరీల ద్వారాను మహమ్మద్ కులీకి నివేదింపబడ్డాయి. అతడిని గోల్కొండకు రప్పించి విచారణ జరిపి దేశ బహిష్కారం చేశాడు. అతడి కండ్లు పెరికించాడని గూడా కొందరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్తారు. ఈ విషయం కర్నల్ మెకంజీ వ్రాయించిన అమీనాబాదు కైఫియతులో పూసగ్రుచ్చినట్లు వ్రాయబడ్డది. ఇంతకు ముందు శ్రీకాకుళం జిల్లాలోని కాంసిం కోటను స్వాదీన పర్చుకుని శ్రీ కూర్మం లోని కూర్మనాథస్వామి దేవాలయాన్ని ధ్వంసం చేసిన ఘనత గూడా అమీనుల్‌ముల్క్‌కే దక్కుతుంది. 1581 నుండి 89 వరకు ఎనిమిది సంవత్సరాల కాలంలో కోస్తా జిల్లాలలో రాక్షస పాలన జరుగుతున్నా మహమ్మద్ కులీని మగువల మోహం నుండి మద్యపు మత్తునుండి మేలుకొలిపేవారు లేకపోయారు.

ఇప్పుడు చర్చనీయాంశం కులీ కుతుబ్‌షా కాలంనాటి దేశ పరిస్థితులు, పరిపాలనలోని భంగపాట్లు కావు. కె. వి. భూపాలరావు గారి "భాగమతి" ప్రొఫెసర్ షేర్వానీగారి వాదన సారాంశం భాగ నగర అస్తిత్వం కాదు. భాగమతి అస్తిత్వం, హైదరాబాదు భాగ నగరంగాగూడ పిలువబడేదని ఆ పేరు అక్కడి ఉద్యానవనాల వలెనే వచ్చిందని వారి అభిప్రాయం. ఈ పుస్తకంలో భూపాలరావుగారు భాగమతి అనే ఆమె ఊహా సుందరి కాదని ఆమెకు శల్యాలు, రక్త మాంసాలూ ప్రాణము ఇచ్చి నిజ సుందరిగా నిలబెట్టారు. వారి అభి ప్రాయాలను పూర్తిగా సమర్థిస్తున్న వారిలో నేనొకడను.

ఆమె నివసించిన చంచలం అనే గ్రామమే నేటి చంచల్‌గుడా అయిందని చాలా మంది ఊహ. చంచలం అంటే స్థిరత్వం లేనిది· చంచలం అనే పేరు చెంచుల అనే మాటకు అపభ్రంశం కావచ్చు· చంచులం అంటే ఒకప్పుడు చెంచుజాతి ప్రజలు నివసించే పల్లె కావచ్చు దక్షిణ తెలంగాణాలో నివసించే కొండజాతులలో చెంచులు ముఖ్యమైన తెగ. అహోబిల నారసింహుని ప్రేమ సామ్రాజ్ఞి చెంచు లక్ష్మి. అట్లాగని భాగమతి చెంచుస్త్రీగా చెప్పడానికి ఆధారాలు లేవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఫైజ్, ఫెరిస్తాలు ఆమెను వృద్ధ వేశ్యగా వర్ణించడానికి కారణమేదో ఉండి ఉండవచ్చు. ఆమె హైందవ స్త్రీ అనే అసహనంతో వేశ్యగా చెప్పవచ్చు కాని "వృద్ధ వేశ్య" అనడంలోని అంతరార్థం కొంచెం లోతుగా పరిశీలించాలి. వృద్ధ వేశ్యను తన ప్రియురాలుగా చేసికునే మూర్ఖుడు కాదు మహమ్మద్ కులీ. బహుశ వయస్సులో అతడికంటే ఆమె పెద్దదయి వుండేమో. ఆమె గోల్కొండ సందర్శించినప్పుడు వేయిమందిగల అశ్వికదళం వెంట వుండేదని ఫెరిస్తా వ్రాతను బట్టి, ఆమె అవసాన దశ వరకు గోల్కొండలోని రాజమహలులోగాని హైదరాబాదులోని రాజమహల్లోగాని నివసించలేదని తెలుస్తుంది.

మహమ్మదు కులీ నిర్మించిన చార్మినార్ గురించి అనేక రకాల ఊహాగానాలున్నాయి. నాలుగు ముఖ్య రహదారుల కూడలిలో నిర్మించిన ఉన్నతోన్నత భవనమని, మసీదని, రాజభవనాలకు దీని పై అంతస్థు నుండి నీటి సరఫరా జరిగేదని అనేక అభిప్రాయాలున్నాయి. ఏది ఏమైనా ఇది దక్షిణ భారత దేశంలోని మహోన్నత కళాసృష్టి అని చెప్పవచ్చు. దీని నిర్మాణం 1590-91 లో జరిగిన ఆధారాలున్నాయి. ఇది భాగ్యనగరానికి నడిబొడ్డున నిర్మించడాన్ని బట్టి, ఈ భవనం ఆమె గతించిన తరువాత ఆమె జ్ఞాపకార్థం నిర్మింపబడి వుండవచ్చు. ఈ భవనానికి సామీప్యంలో భాగమతి జన్మస్థలం ఉండేదేమో!

మహమ్మదు కులీ మరణానంతరం అతని అల్లుడు సుల్తాన్ మహమ్మద్ రాజయ్యాడు. అప్పటికే హైదరాబాదు నగరం కులీ ఆశించిన విధంగా జనసాంద్రతతో పెరిగి పెద్దదయింది. మంచినీటికి మంచిగాలికి కొరతఏర్పడి నివాసయోగ్యం కాకపోవడంవల్లనేమో హైదరాబాదుకు ఈశాన్యంవైపు విజయవాడ రహదారికి ఉత్తరంగా సుల్తాన్‌నగర్ అనే పేట [illegible] కు మధ్యలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చక్కని మసీదు కోటగోడలు, అంతఃపుర భవనాల నిర్మాణం ప్రారంభం అయింది. ఈ క్రొత్తపేట నిర్మాణం హయత్ బక్షీ బేగం పర్యవేక్షణలో సాగింది. నిర్మాణం పూర్తిగాకుండా సుల్తాన్ కాలం చేయడం వలన ఆగిపోయింది. సుల్తాన్ నగర్‌కు దక్షణంగా విజయ వాడ రహదారికి కుడి ప్రక్కగా హయాత్‌నగర్ అనే మరొక పేట నిర్మాణానికి పనులు చురుకుగా ప్రారంభం అయినాయి. అది కూడా ఏ కారణాలవల్లనో పూర్తికాలేదు. కాని హయాత్ బక్షీ నిర్మించిన బ్రహ్మాండమయిన సుందరమైన మసీదు దానిచుట్టూ యాత్రికులు నివ సించడానికి దీర్ఘ చతురస్రాకార పద్ధతిలో నిర్మితమయిన గదులు, మసీదు ఈశాన్య ప్రదేశంలో ఏనుగుల బావి నేటికి ఆమె స్మృతికి చిహ్నాలుగా మిగిలాయి. ఆ మసీదులోని అరబ్బీ పాఠశాలలో అనేక మంది విద్యార్థులు విద్య నభ్యసించేవారు. కుతుబ్‌షాహీల కాలంలో నిర్మితమయిన సుందరమైన సువిశాలమైన పటిష్ఠమైన భవనాలలో ఈ మసీదు ముఖ్యమైనది. తన తల్లి పేర వెలసిన భాగ్యనగరమే తన భర్త పేరిట సుల్తాన్‌నగర నిర్మాణానికి తన పేరిట హయాత్ నగర నిర్మాణాలకు స్ఫూర్తినిచ్చి వుండవచ్చును.

హైదరాబాదుకు దక్షిణంగా ప్రస్తుత రెయిన్‌బజార్ అనే ప్రాంతంలో భాగమతి సమాధి ఉన్నదని అది శిథిలమవుతున్నదని దాని పరిరక్షణ కార్యక్రమం వెంటనే ప్రారంభింపమని గతంలో స్థానిక నాయకులు అనేకులు రావడం జరిగింది. నేను స్వయంగావెళ్ళి ఆ సమాధిని పరీక్షించడం జరిగింది. అదొక చిన్నకట్టడం. కుతుబ్ షాహీ వాస్తురీతులు కొన్ని అగుపించాయి. ఉపరితల మందిర కుడ్యాల మధ్యనుండే సమాధి కొల్లగొట్టబడి పైనుండి క్రిందికి పెద్ద సొరంగం చేయబడ్డది. చుట్టు గోడలకు సున్నపుగిలాబా శిథిలఅయి బోసిగా ఉన్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోల్కొండ కోటకు ఉత్తరాన షేక్‌పేటలోని కుతుబ్‌షాహీ సమాధులలో ఆ రాజు వంశానికి చెందిన 6 గురు రాజులు (తానీషా తప్ప), వారి అర్ధాంగులు, బిడ్డలు, సేవానులు, మంత్రులు, హకీములు, నాట్యకత్తెలు లేక గాయనిలు (తారమతి ప్రేమమతులు) ఆ వంశానికి సంబంధించిన ఇంచుమించు అందరూ ఖననం చేయబడ్డారు. సూక్ష్మం గాచెప్పాలంటే అదొక జాతీయ మహాస్మశానం వంటిది. ఆ మహా స్మశానంలో ఖననం చేయడానికి భాగమతికి చోటు దొరక్కపోవడం శోచనీయం. ఊరికి దక్షణాన అతిసామాన్య పౌరునివలె ఒకకుబ్జ కుష్ఠ కట్టడంలో ఆమె సమాధి చేయబడిందని మనం నమ్మితే కుతుబ్‌షాహీ వంశాన్ని అప్రతిష్ఠపాలుచేసిన వారమవుతాము. ఈ విషయాన్ని శ్రీ భూపాలరావుగారు ఈ పుస్తకంలో చర్చించి అదే అభిప్రాయానికి రావడం ముదావహం.

చాలాకాలంగా భాగమతి కులీల ప్రణయగాథను వింటున్నాం, వినేవారికి చెప్తున్నాము. కాని నేటివరకు ఆమె గాథను ఒక ప్రత్యేక పుస్తకంగా రూపు దాల్చకపోవడానికి కారణాలు అనేకం. చాలమందికి భాగమతి కులీల ప్రణయం కట్టుకథేమోనన్న భయం. ఒకవేళ అది వాస్తవమని నమ్మినా పుస్తక రూపంతో తీసుకురావడానికి తగినంత కథావస్తువు లభ్యం కాకపోవడం, తెలుగులో వ్రాస్తే చదువరులుండ రేమోనన్నభయం మొదలయిన కారణాలున్నాయి. నేటికి ధైర్యంగా ముందుకువచ్చి భాగమతిగాథ తాలూకు అనేక సాక్ష్యాధారాలను వెలుగు లోనికి తెచ్చి భాగమతికి ఈ పుస్తకం ద్వారా జీవంపోసి భూపాలరావు గారు చరిత్రకారులలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. మరికొన్ని దశాబ్దాల వరకు భాగమతిని గూర్చి ప్రత్యేక పరిశోధన అవసరం లేకుండ చేసినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తమ సహజపాండిత్యాన్ని భాషా పాటవాన్ని చరిత్ర సత్యాలతో రంగరించి ఈ పుస్తకాన్ని కావ్యశైలిలో నడిపించారు. గతంలో అనేక నవలలు, చారిత్రిక గ్రంథాలు వెలువరించిన భూపాలరావుగారి మకుటానికి 'భాగమతి' మరొక మాణిక్యం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

[illegible]

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండు మాటలు

పూజ్యులు శ్రీ కె. వి. భూపాలరావుగారు రచించిన 'భాగ్యమతి' పరిశోధనా గ్రంథము పరిమాణమున చిన్నదైనను విషయ వివరణ మున చాల గొప్పది.

భాగ్యమతి ఉనికికి ముప్పు తెచ్చిన కరుడుగట్టిన ముస్లిం చారిత్రకుల సిద్ధాంతములను ఖండించి, సోపపత్తికముగ, నిశిత పరిశీలనా పటిమతో శ్రీ భూపాలరావుగారీ గ్రంథమును రూపొందించి నారు.

చంచలం, దేవదాసీ, భాగ్యమతి, సుల్తాన్ మహమ్మదు ఖులీ ఖుతుబ్షా, పరిస్థితుల ప్రభావం, సంతానం, కల్యాణం, లుగ్యమతే హైదరుమహెల్, అస్తి నాస్తులు, భాగ్యమతి సమాధి, క్లుప్తీకృత అనుబంధాలు, సమీక్ష అను 12 అధ్యాయములు గల ఈ గ్రంథమున అస్తి నాస్తులను అధ్యాయము 25 పుటలలో వ్రాయబడింది.

భాగ్యమతికి సంబంధించిన కుల్లియాతు, సమకాలీన చరిత్రల మూగనోము, తెలుగు వాఙ్మయంలో, భాగ్యనగరం, రాజాంతఃపురాలు భాగ్నగరం ప్రజలు అను అంశములు క్షుణ్ణముగా చర్చింపబడినవి.

లుగ్యమతి ఉనికిని, స్థిరత్వమును నిరూపించు కీ. శే. ఆబిదలీ ఖాన్ మున్నుడి; డా॥ సయ్యదు మొహియొద్దీన్ ఖాదరీజోరుగారి భాగ్మతి, భాగ్నగరం: శ్రీ నరేంద్రలూథర్‌గారి భాగ్యమతి చారిత్రక అస్తిత్వం; నవాబు అహమ్మదలీఖాన్‌గారి భాగ్యమతి సమాధి అను క్లుప్తీకృత అనుబంధములీ గ్రంథములో చేర్చబడినవి.

భాగ్యమతి హిందూ స్త్రీ అపరూప సౌందర్యవతి. అప్సరో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భామినులను తలదన్ను అందగత్తె. నాట్య మయూరి. గాన కోకిల. మహమ్మదు ఖులీఖుతుబ్షా హృదయపీఠమలంకరించిన అతిలోక సుందరి.

సుల్తాన్ మహమ్మదు ఖులీఖుతుబ్షా హృదయాధిదేవతయైన భాగ్యమతి పేర భాగ్యనగర మేర్పడినది. పరిస్థితుల ప్రభావమువలన భాగ్యమతి ఇస్లాం మతమును స్వీకరించి హైదర్మహెలుగా పిలువబడిన వుదంతము, దేవదాసీ వ్యవస్థ వంటి అనేకాంశములను శ్రీ భూపాల రావుగారు తమ అపూర్వ పరిశోధనలో చక్కగా వెల్లడించినారు.

భాగ్యమతి, ఖులీఖుతుబ్షాల ప్రేమ అజరామరమైనది. మహమ్మదు ఖులీఖుతుబ్షా మాతృమూర్తి భగీరథి. ఆమె ఇబ్రాహిం కుతుబ్షా అనుంగు రాణి. తల్లిదండ్రుల గుణగణములను, అందచందములను పుణికిపుచ్చుకొనిన ఖులీఖుతుబ్షా, అసాధారణ ప్రజ్ఞాసమన్విత. అపురూప లావణ్య విలసిత, నాట్య విశారదయైన భాగ్యమతిని తన జీవిత భాగ స్వామినిగా నెన్నుకొనుటలో వింత కనిపింపదు.

ఖుతుబ్షాహి వంశచరిత్ర రచనలోను, మహామంత్రి మాదన్న జీవిత చరిత్రను రూపొందించుటలోను ఖుతుబ్షాహిల అమాత్యుల, భాగ్యమతి చరిత్రలను ప్రకటించుటలోను శ్రీ కె.వి. భూపాలరావుగారి కృషి అనుపమానమైనది.

వయోభారమును లెక్కింపక అనవరతము ఖుతుబ్షాహీల చరిత్ర పరిశోధనలో నిమగ్నులై ఉత్తమ గ్రంథములను వెలయించుచున్న శ్రీ భూపాలరావుగారి ఉన్నతాశయములు ఫలించుట కాంధ్ర మహా జనులందరు సహకరింపవలెనని ఆశించుచు శ్రీ రావుగారికి భగవాను డాయురారోగ్యైశ్వర్యాభివృద్ధిని కలిగించుగాక యని ప్రార్థించు చున్నాను.

3–4–245/1,
లింగంపల్లి, హైదరాబాదు-27. — బి. ఎన్. శాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనస్సులోని మాట

భాగ్యనగరపు నిర్మాణ చతుశ్శతాబ్ది ఉత్సవాల ఆద్యంతాలను మహామంత్రి మాదన్న సమితి 1991 మరియు 1992 లలో వైభవంగ జరుపుకుంది. భాగ్యనగర నిర్మాత, సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషా యొక్క త్రివర్ణతైల చిత్రము మరియు ఖుతుబుషాహీల ప్రధానులు "అన్న పరిశోధనాత్మకగ్రంథము, తెలుగు ఉర్దూ మరియు ఆంగ్లభాషలలో ఆవిష్కరింపబడినవి. ఎవ్వరిప్రేమకు శాశ్వితోజ్వల సుందరరూపము కల్పించుటకు, నన్నూరేండ్లు ముందు ఈ నగరం నిర్మించబడిందో, ఆ భాగ్యమతి పేర ఒక పరిశోధనాత్మక పుస్తకము మరియు ఒక త్రివర్ణతైల చిత్తరువును గూడ, ఆ సందర్భంలో అవిష్కరించుటకు చేసిన ప్రయత్నం సాకారం కాలేదు. ఆ కొరత కొంతయై బాధిస్తునే వుంది. అయితే అనారోగ్యం వయోభారం ఆర్థిక ఇబ్బందులు, అధిగమించరాని అడ్డుగోడలై నిలచాయి. అడుగు ముందుకు వేయనీయలేదు. ఆ కారణంవల్ల ఈ సంవత్సరం, మహా మంత్రి మాదన్న 307 వ వర్ధంతి గూడ జరుపబడదేమోనన్న భయం నా నరాలను నమిలివేయసాగింది.

తిట్టమరిగిన నోరూ తిరుగమరిగన కాలూ స్తబ్దంగ ఉండలేవంటారు విజ్ఞులు. ఉద్వేగంగ దౌడుతీయుటకు అలవాటుపడిన నామనస్సు, జవాశ్వంలాగ ముందుకురకటం మానలేదు. దయాళువైన దేవుడు దారి చూపిస్తాడన్న ధైర్యం, నీవేతప్ప యితఃపరం బెరుగ రావే ఈశ్వర అంటె, అండగ నిలుస్తాడన్న విశ్వాసం, చిరుతప్రాయాననే నాలో మారాకు తొడిగింది. ఒకరోజు మంచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రోజున దేవుడికి దండంపెట్టి, ఖుతుబుషాహి పట్టణాభివృద్ధి సంస్థ సంచాలకులైన శ్రీ కె. వి రమణాచారి I.A.S. గారిని, వారి కార్యాలయంలో కలుసుకున్నాను. "ముఖేముఖె సరస్వతి" అన్న నానుడి నిజమే అయింది. నా జిహ్వాగ్రముపై పలుకులతల్లి చిరుమువ్వల మంజుల రవములు, నా మాటలలో చదువులతల్లి బంగారుగంటపు గలగలలు అలవోకగ జాలువారాయి.

"అయ్యా ఖుతుబుషాహిల సంస్కృతీ సభ్యతలకు మీరు సంరక్షకులు. ఆ రాచవంశపు తుది మకుటాధిపతి తానాషావద్ద మహామంత్రిగవున్న మాదన్నయు, ఖుతుబుషాహీ పరివారములోనివాడే. కావున ఈ సంవత్సరము మహామంత్రి మాదన్న 307వ వర్ధంతిని మీరు జరపించటం సమంజసంగ వుంటుంద"న్నాను. ప్రలంబ పాద పద్మాలయ, కలుముల కల్పవల్లి, వారి కండ్లల్లో నుంచి తొంగి నాముఖం జూచింది. నా ఆర్తిని తపనను అర్థం చేసుకుంది "మంచిది తప్పకుండా చేద్దామన్నారు" శ్రీ కె. వి. రమణాచారిగారు. మకరి నోటినుండి బైటపడిన కరీంద్రునివలె క్షణంలో బలం పుంజుకున్నాను. ఆనంద తన్మయత్వంలో వారికి కృతజ్ఞతలు కూడ చెప్పటం మరిచాను. సదా సందడిగనుండే శ్రీవారి బృందావనం నుండి బైటబడ్డాను. ఉదారులగువారు నా మొరటుతనాన్ని మన్నించియేయుందురు. నా దురుసుతనాన్ని మరిచియేయుందురని నావిశ్వాసము.

వర్ధంతి సందర్భములోనొక పరిశోధనాత్మక పుస్తకమును, ఒక సంచికను ప్రకటించుట సమితి సాంప్రదాయం. ముద్రణ ముద్రాపకులు జ్ఞాపకంవస్తే చాలు, వగడాకువలె మనస్సు కంపిస్తుంది. కట్టుబట్టలు చెమటకు తడిసిపోతాయి. ఆలు ఆప్యాయతగ వండి వడ్డించిన అమృతతుల్యమైన అన్నం రుచించదు. సుఖంగ పడుకున్నా కునుకే రాదు. మడేల.బాధ భరించలేక మాధవుడుపట్టుదూకూలాలు ధరించాడు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శివుడు చర్మం చుట్టుకున్నాడు - భైరవుడు బట్టలే విసర్జించా డంటారు విజ్ఞులు. ముద్రాపకుల బెడదకు రచయితలు అని ముషలగుచున్నారు. ఔత్సాహికులగు రచయితలు రచనా వ్యాసంగం మాను ప్రమాదం, వృత్తాసురునివలె సుడులు తిరుగుచున్నది. ఈ వర్ధంతి సందర్భములో పుస్తక ప్రచురణ మానుకుందాము అనుకోవ టానికి ఈ ఏకాదశగ్రహపు బెదురు కూడ ఒక కారణం.

అట్టి తరుణంలో సియాసతు ఉర్దూ దినపత్రిక సంపాదకులు, సన్మిత్రులు శ్రీ ఆబిదు అలీఖానుతో కలిమిడి జరిగింది. ఈ సంవత్సరం మీరు భాగ్మతిని గురించి వ్రాయండని ఫరుమాయించారు వారు. ఆదిశేషుని నాలుకలన్నింటిని అప్పుదీసుకొని నా నిస్సహాయతను, అసమర్థతను, వారికి వివరించాను. అవి బధిర శంఖారావాలే అయ్యాఏ. ఇది మీరే చేయగలరు. మీరే చేయాలి కాదన కండి అని మోమోట పరిచారు. తాము ప్రచురించిన "భాగ్మతి" అను ఉర్దూపుస్తకాన్ని నాచేతపెట్టినారు. నీయంతవారు లేరంటే నిజమే కాబోలు అనుకొని తబ్బిబ్బైపోతారు తెలుగువారు. హనుమంతునిమీద శ్రీరామనామ ప్రభావంవలె, తెలుగువారిపైన ముఖస్తుతి ప్రభావం అమోఘంగ అప్రతిహతంగ పనిచేస్తుంది. భయద మకారాలయ సాగరం లంఘిస్తున్న హనుమకన్న, వియత్తలం దాటుచున్న వైనతేయుని కన్న మిన్నగ చిత్రించుకున్నాను నన్నునేను.

భాగ్యమతి రమారమి నాలుగువందల ఏండ్లకు ముందు జీవిం చింది. ఆమె రక్తమాంసాలున్న సుందరి. ఆమె మేదో మాంసాలను నమిలి మ్రింగి త్రేన్చారు కొందరు. ఆమె బొక్కలను చక్కిలాలుగ చప్పరించారు మరికొందరు. గారడివాని మామిడి మొక్కవలె ఆమెను మాయంజేశారు అందరు. అయినా ఆమెను గురించిన పరిశోధనాత్మక పుస్తకం వ్రాయమన్న సన్మిత్రునికోరిక మన్నించక తప్పదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యమతి జీవితానికి సంబంధించిన వాడుకలు గాథలు సాహిత్యం సనదులు చరిత్రలు దాదాపు లేవనే చెప్పాలి. ఏమైనా స్వల్ప ఆధారులుంటే అవి పుస్తకాల ఛిత్రపుటల మారుమూలలలో మరుగైయుంటవి. ఆ పుస్తకాలు సులువుగ దొరకవు. దొరికితే అవసర మైన పుటలుండవు. అవి ముందే ఎవరికో ధఖలుపడియుంటవి. గ్రంథాలయ కార్యకర్తలకు, పరిశోధకుల విషయంలో సదవగాహన సానుభూతులు తక్కువ. అయిరోపాలోని కొన్ని గ్రంథాలయాలలో నేను పరిశోధన చేస్తున్నప్పుడు, అచ్చటి గ్రంధాలయ యాజమాన్యం ఎంతో సహకారం సానుభూతి అందించింది. ఇది నేను పుట్టినదేశం. ఇది నేను మెట్టిన పట్టణం. పరిశోధనాంశం మౌళిక ప్రాధాన్యత కలిగిన విషయం. అయినా ఇచ్చట నాకు అవసరమగు సదవగాహన సానుతాపాలు లభించలేదు. మన గ్రంథాలయాలు ఇంకా ఎంతో ఎత్తు ఎదుగవలసి వుంది.

గ్రంథాలు సాహిత్యం, స్థానికగాథలు కొంత సమాచారం అందించాయి. అది నాకథ సమగ్ర రూపకల్పనకు సరిపోదు. విచారిస్తూ కూర్చుంటే ఒరిగేది ఏమీ వుండదు. అందువల్ల దొరికిన సమాచారాన్ని వ్యవస్థీకరించుకున్నాను. ఈ చిన్నిపుస్తకాన్ని రచించాను. నా పుస్తకంలోని సమాచారం నాకే సంతృప్తి కలుగించటంలేదు. అయినా భావితరాల పరిశోధకులకు అది, పాండురంగని ఇటుకవలె సాయపడవచ్చునన్న ఆశతో ఈ పుస్తకాన్ని ప్రకటిస్తున్నాను.

ఈ పుస్తకానికి సాధన సామగ్రిని సేకరించు సందర్భంలో పురావస్తు మరియు పురాగ్రంథాలయాల అధికారిణులు, శ్రీమతులు వరలక్ష్మి, కుసుమకుమారిగారలు చాల సహకరించారు. ఆ వయస్సూ, ఆ పేరులు గల ఇద్దరు బిడ్డలు నాకున్నారు. వారిని దీవించునట్టులే, మమతా పూర్వకముగ వీరిని గూడ చేయెత్తి "సదా సుమంగళీ భవ," అని ఆశీర్వదిస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అడిగినంతనే మాన్యమిత్రులు డా॥ వి. వి. కృష్ణశాస్త్రిగారు (Retired director of Archaeology and Museums) పరిచయ వాక్యాలు వ్రాసి పంపించారు. వారు తీసుకున్న శ్రమకు, నాయందు జూపిన వాత్సల్యానికి అంజలి ఘటిస్తున్నాను.

అతి స్వల్పకాలంలో ఈ పుస్తకాన్ని సర్వాంగ సుందరముగ అచ్చొత్తించి యిచ్చిన సన్మిత్రులు, చరిత్ర చతురాననులనదగు శ్రీ బి. యన్. శాస్త్రిగారికి, నా హార్దిక వందనము లర్పిస్తున్నాను. ముద్రాపకులు శ్రీ సుధాకరు మెఱుపు వేగాన్ని మనసా మెచ్చుకుంటున్నాను.

భాగ్యమతిని గురించి వ్రాయాలెనన్న నాకోరికకు వైతాళికము లాలపించి నాకు స్ఫూర్తిని దీప్తిని ఇచ్చిన సియాసతు ఉర్దూ దినపత్రిక సంపాదకులు, సదాసుస్మితులు నా మిత్రులు కీర్తిశేషులు ఆబిదుఅలీఖాన్‌గారికి నేనెంతగానో ఋణపడియున్నాను. దేవుడు వారి ఆత్మకు శాంతి ప్రసాదించుగాక.

భాగ్యమతి చరిత్రను వెలుగులోనికి దేకున్న సమితి జరుపుకున్న భాగ్యనగర నిర్మాణపు చతుశ్శతాబ్ది ఉత్సవాలు అర్థరహితం. ఈ సంవత్సరపు వర్థంతి ఉత్సవాలను శ్రీ రమణాచారి I.A.S. భరపడి నిర్వహించ బూనుకున్నందున, భాగ్యమతి చరిత్రను ప్రకటించి, మనస్సును బాధిస్తున్న కొరతను దీర్చుకొను అవకాశం లభించింది. ఈ సదవకాశం కల్పించిన శ్రీ రమణాచారిగారికి నా హార్థిక నమోవాకములు.

ఓమ్ తత్సత్
సర్వేజనాః సుఖినోభవంతు
మంగళమ్ భవేత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

1. చంచలం	1
2. దేవదాసి	5
3. భాగ్యమతి	15
4. సులతాను మహమ్మదుఖులీఖుతుబుషా	21
5. పరిస్థితుల ప్రభావం	25
6. సంతానం	31
7. కళ్యాణం	34
8. భాగ్యమతే హైదర్మహెలు	39
9. అస్తినాస్తులు	47
10. భాగ్యమతి సమాధి	71
11. క్లుప్తీకృత అనుబంధాలు	75
1. శ్రీ ఆబిదుఅలీ ఖాను	
2. శ్రీ నరేంద్రలూథరు I.A.S.	
3. డా॥ సయ్యదు మొహియొద్దీను ఖాదరిజోరు	
4. నవాబు మీరు అహమ్మదు అలీఖాన్	
12. సమీక్ష	87

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంకితం

మహాకవి మనసున్న మంచి మనిషి

శ్రీ జె. బాపురెడ్డి ఐ.ఏ.ఎస్. గారికి

ప్రేమాభిమానములతో

—కె. వి. భూపాలరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యవంతి

1. చంచలం

కీకారణ్యాల ముసుగులోంచి తొంగిచూస్తూ, బాటసారులను మురిపించి మైమరిపించే పర్వతశ్రేణులవి. మబ్బులు ఎండలు చిలిపిగ దోబూచులాడుకొనే క్రీడా స్థలాలు ఆ సుందర సానువులు. పలు స్రోతస్వినులకు పిల్లవాగులకు పుట్టినిండ్లు ఆ పర్వతపంక్తులు. తన చిరుమువ్వల మంజీర మృదుల రవములతో వినువారల వీనులకు విందు చేస్తూ, తల్లిగోదావరిని పరుగుపరుగున చేరబోవు మంజీరానది అందొకటి. కాలయవ్వనుని కాల్చి బూదిచేసినా శమించని ప్రకోపిత కోపాగ్నిని, కృష్ణమ్మ వొడిలో చల్లార్చుకొనగోరి, ప్రళయతాండవం చేస్తూ ఉరకలు వేస్తున్న ముచికుందానది మరొకటి. నేడు దానినే మనం ప్రత్యామ్నాయంగా మూసీనది అంటున్నాము.

గోలకొండ దుర్గాన్ని దక్షిణాన అర్ధచంద్రాకారంగ చుట్టుకొని తూర్పు దిశగా ప్రవహిస్తున్నది మూసానది. మరికొంతదూరం సాగి, ఈశా నదిని తనలో గలుపుకొని ముందుకు పయనిస్తున్నది. ఆ నది తూర్పుతీర సమీపంలో పచ్చని పంటపొలాల మధ్య తీర్చిన బొమ్మరిండ్ల వలె అందంగ కన్పిస్తున్నాయి కొన్ని పల్లెలు. ఆ పచ్చని బయలులో, అమ్మ భూదేవి పాపటవలె ఓ కాలిబాట. ఆ మార్గంగా పయినించేవారికి, బిడ్డలను చంకనెత్తుకొని స్వాగతించె మొక్కజొన్నచేలు, తలనిండ తెల్లని ముత్యాలను అలంకరించుకొని ఆదరంగా సేసలు చిలుకరించు జొన్నపొలాలు, బంగారు చెరులతో ముఖం దాచుకొని సుసుసిగ్గున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తలవాల్చి కుశలమడుగు వరిమడులు ఎదురౌతాయి. పచ్చికబయళ్ళలో అందందు మేయుచున్న ఆవుల వెనుక, రాణుల ననుసరించు పరిచారికల వలె, వినయంగా అల్లంతదూరాన నడుచు కొంగ జంటలు, చిల్ల గోనెలాడు పసులగాచు పోరలు, కనులకు విందుచేస్తున్నారు. కొంత దూరం పయనిస్తే ఒక పల్లెటూరు. దాని మధ్యలో ఒక పెద్ద రావిచెట్టు. దానిచుట్టూ ఎత్తైన గుండ్రటి అరుగు అది ఆ ఊరి రాచబండ. అలసిన పాంథులు అట విశ్రమిస్తారు.

మృదుల మృదంగ ధ్వనులు, మంజీరాల మధుర సుస్వరాలు, గాలిలో తరంగాలై వచ్చి ఆ రచ్చబండపై విశ్రమించువారికి గిలగింతలు కలిగిస్తాయి. రావిచెట్టుకు సమీపంలో ఒక పెద్ద చింతచెట్టు. దాని దాపున ఓ పురాతన దేవాలయం. అది నాగమల్లయ్య దేవాలయం. ఆ చెట్టు నాగ మల్లయ్య చింతచెట్టు. ఆ వూరు చంచలం. చంచలం లేదిప్పుడు. ఆ దేవమందిర మిప్పుడు కానరాదు. ఆ నాగుల చింతచెట్టుగూడ కాల గర్భంలో లీనమైపోయింది. హైదరాబాదు పాతబస్తీలో నాగుల చింత వీధి అను వాడ ఒకటుంది.

చంచలం అగ్రహారం కాదు. అయినా ఆ పల్లెలో బ్రాహ్మణ కుటుంబాలు ఎక్కువే. వారు అక్షరకుక్షులు. నిరతాగ్ని హోత్రులు, యజ్వులు, పాకయాజులు. వారిలో ఆరాధ్యులది బాహుళ్యం. కాకతీయుల కాలంలో యువరాజు పాలనకు కేంద్రముగను సైనిక స్కంధావారానికి స్థావరంగానూ ఉండేది గోలకొండ. కాకతీయులు శైవులు అందువల్ల వరంగల్లు మరియు గోలకొండ పరిసర ప్రాంతాలలో శైవమత ప్రాచుర్యం, ఆరాధ్యుల ప్రాగ్బల్యం ఉండేది. చంచలం గ్రామంలోని నాగమల్లేశ్వరుని ఆలయం కాకతీయుల శైవ సాంప్రదాయానికి సజీవ తార్కాణం.

కాకతీయుల పతనానంతరం ఓరుగంటి సామ్రాజ్యపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూభాగాలు, ముఖ్యంగా గోలకొండ పరిసర ప్రాంతాలు రాచకొండ నేలు రేచర్ల పద్మనాయకుల ఏలుబడిలోనికి వచ్చాయి. వారు తరతరాలుగ కాకతీయులకు విశ్వాసపాత్రులైన అరిగాపులుగను, సామంతులుగను, దండనాయకులుగను నుండేవారు. వారికి రాయబందీ విమోచక అన్న బిరుదూ వుంది. రేచర్ల పద్మనాయకులునూ శైవులే. రాజు మతము ననుసరించి ప్రజలును శైవులుగ నుండటం విపరీతముగాదు.

1323 లో ప్రబల కాకతీయ సామ్రాజ్యం పతనమైంది. రెండవ ప్రతాపరుద్రుని కొడుకుగ ప్రసిద్ధుడైన, కృష్ణుని కుమారుడని చెప్పబడు కాపయ్యను 1362 లో బహమనీ రెండవ రాజైన మహమూదుషా ఓడించాడు. ఆ యుద్ధంలో కాపయ్య వీరగతి చెందాడు. 1365 లో బహమనీలు ఓరుగంటి రాజ్యాన్ని స్వాధీనపరుచుకున్నారు. అయితే పద్మనాయకులు 1370 లో ఓరుగంటి సామ్రాజ్యాన్ని మరల స్వాధీనం జేసుకున్నారు. 1420 లో రేచర్ల పద్మనాయకులను పోద్రోలి బహమనీలు, ఓరుగల్లు గోలుకొండలను, తమరాజ్యంలో లీనం జేసుకున్నారు. తెలుగు ప్రాంతాల పరిపాలనకు గోలకొండను కేంద్రముగజేసి, అక్కడ తమ సూబేదారుని నియమించారు.

తెలుగుప్రాంతంపై బహమనీల ప్రభుత్వ మేర్పడింది. అనంతరం ఇరాఖు, ఈరాను, తుర్కిస్తాను, అరబిస్తాను మరియు అఫ్ఘానిస్తాను మున్నగు పలుదేశాలనుండి ప్రజలు ఉదరపోషణార్థం తండోప తండాలుగ ఉద్యోగాలు వెతుక్కుంటూ బహమనీ రాజ్యానికి వచ్చారు. వారు గోలకొండలోనూ తదితర పరిసర ప్రాంతాలలోనూ నివాసమేర్పరచుకున్నారు. వారివెంట ఇస్లాం ప్రచారకులు, మత గురువులు తరలి వచ్చారు. ఇచటివారు ఇస్లాంమతానికి, ఈరాను భాష, సభ్యతా సంస్కారాలకు విస్తృత ప్రచారం కల్పించారు. అట్లు వచ్చిన మతగురువులలో, షా చిరాఘ్ మరియు షా నూరులుహుదాలు ప్రసిద్ధులు. వారు ఒకరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరువాత ఒకరు చంచలం వచ్చి అచ్చట ఆశ్రమాలు ఏర్పరచు కున్నారు. చంచలాన్ని కేంద్రముగ జేసుకొని మతప్రచారం చేశారు. వారిచ్చటనే మరణించారు. ఇప్పటికిని వారి సమాధులిచ్చట నున్నవి. గోలకొండ పేష్వా మరియు రాచగురువూ అయిన మీరు మహమ్మదు మోమిన్, ఆ సమాధులను గలుపుకొని "దాయిరెమోమిన్" (స్మశాన వాటిక)ను నిర్మించాడు. దాయిరెమోమిన్ నేటికిని హైదరాబాదు దక్షిణ శివారులో ఉంది.

---(o)---

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. దేవదాసి

రావిచెట్టు అరుగుదమీద విశ్రమించే వారికి దాపున నున్న దేవాలయం నుండి, లయబద్ధమైన మధుర సంగీతం, తాళబద్ధమైన మువ్వల రవళి, సుమిశ్రితమైన మృదంగాది వాయిద్యాల మైమరిపించు ఇంపైన శబ్దాలు కర్ణపేయంగ వినుపిస్తాయి. బలంగ ఆకర్షిస్తాయి. వారు ఆలయం సమీపిస్తారు. "దిత్తై తాదిత్తై తెయ్యం దత్తా త్రైయత్తై త్రైదిత్తత్తై" అను మృదంగ ధ్వనులు దానికనుగుణమగు కాలి యందెల రవళి హృద్యంగంగా, లోనుండి మరింత స్పష్టంగ వినిపిస్తాయి. అది దేవదాసీలు దేవాలయాలలో నిత్యం నిరంతరం చేయు నృత్య గాన కైంకర్యం.

దేవదాసి వ్యవస్థ ఈజిప్టు గ్రీసు, సుమేరు, బాబిలోనియా మున్నగు దేశాలలో కొన్ని వేల సంవత్సరాలనుండి ప్రచారంలో నున్నట్లు తెలుస్తున్నది. అచ్చటి దేవాలయ కుడ్యాలపైన, స్తంభాలమీద గల చెక్కడాలు, శిలా భిత్తికలు, అచ్చటి సారస్వతంలోని గాథలు ఈ యభిప్రాయానికి జీవం పోస్తున్నాయి. వైదేహి కృష్ణమూర్తిగారు శ్రీ నటరాజ రామకృష్ణ, శ్రీ ఎ. కె. సింగు మున్నగువారు అనేకులు ఈ విషయంలో పరిశోధనలుచేసి రచనలు చేసినారు. వాటివల్ల ఎంతో బోగట్టా తెలుస్తుంది. భారతదేశంలోనూ ఈ వ్యవస్థ క్రీ. శ. అయిదు ఆరు శతాబ్దాలనుండి కనిపిస్తున్నది. దక్షిణ భారతంలో దేవదాసీ వ్యవస్థ నెలకొనినట్లు శాసనాధారాలున్నాయి. ఆంధ్రదేశంలో నేటి వరకు దేవదాసీలకు సంబంధించిన ఏబదేడు శాసనాలు లభించినాయి. వాని పరిశీలనవలన 8 వ శతాబ్దమువరకే వ్యవస్థ బాగా వ్యాప్తి చెంది నట్లును, పదమూడు, పదునాలుగవ శతాబ్దాంతాలవరకు, ఆ వ్యవస్థ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కట్టుదిట్టమగు నిర్మల జీవనం గడిపినట్లును తెలుస్తున్నది. కన్నడ చోడదేవుని 1151 వ సంవత్సరపు కొప్పవరపు తెలుగు శాసనమువల్ల దేవదాసి బృందము:—

1. స్వామి అలరింపు అప్పుడు ఆడిపాడు నర్తకి దేవదాసీలు,
2. నర్తకి దేవదాసికి సహాయపడు దేవదాసీలు,
3. ఆడిపాడునప్పుడు దేవనర్తకికి, కుడి ఎడమల నిలిచి ఆడిపాడి సహకరించు దేవదాసీలు,
4. స్వామి కుడి ఎడమల నిలచి వింజామరలు వీచు దేవదాసీలు,
5. స్వామి ఉత్సవం ముందర నాట్యంచేయు దేవదాసీలు,
6. దేవాలయంలో స్వామికి పూలమాలలు గట్టి, పూజా ద్రవ్యము మున్నగు వాటిని సేకరించి ఊడిగము చేయు దేవదాసీలు,

అను ఆరు విధములుగ విభజించ బడినట్లు తెలుస్తున్నది. వీరలు సాధారణముగ నర్తకి, గాయికి, చామరికి, పరిచారికి, ఉడిగీయులుగ పేర్కొనబడినారు.

చేబ్రోలు శాసనములో మున్నూరుమంది దేవదాసీలకు భూములు మాన్యాలుగ ఇచ్చినట్లు తెలుస్తున్నది. దేవదాసీలకు భూములు మాన్యాలుగ ఇచ్చినట్లు తెలుపు శాసనాలు దక్షిణ భారతంలో కోకొల్లలు. చందవోలులోని ఓ నర్తకి సొక్కమ్మ కూతురిని, రెండవ కుళోత్తుంగ చోడదేవుడు పెండ్లి చేసుకున్నట్లును ఆమె సోదరులు కొమ్మయ్య, శరణయ్యలు ఆ రాజు కొలువులో మంచి పదవులందున్నట్లును తెలుపు ఆధారాలున్నవి. కాశ్మీరు మహారాజు దుర్లభ ప్రతాప రుద్రదేవుడు ఒక మిత్రుని అపురూపలావణ్యవతియైన భార్యను గాఢంగ ప్రేమించాడు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని మిత్రద్రోహం చేయలేదు. విషయము తెలుసుకున్న స్నేహితుడు ఆమెను శాశ్వతంగా రాజునకు అర్పించబూనాడు. ప్రజలను నియమ బద్ధంగ పాలించవలసిన రాజగు తనకది ఆచరణయోగ్యం కాదన్ని రాజు అంగీకరించలేదు. అప్పుడా సుహృద్వరుడు, తన భార్యను స్వామికి దేవదాసిగ ధారపోశాడు. ఆపై నరేంద్రప్రభ దుర్లభ ప్రతాప దేవుల వివాహం సుగమమైంది. వారిరువురు పెళ్ళి చేసుకున్నారు. దేవదాసీలలో క్రమేపి వివాహ వ్యవస్థ ఏర్పడిందనియును, రాజులు, కులీనులు దేవదాసీలను పెండ్లిచేసుకొను ఆచారమేర్పడినట్లును తెలియు చున్నది. పెండ్లిజేసుకొనక నీతినియమంగా ఒకే పురుషునితో జీవితం గడిపిన దేవదాసీలు చాలమంది కనిపిస్తారు. వివాహం చేసుకోక, ఒకే పురుషునితో జీవితం గడుపక, నీతిబాహ్యంగా ప్రవర్తించే దేవదాసీలు శిక్షింపబడేవారని శ్రీకాకుళేశుని ఆలయంలోని సత్యాశ్రయుని శాసనం వల్ల తెలియుచున్నది. కాలక్రమేణ ఈ సంస్థ నీతిబాహ్యమై పతనమైంది. వారి నివేశనాలు బాహాటమగు వేశ్యావాటికలుగ పరిణితి చెందాయి. విదేశీయాత్రికులైన అబూజయిదీ మరియు అల్బెరూనీలు ఈ విషయం స్పష్టంగానే వ్రాశారు.

దేవదాసి వ్యవస్థ మనదేశంలో సనాతముగాదు. ఎప్పుడు ఎందుకు, ఏ ప్రయోజనమాసించి ఈ వ్యవస్థ సమాజంలో ప్రవేశ పెట్టబడిందో చెప్పవీలుగాదు. అయితే ఆశయము ఉదాత్తమైనదేగాక పవిత్రమనియును చెప్పవచ్చును. ఆ వ్యవస్థ నీతినియమాలు నిష్ఠ రాలు-దేవదాసీలు బ్రహ్మచారిణులు. తమను స్వామి సేవకు అర్పించు కున్న పూతచరిత్రలు. నిరంతరం వారు స్వామిని అంగరంగ వైభవముగ అలంకరించుచు వివిధవేళల చేయు సేవలకు అనుగుణ్యమైన ఆటపాటల స్వామి నలరించుట వారి కర్తవ్యం.

ఆధికాలంలో బదరికాశ్రమమందు నరనారాయణులు తపస్సు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేసుకుంటున్నారు. ఇంద్రుడి విధులలో ఇతరులుచేయు తపస్సులను చెడగొట్టటానికి అగ్రస్థానం. బహురూపులు ధరించి పతివ్రతలను భంగపరచటానికి రెండవస్థానం ఉందంటారు. నరనారాయణుల తపస్సుసంగతి తెలియగనే కంపరం కల్గింది ఆయనకు. వారి తపస్సులను చెఱుచుమని రంభాద్యప్సరోగణాన్ని బదరికావనానికి హుటాహుటిన ఉరికించాడు. వారు బదరికాశ్రమంలో తమ నృత్య సంగీతాలతో కల్పించిన హంగామా చెవిటివానిముం దూదిన శంఖారావ మైంది. నారాయణుడు కన్నులు తెరిచి తన ఊరువునుగీరి దానినుండి రంభాది దేవకామినుల తలదన్ను రూపలావణ్యరాశిని సృజించాడు. ఉరువు నుండి జన్మించిన ఆయమయే ఊర్వశి. ఊర్వశి సంతానమే దేవదాసీలన్నగాధ ఉంది. వీరు నారాయణాంశజులగుటచే ఆలయము లందు స్వామివారి పూజలలో పాల్గొనుటకును, ఛత్రము పట్టుటకును, చామరము వీచుటకును, కుంభహారతి నిచ్చుటకును, నృత్యగానాదులతో స్వామిని ఆరాధించుటకును అర్హులు. వీరు సచ్ఛీలురగు బ్రహ్మచారిణులు, నీతినియమము లున్నవారు. స్వామిసన్నిధిన దప్ప వారు మరెచ్చటను ఆడరుపాడరు. అందుకు వ్యతిరేకముగ నడువగూడదన్న కట్టుబాటుంది. దేవనర్తకికి సమాజంలో గౌరవస్థానం ఉండేది. వారి దర్శనం శుభసూచనగ భావించబడేది.

తల్లిదండ్రులు తమ బాలికలకు అయిదు సంవత్సరాలు నిండక ముందే దేవదాసీలుగ అర్పించేవారు. అంతేగాక అందమైన బాలికలను దేవాలయాధికారులు, వారి తల్లిదండ్రులకు మూల్యము చెల్లించుకొని, దేవదాసీలుగ శిక్షణ ఇప్పించేవారు. చిరుతప్రాయమునుండే ఆ చిన్నారు లకు సాంప్రదాయబద్ధముగ, శాస్త్రీయ నృత్యగానాభినయములందు శిక్షణ మొదలయ్యేది. ఆ బాలకలకు అయిదు సంవత్సరాలు నిండ గానే, ఒక మంచి ముహూర్తము నిశ్చయింపబడేది. బాలికలకు అభ్యంగనస్నానంజేయించి కొత్తబట్టలు కట్టబెట్టేవారు. నాట్యాచార్యుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలశం స్థాపించి, గౌరీ, గణపతులను, గజ్జెలను, చిరుతలను, నాట్యపీఠమును ఆ బాలికతో పూజ చేయిస్తాడు. అష్టదిక్పాలారాధన మరియు ఇష్టదైవపూజ చేయిస్తాడు. అనంతరం స్వామిని ఓంకార పీఠ మందు ప్రతిష్ఠిస్తారు. స్తోత్రగీతాలతో చందన తాంబూలాలతో పంచ విధ ఫలపుష్పాలతో, అత్తరు, పన్నీరు, బంగారం, వెండి, రాగి నాణె లతో ఆయా దేవతలను పూజించి సంతృప్తి పరిచేవారు. తదుపరి బాలికను అచ్చటికి తీసుకొని వచ్చి కాళ్ళకు పారాణి, నొసట కర్పూరపు బొట్టు పెట్టేవారు. ఆ పాప ధాన్యపు ముగ్గుమీద సమ భంగిమంలో నిలుపబడేది. ఆమె కట్టుకున్న పట్టుకోకను కాశెబోసికట్టేవారు. అనంతరం నాట్యాచార్యుడు ఆమెకు నాట్యోపదేశం చేస్తాడు. ఆతను గజ్జెలను పూజలోంచితీసి ఆ బాలిక కాళ్ళకు కట్టుతాడు. ఆ బాలికచేత పూలు దక్షిణ నాట్యాచార్యున కప్పించెదరు. తాళధారి తాళము వేయగ మార్దంగికుడు మృదంగం వాయిస్తాడు. గురువు ఆమె పాదద్వయాన్ని తన రెండు చేతులతో పట్టుకొని తాతై తాతై తాతై తాతై అని అడుగులు వేయిస్తాడు. తదుపరి గణపతి కౌతము వినాయక తాళముతో వేయిస్తాడు. గురువందనక్రమం చెప్పించి గజ్జెలను విప్పివేస్తాడు. దానితో విద్యోపదేశపు తతంగం ముగుస్తుంది.

మరునాటి ఉదయమునుంచి మల్లాముసాము మరియు నాట్య శిక్షణ మొదలవుతుంది. కొన్ని మూలికలతో ప్రత్యేకముగ సిద్ధపరుచ బడిన తైలములచే ఆ పాప అంగాంగములు మర్దిస్తారు. ఆ నూనెల సిద్ధముచేయు పద్ధతులు మర్దనముచేయురీతులు అతిరహస్యములు. ఈ సామువల్లనే నర్తకి యొక్క కళావికాసము లాస్యవిన్నాణము, భంగి మల సొగసు, అడుగుల అందము, ముద్రలపొందిక అందంగ రూపు సంతరించుకొంటాయి. ఈ క్రమంలో సాము జరుగునప్పుడు అన్యులు ప్రవేశించరాదు ఒకగంట తైలమర్దన జరిగిన పిదప మొగ్గలు వ్రాలుట, వివిధ లయలతో హస్తములు కదలించుట వివిధ పద్ధతులతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నడుచుట, వేగంగా వలయములు తిరుగుట, గాలిలో ఎగురుట, ఉచ్ఛ్వాస నిశ్వాసలను నియంత్రించుట, రకరకాల ఆసనాలు వేయుట నేర్పబడుతాయి. ఆరునెలలు జరుగు ఈ సాధనలో విద్యార్థినిలోని ప్రతి అవయవం పూర్తిగా స్వాధీనమౌతుంది. అనుకున్నగతిలో భంగిమంలో తేలికగా శరీరాన్ని మలచవచ్చును. భూమిపై కాలు ఆనించకనే బొంగరంవలే గిరగిర తిరుగవచ్చును. శరీరాన్ని స్తంభింప జేయవచ్చును. చాపవలె శరీరాన్ని చుట్టవచ్చును. ఈ సామువల్ల నర్తకి వివిధ భంగిమములను, కరణములను ప్రతిమవలె ప్రదర్శించ కలుగుతుంది. సుకుమారములైన అంగవిన్యాసములను వివిధ రసము లను లీలగ, తేలికగ నర్తకి ప్రదర్శించకలుగుతుంది.

సాము ముగిసిన తదుపరి వివిధ రకములైన అడుగులు నేర్ప బడుతవి. పాట ఎనిమిదిరకాల సంయుత, అసంయుత నృత్త, నృత్య హస్తముద్రలు వాని వివరములు సంపూర్ణముగ నేర్పబడుతవి. ఈ విద్యలన్నిటినీ, సుకుమార విన్యాసములనూ కూలంకుషముగ నేర్పి దొసగులు సరిదిద్దుటకు, ఈ శిక్షణ కాలంలో ప్రవీణురాలైన ఒక వృద్ధ దేవదాసి నాట్యాచార్యునకు సహాయపడుతుంది. ఆ బాలికకు మాత్ర, దేవభాషలలో గాత్రసంగీతమందు మొదటినుండియు శిక్షణ ఈయబడుతుంది. ఈ శిక్షణ సర్వాంగ సుందరముగ ముగియటానికి అయిదు సంవత్సరాలు పట్టుతుంది.

ఆలయాలలో ఆరాధన సమయమప్పుడు పాడుగీతాలకు, అను కూలముగ అభినయించునప్పుడు నర్తకి స్వయముగ పాడవలెను. నేపథ్యగానమునకు పెదవులప్పిచ్చు సాంప్రదాయం అప్పుడు లేదు. అందువల్ల శాస్త్రీయ సంగీత సాధన దేవదాసి కత్యంతవసరం. కళ్యాణ మంటపంలో స్వామికొలువుదీరినప్పుడు ప్రదర్శింపదగిన కేళిక, మేళ ప్రాప్తి, అలరింపు, స్వరశబ్దపల్లవులు మున్నగువానికి, అనుగుణమగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నృత్యాభినయనాలు ఆమెకు నేర్పబడుతవి. దరువులు, సలాము దరువులు, స్వరజతులు మున్నగు రచనలకు అనువైన నృత్త నృత్య ములు మొదలగు వానికి సరిపడ రసాభినయనములు గూడ కన్యకు ఆచార్యుడు. అభినయింప నేర్పుతాడు అన్నివిధాల కలాపాలు నేర్ప బడుతాయి. శైవవైష్ణవ సాంప్రదాయాల ననుసరించి వ్రాయబడిన యక్షగానాలకు పరిపడు నాట్య నృత్య నృత్త అభినయనములు, నాట్య ధర్మి, లోకధర్మి, లాస్యతాండవరీతుల ననుసరించి దేవదాసికి నేర్ప బడుతాయి. ఈ శిక్షణ ముగిసేవరకు నర్తకి స్వయముగ ఆడిపాడు శక్తిని సంతరించుకొంటుంది. ఆ పాట భావం ప్రకారం, క్రమం దప్పక అభినయించ సమర్థురాలౌతుంది. ఈ స్వతంత్ర నాట్య నృత్త నృత్య సంగీత పాండితీ సంపాదనకు మరి నాలుగైదు సంవత్సరాలు అవసరం. అప్పటికా బాలవయస్సు పదునైదు సంవత్సరాల నందు కుంటుంది. అప్పుడొక శుభముహూర్తాన, ఆ కన్యకు మందిరంలో స్వామివారి ఎదుట తప్త రజత శంఖ చక్ర వృత్తములు, కుడి ఎడమ భుజములమీదను కుడి వక్షస్థలమందును ముద్రింపబడుతవి. దేవదాసీవిద్య సంపూర్ణముగ పూర్ణమైన పిదప నియమబద్ధమైన సత్శీల వతిగ జీవించినదన్న సంగతి సునిశ్చితమైన పిదపనే ఆమెకు ముద్ర వేయబడుతుంది. తదుపరి ఆ నర్తకికి మంత్రోపదేశం చేయబడుతుంది. నాటినుండి ఆ దేవదాసికి ఆలయములో స్వామి ముందు నాట్యమాడు అర్హత కలుగుతుంది. పరీక్షలో నిలువని నర్తకికి, ఎంత శ్రమించి విద్యనేర్చినదైనా ముద్రవేయ వీలుపడదు. ముద్రపడని దేవదాసి స్వామిముందు ఆడిపాడ అర్హురాలుకాదు. సంఘములో గౌరవమూ తక్కువే. ఆమె సభలలో నాట్యమాడి ఉదరపోషణ చేసుకొనవలసి వుంటుంది.

ముద్రపడిన నర్తకి నాటినుండియే దేవదాసీగ ఆలయములో స్వామికి కుంభహారతి ఇస్తుంది. పుష్పాంజలి సమర్పిస్తుంది. స్వామి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొలువై యుండగ, స్వామి దర్బారులో ఆడిపాడి స్వామిని అలరిస్తుంది. దేవదాసిఅన్న పదమునకు అర్థరాలౌతుంది. ఆమె స్వామిని తన స్వామిగ స్వీకరిస్తుంది. స్వామిసేవలో తన జీవితం పండించు కుంటుంది. మాణిక్యాంబ అను దేవదాసి అత్యంత నియమంగ, భక్తి శ్రద్ధలతో, శాస్త్రీయ నృత్యగానాదులచే దాక్షారామ భీమేశ్వరుని సేవించి, ఆరాధించి, జీవితాన్ని సార్థకపరుచుకుంది. అంతంలో స్వామిలో ఐక్యమైంది. దాక్షారామంలోని అమ్మవారిపేరు మాణిక్యాంబ. ఈ దేవదాసియె ఆ మాణిక్యాంబ అన్న వాడుక ఉంది.

ఉదయము స్వామిని మేలుకొలిపినదాది, రాత్రి పవళింపు సేవ ముగిసి దేవాలయ ప్రహరీని అష్టదిక్పాలకులకు అప్పగించువరకు, వివిధ సమయాలలో రకరకాల నృత్యగానాలతో, దేవదాసీలు స్వామిని ఆరాధిస్తారు. బలిపీఠము వద్ద అష్టదిక్పాలకుల ప్రీత్యర్థమును, కళ్యాణ మంటపంవద్ద స్వామి కొలువుతీరి ఉన్న సమయాలలోను స్వామి ప్రీత్యర్థమును సప్తలాస్యముల రమణీయ నృత్యగానాలతో పూజలు జరుపుతారు. పంచముఖి తాళములతో పుష్పాంజలి సమర్పిస్తారు. వివిధ కవుతములు అద్భుత తాళములతో ప్రదర్శిస్తారు.

దేవతలందరూ వివిధ గాన నృత్యములు చేయుచుండగ శివుడు తాండవం చేయునది సంధ్యాసమయం. చంద్రోదయమైనంతనే దీప మాలలచే ఆలయం అలంకరింపబడుతుంది. నాట్యాచార్యుడు, గాయకులు, వాద్యకులు వెంటనడువగ, దేవదాసి ఆలయంలో ప్రవేశిస్తుంది. కాశెబోసి తెల్లని పట్టుచీర కట్టుకుంటుంది. పసుపు పారాణి నల్లసూత్రములో గుదించబడిన వెండి అందెలు ధరించి, గర్భాలయంలో స్వామి కెదురుగ నిలుస్తుంది. పూజారి ఆమెకు కుంభహారితి అందిస్తాడు. అన్నిరకాల వాయిద్యాలు భోరుగొలుపగ ఆమె స్వామికి హారతి ఇస్తుంది. పుష్పాంజలి సమర్పిస్తుంది. సప్తలాస్యములు కవుతములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆడుతుంది. అర్చకు డిచ్చిన తులసిదళాలను దోసిలిలో పెట్టుకొని "శ్రీ మత్సమస్త వినయ వివేక విచక్షణ వితరణదక్షా..." యని దేవ దేవుని స్తోత్రంచేసి, దిత్తళాంగి తకతళాంగి తకదికి తాందిత్తై దిత్తాం దిత్తై దిత్తాందిత్తై యని పుష్పాంజలి అర్పించి మృదంగానికి నమస్కరిస్తుంది. ఈ నాట్యాలు మనదేశంలో చాలాకాలం నుండి ప్రచారంలో నున్నవి. శ్రీనాథసోమనాథుల రచనలలో వీని సూచనలున్నవి. జాయప సేనాని నృత్తరత్నావళిలో కూడ ఈ నృత్యనాట్య వర్ణలలున్నవి. ప్రసిద్ధ దేవాలయ స్తంభాలమీదను, కుడ్యాలపైనను, వివిధ విన్యాసాల విలాసభంగిమాలు చెక్కబడియున్నవి. చెయ్యూరు సుందరేశ్వరాలయంలో నిన్న మొన్నటివరకు ఈ సంప్రదాయం చక్కగా పోషించబడింది. సాంప్రదాయంగ వస్తున్న దేవదాసి నృత్యాలను చెంగల్వరాయ కవి సంస్కరించి ఒక చక్కని సంపూర్ణ కళాస్వరూపమిచ్చినట్లు చెప్పబడింది.

దేవదాసీలు తమ తీయని కంఠస్వరాలను, తోడు వాయిద్యాలతో చక్కగ మేళవించి, భక్తిగీతముల నాలపిస్తూ, వాని అర్థమును హస్తభంగిమలతోను, రసభావమును నేత్రాలకదలికతోను, పాదములతో తాళగతిని సూచిస్తూ పరమహంసవలె స్వామిముందు ఆడేవారు, పాడేవారు. అది జూచువారు తన్మయులై విషయ వాసనలు మరిచి తాము సచ్చిదానందమూర్తియైన స్వామిసన్నిధి నున్నట్టులె భావించేవారు. అంతటి నిర్మలిన దివ్యతన్మయతను ప్రేక్షకులలో కలిగించేవారు దేవదాసీలు. వారు ధన్యులు.

కాలక్రమేణా ఈ వ్యవస్థ కట్టుబాటులు సడిలాయి. దాదాపు 13వ శతాబ్దిలో తిరుమల దేవస్థానమందు ఏర్పాటైన దేవదాసీ వ్యవస్థలో దేవదాసీలు, తిరుమల సాను లనబడేవారు. రానురాను వారి ప్రవర్తన జుగుప్సాకరంగ పరిణితి చెందింది. దానిని ఏవగించుకొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజయనగర సామ్రాట్టు సదాశివరాయలు (1543-1565) ఆ వ్యవస్థను రద్దు చేశాడు. అచ్చటి దేవదాసీల దుష్ప్రవర్తనవల్ల అతి పవిత్రమైన వారి నృత్యగానాలు మహోన్నత కళా శిఖరాగ్రాలనుండి పతనమై పోయాయి. విజయనగర చక్రవర్తిచే నిషేధించబడినా, దుర్వాసనలు వెదజల్లుతూ దేవదాసీ వ్యవస్థ మనుగడ సాగించింది. 1868 నుండి, ఆ సంస్థ కాలుష్యక్షాళనకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రయత్నాలకు నాటి బ్రిటిషు ప్రభుత్వం సహకారమందించింది. ఈ కలుషిత వ్యవస్థకు చరమగీత మాలాపించటానికి, 1. తరతరాలుగ వారసత్వేన వస్తున్న మణులు, మాన్యాలు పోవునన్న భయం, 2. ఆవృత్తి మానితే అలిగి దేవుడు శిక్షిస్తాడన్న భీతి అడ్డు నిలచాయి.

ఇరువదియవ శతాబ్దారంభంలో మైసూరు మహారాజు, దేవదాసీల మాన్యాలను క్విట్‌రెంటుపై వారలపేర పట్టాగ మార్చాడు. వారిని వృత్తినుండి విరమింపజేశాడు. అవిభక్త మద్రాసు రాష్ట్రమందు డా॥ ముత్తులక్ష్మి నాయకత్వంలో దేవదాసీ సంస్కరణోద్యమం బలంగ నడిచింది. ఈ వ్యవస్థను రద్దుచేయవలెనని గోరుచూ మద్రాసు శాసనసభ 1927 లో తీర్మానించింది. ఆ సంస్కరణోద్యమం దీనివలన మరింత బలపడింది. 1934 వరకు దేవదాసీ పద్ధతి బహుళవ్యాప్తిలోనున్న రాష్ట్రాలన్నీ ఆ వ్యవస్థకు స్వస్తి చెప్పుతూ శాసనాలు చేశాయి. దేవదాసీలు వివాహం చేసుకుని, సమాజంలో గౌరవముగా జీవించకలుగుటకు ప్రభుత్వాలు సమాజసేవ సంఘాలు వ్యాప్తమైన కృషిచేసి చాల వరకు సఫలము అయ్యాయి. ఇప్పుడు ఈ వ్యవస్థ దాదాపు పూర్తిగా మాయమైందని చెప్పవచ్చును. దేవదాసీలు వివాహాలు చేసుకున్నారు. హైందవ సమాజంలో గౌరవంగా బ్రతుకుచున్నారు. వారి సంతతివారు ఉన్నత పదవులందు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు.

—(౦)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. భాగ్యమతి

చంచలంగ్రామంలోని దేవాలయాలలో నాగమల్లయ్య దేవాలయం అతిపురాతనమైంది. ఆ దేవాలయంలోని స్వామికి పూలమాల లల్లుటకు, రంగవల్లులు దీర్చుటకు, వైభోగాల సొంపులు సమగూర్చుటకు దేవదాసీ లుండేవారు. సృష్టిలోని అపరూప సంపదలన్నిటిని ఒకచోట రాశిగబోసి, విజ్ఞతా పూర్వముగ విధాత రూపొందించిన అందాల బొమ్మ ఒకతె అచ్చటున్న దెవదాసీల మధ్య మెరుస్తూ వుంది. మచ్చ లేని నిండు చంద్రబింబం. ఆ వంపు సొంపుల వయ్యారి అందరి చూపులను, మనస్సులను తనవైపు బలంగ ఆకర్షిస్తున్నది. ఆమె వారి మధ్య నవరత్న మండిత కలికితురాయిలోని మణిపూసగ మెరుస్తున్నది. ఆమె పన్నెండేడుల బాలకాదు. ఆమె చంచల భీతహరిణేక్షణాలు ఆమె ప్రౌఢగాదని చాటుచున్నాయి. తరణకిరణాని ఉషకన్నె కన్న మిన్నయైన అందాలప్రోవని తేలికగనే పసిగట్టవచ్చు. ఆమె శరీర సౌష్ఠవం, వొంపుసొంపులు, ఆమె వయస్సును అంచనా కంద నీయవు. అందచందాలలో, హావభావాలలో, ఆటపాటలలో ఆయమ నిస్సందేహంగా నిరుపమ, అందరి తలలోని నాలుక. చెలులందరూ ఆమెను అల్లారుముద్దుగ భాగ్యమతియని పిలుస్తారు. ఆమె నిజముగ భాగ్యాధి దేవతయైన కలుముల రాణియే.

దేవదాసి సంప్రదాయం సనాతనంగాడు. దాని పురాతనత్వాన్ని కాదన వీలులేదు. భక్తి, భావ ప్రేరితులైన తల్లిదండ్రులు తమ చిన్నారి బిడ్డలను స్వామి సేవకు అర్పించేవారు. త్యాగనిరతులైన ఆ భక్తులలో అన్ని కులాలవారూ, వర్గాలవారూ ఉండేవారు. దేవదాసీలుగ చేరిన పిదప వారి వెనుకటి కులాల స్ఫూర్తి క్రమేపి అదృశ్యమయ్యేది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారందరి ధ్యేయం ఒక్కటే. సర్వకాల సర్వావస్థలలో స్వామిని సేవించుటయే ఆ ధ్యేయం. వారు వేశ్యలుగారు, జారిణులుగారు, బసివిలు, పార్వతులునుగారు. వారు సాధారణముగ అవివాహితలు— బ్రహ్మచారిణులు. నృత్య నాట్య సంగీతాది లలిత కళలందు వారు పారగతులు. మల్లెపూవులా పూతముగ పుట్టిన ఈ దేవచేటికలు, బహుకాలము తమ సేవా సురభిళాలను సమాజానికి ఉదారంగ పంచి పెట్టారు. అయితే దాని నైర్మల్యం క్రమేపి మలినమైంది. కొన్ని శతాబ్దాల అనంతరం, దేవదాసి ఉద్యమ ధ్యేయం, పవిత్ర సేవా భావం, స్వామి కైంకర్యదీక్ష మున్నగు సుందర సుగుణాలు సడలిపోయాయి. అవి క్రమేపి విస్మృతపథంలో మరుగయ్యాయి. అసభ్యత, అశ్లీలాలు ఆ సమాజంలో లోతుగ వేరూనాయి. దేవదాసి అంటే హేయభావం, దేవచేటి వృత్తి అంటే ప్రజలలో జుగుప్స బైలుదేరింది.

ఇంతటి ఉదాత్త సమాజంలో, సేవాశీలి సంఘంలో, ఈ న్యూన ప్రకృతి ఎందుకు ఎప్పుడు ప్రవేశించింది అన్న సంగతి నిర్ధరించటం సుకరంగాదు. ఆ కాలంలో అపకీర్తి పరాకాష్ఠనందుకున్న బౌద్ధ సన్యాసినుల వ్యవస్థ ఈ పతనానికి ఒక కారణమన్న వాదు గలదు. అయితే దేవదాసీ వ్యవస్థ నైతిక పతనానికి అదొక్కటే కారణమని చెప్పటం సాహసమే కాగలదు. బౌద్ధ సన్యాసినుల పతనానికి బౌద్ధ శ్రవణుల సన్యాసినుల సహజీవనం ఒక ప్రబల కారణంగ తోస్తుంది. ఆ బౌద్ధ సన్యాసినుల దిగజారిన నైతిక ప్రవర్తన ప్రజలలో విపరీతమైన హేయభావం పెంచింది. బౌద్ధారామాలు ప్రజల భాషలో క్రమేపి "లంజదిబ్బలు"గ మారాయి. బౌద్ధానికి వ్యతిరేకంగా వచ్చిన తిరుగుబాటు మొదటి దశలోనే సమాజపు కట్టుబాట్లకు చీడపురుగుల పుట్టలుగ స్థిరపడిన ఈ దిబ్బలను ప్రజలు ధ్వంసం చేశారు.

బౌద్ధ సన్యాసినుల మాలిన్యం దేవదాసీ సమాజంలో లోతుగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రవేశించింది. దేవదాసీ వ్యవస్థకు దుస్సహమైన అపకీర్తి అలుముకుంది. దేవచేటి సమాజాన్ని సంస్కరించే ప్రయత్నాలు చాలా జరిగాయి. దేవసాన్నిధ్యపు పవిత్రతను కాపాడుటకు చేయబడిన అనేక ప్రయత్నాలు, ప్రయోగింపబడిన పలు ప్రక్రియలలో నుండి బసవి వ్యవస్థ మొలకఎత్తింది. బసవి వ్యవస్థకు మానసిక, శారీరక పవిత్రత, దైవభక్తి మరియు స్వామి సేవలు మౌళికాలు గావు. మిస్ మేయొ పరిభాషలో, వారు పొంగి పొరలు దుర్వాసనలీను మురికి కాలువకు చుట్టాలు గావచ్చును. బసవి, పార్వతీ వ్యవస్థలు వేరూనిన తరువాత గూడ మానవ దుర్బల శారీరిక వాంఛలు సమూలంగ తుడిచివేయటం సాధ్యం కాలేదు. బ్రహ్మచారిణులుగ జీవించలేని దేవదాసీలు, ఒకేవొక పురుషునితో తమ జీవితం ముడివేసుకొనవచ్చునని, వారి మౌళిక సూత్రమైన బ్రహ్మచర్యం సడలింప బడింది. అయితే ఎట్టి పరిస్థితుల లోనూ ఆ ప్రియుని పేరు మూడవ వ్యక్తికి తెలయనీయరాదనే నిశ్చల నిష్ఠుర నియమం చేయబడింది. ఈ నియమం సర్వత్రా పాటించ బడిందని చెప్పుతారు. దానికి అపశృతులూ వినిపిస్తాయి. వైసూత్రానికి వ్రేళ్ళపై లెక్కించవచ్చు మినహాయింపులు ఉండవచ్చు.

భాగ్యమతి నిర్మలిన దేవదాసి. అనాఘ్రాత పుష్పం. అనాహత రత్నం. దైవసేవలో నిష్ఠగ నిమగ్నురాలైన తపస్విని. స్వామిని అలంకరించి, స్వామిఎదుట ఆడిపాడి దేవుని మురిపించు అపరంజి సాల భంజిక. షోడశ దశాబ్దాలునిండని షోడశకళల పుత్తడిబొమ్మ యామె. ఎవరేమన్ననేమి ఆమె స్నిగ్ధ పూతచరిత్ర అనుపిస్తుంది. ఆమె పుట్టిన దెప్పటనో, తల్లిదండ్రులెవ్వరో, దేవదాసిగ దీక్ష ఎప్పుడు తీసుకు న్నదో, ఏ వర్ణపుదో తెలియదు. తెలుసుకొనుటకు అవసరమైన స్థానిక గాథలు, వాడుకలు చారిత్రికాధారాలు ఇంతవరకు లభ్యం కాలేదు. ఆమె కన్నడిగ అన్న వాదు నీరసంగ వినిపిస్తుంది. ఆమె దౌహిత్రు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డైన సులతాను అబ్దుల్లా తల్లి బ్రాహ్మణ స్త్రీయని, థియోనో మున్నగు కొందరు అయిరోపీయ వర్తకులు వ్రాశారు. అబ్దుల్లా తల్లీ హయాతు బఖుబేగం. ఆమె తల్లి భాగ్యమతి. హయాతుఃఖుబేగం ముస్లిం. భాగ్యమతి కులగోత్రాలు తెలియరాని దేవదాసి. ఆమె బ్రాహ్మణి అను చెప్పుటకు ఆధారాలులేవు. థియోనో వ్రాతలకు ఆధారం దొరకలేదు. భాగ్యమతి ఉన్నతురాలు. ఆమె ఉదార హృదయురాలగు సరళ స్వభావిని యని సులతాను మహమ్మదుఖులీ తన గేయాంలో వ్రాశాడు. థియోనో వ్రాతలను శోధించవలసిన అవసరముంది.

ఆమె ఒకనాడు నాగమల్లేశుని ముందు ఆడిపాడి బాగా అలసి పోయింది. స్వేద జలాలలో సుస్నాతయైన ఆమె ఒంటి వంపులకు అతుక్కపోయిన చీరలోనుండి ఆమె శరీరం వింత శోభలీనుతున్నది. స్వామికి నివేదించబడిన పూలు పండ్లు మున్నగు ప్రసాదాలతో నింపిన పళ్లెరమును ఎడమ అరచేత భుజంపై పెట్టుకొని, రాయంచ నడకల అలయంనుండి బైటికి వచ్చింది. దివినుండి భువికి జారిన లావణ్య రాశిగ మిలమిల లాడుచున్నది భాగ్యమతి. అటుగ అశ్వారూఢుడై వ్యాహ్యాళికేగుచున్న,మహమ్మదు ఖులీరాకుమారుడు ఆమెను చూశాడు. మంత్ర ముగ్ధుమైన కోడె త్రాచువలె నిశ్చేష్టుడై నిలచాడు. స్థాణువుగ నిలిచిన యవ్వన ప్రావిర్భావపు తొలిదశలోనున్న మహమ్మదుఖులీని-ఆ రాచకిశోరాన్ని - ఆమెయు గమనించింది. చకితురాలై ఆమె వేశ్య వలె ఎట్టి హావభావాలు ప్రకటించలేదు. బసివి కాదు కనుక చిల్లర ఒలిపి చేష్టలు చేయలేదు. అభిజాత్య అయినందున తలవాల్చి తన దారిన తాను కదిలిపోయింది.

మహమ్మదు ఖులీ ఏ ముహూర్తాన అతిలోక రూపలావణ్య యవ్వనియైన భాగ్యమతిని జూచాడోకాని, అతని రాచదర్పం, ఠీవి, తాపులు ఆమె నుండి అతని మనస్సును మరల్చలేకపోయాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆమెను వెంటాడసాగాడు. ఆమెను గురించి ప్రేమకవిత లల్లాడు. చేతిలో చేయివైచి బాసలు చేశాడు. క్రమేపి భాగ్యమతికి గూడ రాకుమారునియందు కొంత సాదర సానుభూతులేర్పడ్డాయి. అవి మెల్ల మెల్లగ అనురాగ ప్రణయాలుగ పరిణితిజెందాయి. వారి పరస్పరాకర్ష ణలు అతి బలీయములయ్యాయి. పొంగి పొరలు మూసానది భయద వీచికలు ఆతని దారి కడ్డు పడలేకపోయాయి. ప్రేమ ప్రవాహములో పడినవారికి, మతము, కులము, అంతస్థులు అవరోధాలుగా లేవు. అవి ఆలుమొగలు గాకుండా ఆ యువజంటను ఆపలేకపోయాయి. చరిత్రలు చవులూరగ చెప్ప వివరములు తెలియవు. గాని, రాకుమారుని తల్లిదండ్రులు, సమాజము చేసిన ప్రయత్నాలు, నిలిపిన అవరోధాలు వారిని విడదీయలేకపోయాయి. మహమ్మదు ఖులీరాకుమారిని భాగ్య మతినుండి దూరం చేయాలని ఆతని తల్లిదండ్రులు ప్రయత్నించారు. దేశదేశాలనుండి రూప యవ్వన లావణ్యవతులైన కులీన కన్యల నెంద రినో దెచ్చి మహమ్మదు ఖులీసేవలో నియోగించారు. అయినా ఆతని హృదయంలో భాగ్యమతి వెలిగించిన ప్రేమజ్యోతి ప్రకాశవంతంగ, ప్రశాంతంగ, నిశ్చలంగ వెలుగుట మానలేదు. భాగ్యమతిని మరిపిం చుటకు చేయబడిన ప్రయత్నాలన్నీ చవిటినేల విత్తిన విత్తనాలవలె నిరుపయోగాలయ్యాయి.

మహమ్మద్ ఖులీ తండ్రి సులతాను మహమ్మదు ఇబ్రహీం ఖుతుబుషా, 5-6-1580 నాడు ఆకస్మాత్తుగ మరణించాడు. దివంగత సులతాను మూడవ కుమారుడైన మహమ్మదుఖులీ అనూహ్య పరిస్థితు లలో సులతానుగ అభిషిక్తుడయ్యాడు. చంచలం గ్రామానికి సులతాను మహమ్మదు ఖులీ ఖుతుబుషా, గోలకొండకు భాగ్యమతి రాకపోకలు డాబూ దర్పాలతో నిత్యనైమిత్తికంగ సాగాయి. భాగ్యమతివెంట వేయి మంది సశస్త్రులగు రౌతులు, కాలిభటులు, ఏనుగులు ఇతర రాజ లాంఛనాలు క్రమశిక్షణలో కదిలేవి. క్రమం దప్పి రాజైన మహమ్మదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖులీ తన పదవిని బలపరచుకొనుటకు రాజకీయ ప్రయోజన మాసించి, ప్రబలుడగు తన సర్వ సమూపతి షామీరుషా కూతురిని పెండ్లి జేసు కున్నాడు. త్వరలోనే తన స్థానం బలపరుచుకుని షామీరుషాను, తన పట్టపుదేవియైన అతని కూతురిని దేశమునుండి వెడలనడిపాడు. వారి బెడదను శాశ్వతంగ వదిలించుకున్నాడు.

సులతాను మహమ్మదుఖులీకి ప్రేయసులు చాలమంది వుండే వారు. అతను వారిని ముద్దు పేరులతో పిలిచేవాడు. వారిలో పన్నిద్దరు జవరాండ్రు అతనికి మరింత సన్నిహితులు. షియా ముస్లిములకు పన్నెండుమంది ఇమాములు పూజనీయులు. షియాయైన మహమ్మదు ఖులీ, తనకు పన్నిద్దరు ప్రేయసులున్నారని సూచికార్థములో కవితలు వ్రాశాడు. భాగ్యమతికి రాజును ప్రేమించి సేవించుటే తెలుసుగాని, సపత్నులను ద్వేషించటం తెలియదు. కలలోనైనా ఈ విషయంలో తన భావాలను సులతానుకు తెలియనీయలేదు. ఆయమ ఎవ్వరినీ ఎద్దేవన జేసినట్లు లేదు. రాజుకు ఆమెయందు ప్రేమ గౌరవాలు దిన దిన ప్రవర్థమానం గావటానికి ఆయమ యీ ఉదాత్త ప్రకృతి అభి జాత్యాలు మరింత దోహదం చేశాయి. సులతాను మహమ్మదు ఖులీకి బహుకాలానికి భాగ్యమతి యందొక కూతురు జన్మించింది. ఆ పాప అల్లారుముద్దుగా పెరిగి దినదిన ప్రవర్థమానం కాసాగింది.

—(౦)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. సుల్తాను మహమ్మదు ఖులీఖుతుబుషా

(5-6-1580 నుండి 11-1-1612 వరకు)

గోలకొండ 1518 నుండి 1687 వరకు పాలించిన ఖుతుబు షాహి వంశానికి మూలపురుషుడు సుల్తాను ఖులీ. ఈతను బహిమనుల చమూపతిగను, సూబెదారుగను, రాజుగను దాదాపు ఆరు దశాబ్దాలు తెలుగుదేశంతో సాన్నిహిత్యం నెఱిపాడు. ఆతను ఆరుగురు కుమారులకు నలుగురు బిడ్డలకు తండ్రి. ఆతని పెద్దకుమారుడు హైదరుఖులీ, తండ్రి జీవిత కాలములోనే మరణించాడు. రెండవ కుమారుడైన ఖుతుబొద్దీనును తండ్రి యువరాజుగ నియమించాడు. మూడవ కుమారుడైన యార్ జమ్షీదు దుర్నడతకు సులతాను ఖులీ విసుగుజెంది ఆతనిని చెఱశాలలో బంధించాడు. ఖైదులోనున్న జమ్షీదుఖులీ కుట్ర చేసి తండ్రిని చంపించాడంటారు. యువరాజు కండ్లు పెరికించి యార్ జమ్షీదుఖులీసింహాసన మధిష్టించాడు. ఆతని తమ్ముడైన అబ్దుల్కరీం అనుమానాస్పద పరిస్థితులలో అదృశ్యమయ్యాడు. ఇంకో తమ్ముడైన దౌలతుఖులీని భువనగిరికోటలో నిర్బంధించాడు. దేవరకొండను సూబెదారుగ పాలిస్తున్న మహమ్మదిబ్రాహీం సుల్తానుఖులీ ఆరవ కుమారుడు. ఆతను జమ్షీదుకు చిక్కక, బీదరు మార్గంగ విజయనగరం జేరుకున్నాడు. రామరాజు రక్షణలో అచ్చట ఏడుసంవత్సరాలు తలదాచుకున్నాడు. ఆ ప్రవాస కాలములో ఆతనికి విజయనగర సామ్రాట్టు అచ్యుతరాయల అంతేవాసిని భగీరథీబాయితో పరిచయమైంది. అది అవధులు అంతస్థులు మత కట్టుబాట్లకు అతీతంగ పెరిగింది. అచ్యుతరాయలకది సమ్మతము కాలేదు. అది మహమ్మదిబ్రాహీం ప్రాణాలమీదికి తెచ్చేదే, కాని రాజ్యపాలకుడు అళియ రామరాజు

CC-0. In Public Domain, Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధ్యవర్తిత్వం నెఱపి మహమ్మదిబ్రాహిం ప్రాణాలను రక్షించాడు. ప్రేయసీ భిక్ష పెట్టాడు. 21-1-1650 లో జమ్షీదుఖులీ మరణించాడు. గోలకొండ అమీరుల ఆహ్వానంపై, మహమ్మదిబ్రాహీం, ఆళియ రామరాజు అనుమతిని బొంది గోలకొండ చేరుకున్నాడు. జూలై 1580 న మహమ్మదు ఇబ్రాహీంఖుతుబుషా అన్న బిరుదముతో సింహాసన మధిష్ఠించాడు.

సులతాను గోలకొండకు తన దేవేరిపేరున భగీరదీ పట్టణమని నామకరణం చేశాడు. వైజయంతీ విలాసం వ్రాసిన సారంగు తమ్మయ్య భగీరదీ పట్టణానికి కరణం. ఆతను సులతానునకు సన్నిహితుడు కూడాను. సులతాను మహమ్మదిబ్రాహీంనకు భగీరదీబాయి గాక మరి ముగ్గురు భార్యలున్నట్లు తెలుస్తున్నది. రాజకీయ ప్రయోజన మాసించి ఆతను 1562 లో అహమ్మదు నగరు సులతాను హుస్సేను నిజాంషా కూతురు జమాల్‌బీని పెండ్లి చేసుకున్నాడు. అదే ధ్యేయంతో బీజాపురపు రాకుమారిని వివాహం చేసుకున్నాడు. ఒక మతగురువు కూతురిని కూడ పెండ్లి చేసుకున్నట్లు తెలుస్తున్నది భగీరదీబాయి కంటె ముందే ఇబ్రాహీమునకు షాసాహెబు కూతురివల్ల సంతానము కలిగినది. ఆతనికి భగీరదీబాయివల్ల ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలిగారు. ఆ కొడుకుల పేరులు మహమ్మదుఖులీ మరియు ఖుదాబందాలు. ఆడపిల్లపేరు వివాదాస్పదము. సులతానునకు ఒక భార్య వల్ల షాసాహెబు అనబడు అబ్దుల్‌ఖాదరు జన్మించాడు. ఇతర దేవేరుల వల్ల హుస్సేనుఖులీ, అబుల్ఫతా, మహమదు అమీను మరియు చాందు బీబీయను కూతురు కలిగారు. ఈ రాకుమారి పెండ్లి బీజాపురపు సులతాను మహమ్మదు ఇబ్రాహింతో జరిగింది. అబ్దుల్‌ఖాదరు చపలుడు. అందువల్ల సులతాను మహమ్మదిబ్రాహిం తన రెండవ కుమారుడైన హుస్సేన్‌ఖులీని యువరాజుగ నియమించాడు. పరిపాలనలో, సైన్యం నడుపుటలో, యుద్ధవిద్య అస్త్రప్రయోగము రాజనీతి మున్నగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయాలలో యువరాజగు హుస్సేనుఖులీ విషయంలో తీసుకున్నంత శ్రద్ధ మూడవ కుమారుడగు మహమ్మదుఖులీ విషయంలో తీసుకొనబడ లేదేమోనని అనిపిస్తుంది. మహమ్మదుఖులీకి గూడ వాటి విషయములో శ్రద్ధ తక్కువేమో. చదువు నేర్చుకొనుటలో అతనికి ఆసక్తి లేదు అనిపిస్తుంది.

అయితే మహమ్మదుఖులీ సరళహృదయుడు, దయగలవాడు, రసికుడు, ప్రేమికుడు, భావకుడు. అంతేకాదు కత్తివిద్యయందు నిష్ణాతుడు, సాహసి కూడాను. కళా తపస్వులను, విద్యావిభూషణులను పరిపాలన దక్షులను రాజకీయ చతురులను రణవిద్యాపారగతులను పసిగట్టగల నేర్పరి. ఆతనిని తల్లిదండ్రులు అల్లారుముద్దుగ పెంచుకున్నారు. ఆతని సుగుణాలకలరి అంతేవాసులు, పరివారం మరియు పరిచారకులు ఆతనిని ప్రేమగౌరవాలతో, వినయ విధేయతలతో సేవించేవారు. సాముగరిడీలు చేయటం, గుర్రపుదౌడుచేయటం, కూని రాగాలు దీయటం మరియు కవిత ల్లటం ఆతని అలవాటు. అట్లు అశ్వారూఢుడై వ్యాహ్యాళికెళ్ళి తిరిగివస్తూన్న మహమ్మఖులీ రాకుమారునకు ఓనాడు అథాట్టుగ భాగ్యమతిని చూడటం తటస్థించింది. నిశ్చేష్టుడైన ఆతను తన మనస్సును భాగ్యమతికిని, చేతనున్న లగామును గుర్రానికిని వదిలి కూర్చున్నాడు.

ప్రణయపువాతబడని ఆతని గుర్రం పాటిదప్పక రాకుమారుని పదిలంగ అంతఃపురం చేర్చింది. ఆతను అనుదినం చంచలం గ్రామానికి ప్రయాణాలు చేస్తూ వుండేవాడు. వారి ప్రేమను మతం కులం అంతస్థు సమాజం మున్నగునవి నిరోధించలేక పోయాయి. తల్లిదండ్రులు ఆతని మనస్సును భాగ్యమతి నుండి మరల్చుటకుజేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వారు ఆలుమొగ లయ్యారు. తల్లవని తలంపుగ 5-6-1580 న రాజైన మహమ్మదుఖులీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యవతికి మహారాణి కనువగు వసతులు, గౌరవాలు. లాంఛనాలు అన్నీ కల్పించాడు. రాజకీయోద్దేశ్యంతో పెండ్లి చేసుకున్న షామీరు షా కూతురిని తనస్థానం పదిలపరుచుకోగానే, తండ్రి యుక్తముగ దేశమునుండి బహిష్కరించాడు.

భాగ్యమతిగాక సుల్తానుకు ప్రేయసులు చాలమంది వుండే వారు. అయితే అతని ప్రేమకు పట్టుగొమ్మ భాగ్యమతి. సులతాను ఇతరులనెవ్వరిని పెండ్లి చేసుకొనలేదు. భాగ్యమతినే వివాహం చేసుకున్నాడు. ఆమెవల్లనే ఆతనికి సంతానం కలిగింది. భాగ్యమతికి ఇస్లాంమతం ఇప్పించి హైదర్మహెలు అన్న పేరిచ్చిన పిదప గూడ, తమ వివాహదినపు వేడుకలు ప్రతి సంవత్సరము అత్యంత వైభవంగా జరుపుకున్నట్లు సులతాను తన "కుల్లియాతు" గేయ సంపుటిలో చాల వివరంగా వ్రాశాడు. 1610 లో భాగ్యమతి చనిపోయింది. సులతానుకు ఆమె మరణం లోతైన గాయం కలిగించింది. దానినుంచి ఆయన కోలుకోలేదు. త్వరితంగా దుర్బలుడై పోయాడు. విశ్వాసపాత్రులైన ఆయన సేవకులు మంచంమీద ఆయనను పడుకోపెట్టి అంతఃపురపు డాబామీదికి దీసుకొని పోయేవారు. అచ్చటాతను భాగ్యమతి సమాధిని తదేకదీక్షగ చూస్తూ కూర్చుండే వాడు. భాగ్యమతి చనిపోయిన రెండు సంవత్సరాలైనా నిండకముందే ప్రేమికుడైన ఆయన కన్నుమూశాడు.

—(o)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. పరిస్థితుల ప్రభావం

సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషాకు ప్రేయసులు చాల మంది వుండేవారు. వారిలో దాదాపు ఇరవదిమంది పేరులు ఆయనే తన "కుల్లియాతు"లో వ్రాసిపెట్టినాడు. ఆ పేరులు నన్హీ, శ్యామలి, కోమలి, ప్యారి, గోరీ, ఛిబ్లీ, లాలా, లాలన్, మోహిని, మహబూబు, బిల్ఖీస్‌జమాని, హాతిం, హిందీఛోక్రి, పద్మిని. సుందరి, సాజన్, రంగేలి, మిస్తరి హైదరుమహెలు మున్నగునవి. ఈ పేరులన్నీ సులతాను ముద్దుగ పిలుచుకున్న చిట్టిపొట్టి పేరులు. వారి అందరి రూపు రేఖలను అందచందాలను వయోవిలాసాలను తన కుల్లియాతులో చక్కగా వర్ణించాడు. ఆ కుల్లియాతు ముద్రితప్రతిలోని 21వ పుటలో ఇరువదిమంది ప్రేయసులలో పన్నిద్దరు తనకు మరింత సన్నిహితులు అని వ్రాసుకున్నారు.

వారిలో కొందరి పేరులు నన్హీ, శ్యామలి, కోమలి, ప్యారీ గోరి మరియు హైదర్మహెలు. వీరు అందరూ అతిలోక సమ్మోహనవతులు. ముఖ్యముగ హైదర్మహెలు నృత్యగాన వైదుష్యాన్ని గురించి సుల తాను చక్కని కవితలు అల్లాడు. ఈ సందర్భంలో ఆతను వ్రాసిన గేయాలలో మచ్చునకు ఒకటి—

"నబిసద్ధే బారా అమానె కరందే
కర్ద్ అయిష్ జంబారం ప్యారియెూం ప్యారే"

నబికి పన్నెండుమంది ప్రేమభాజనులగు ఇమాములున్నట్లు తనకు ప్రేమపాత్రులైన పన్నిద్దరు ప్రేయసిలున్నారు అని పై కవితకు అర్థం చెప్పుకోవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సులతాను ఖులీకి ఇంతమంది ప్రేయసులున్నా, భాగ్యమతి ప్రేమ ప్రవాహంలో నిరంతరం ఓలలాడుచున్నా, వారిలో ఎవ్వరి యందును ఓ దశాబ్దంవరకు ఆతనికి సంతానం కలుగలేదు. ఇంత సుదీర్ఘకాలం సులతానుకు సంతానం కలుగనందున ఇక సంతానం కలుగదేమోనన్న అనుమానం సర్వత్రా వ్యాపించసాగింది. సులతానూ అతని దేవేరులూ యవ్వనులే. అయినా సులతానునకిక సంతానం కలుగకబోవచ్చునన్న భావన పొటమరించి బలపడసాగింది. సులతాను మహమ్మదుఖులీఖుతుబుషా వారసుని గురించిన గుసగుసలు తర్జన భర్జనలు చర్చలు వాదోపవాదాలు బాహాటంగా రచ్చబండలపై, కూడలులలో వేడి పుంజుకోసాగాయి.

గోలకొండ పాలకవర్గంలో షియ్యాలు మరియు సున్నీలని బలమైన రెండు తెగలుండేవి. ఖుతిబియా సుల్తానులందరూ షియ్యాలే. సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషా మరియు అతని తమ్ములందరునూ షియ్యాలే. అయితే ఆ రాజ్యములో సున్నీల తెగకూడా బలీయమైనదే. మీరు మహమ్మదు మోమిన్ అను ఈరానీయు నొకనిని 1585 లో, సులతాను మహమ్మదుఖులీ తన ప్రధానిగ నియమించుకున్నాడు. మీరుమోమీను ప్రధానియైనప్పటి నుండి ఖుతుబియా రాజ్యంలో షియా విశ్వాసం ఆచార వ్యవహారాలు మరింతగ బలపడ్డాయి. ఆతను తన సర్వస్వము నొడ్డి రాజ్యంలో షియా విశ్వాసాల వ్యాప్తిని మరింత విస్తృతం చేశాడు. వాటి పునాదులను మరింత లోతుగాను మరెంతో బలంగానూ నిర్మించాడు. సులతాను మీరు మోమినుని, తన మార్గదర్శిగను గురువుగను స్వీకరించాడు. రాజున కాతనియందు ఎంతో భక్తి శ్రద్ధలుండేవి. సులతాను సమీప బంధువులకు గూడ పల్లకిలో గూర్చొని రాంజాంతఃపురంలోనికి ప్రవేశించు నధికారంలేదు. అయితే సులతాను మీర్ మోమినున కట్టి అధికారం ఇచ్చాడు. రాజు శయ్యాగారు సమీపంలో పగలుగాని, రాత్రిగాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎవ్వరును మసలుటకు వీలులేదు. కాని సులతాను తన ప్రధాని కార్యాలయాన్ని తన శయ్యాగారానికి సమీపంలో ఏర్పాటు జేయించాడు. అంతేకాదు అవసరమయినప్పుడు పగలు, రాత్రి, ఏఝామలోనైననూ, పేష్వామోమిను, సుల్తాను శయ్యాగారంలో ప్రవేశించవచ్చును. నిద్రిస్తున్న సులతానుని కదిపి తట్టి లేపవచ్చును.

అంత శక్తిసంపన్నుడైన మీర్ మోమిను గోలకొండ రాజ్యంలో షియా విశ్వాసాలను గజారోహణం చేయించాడు. వాటికి రాజ్యంలో రాజప్రసాదంలో దర్బారులలో భద్రపీఠం వేయించాడు. సులతానుపైనా పరిపాలనా యంత్రాంగం పైనా మీర్ మోమిను ప్రభావం అమోఘం అప్రతిహతం. మగువకు మద్యానికి ప్రాధాన్యమిచ్చి, మత గురువులను ఖాతరుచేయని సులతానునకు పేష్వామోమిను మాట జవదాటరాని బంగారుబాట. విషయ లోలుడైన సులతానుని మంచి మార్గానికి మరల్చి, మత సేవకునిగ తీర్చిదిద్దిన ఘనత మీర్ మోమినుదే. మీర్ మోమిను మార్గదర్శకత్వంలో షియా విశ్వాసాలకు ఇస్లాం మతవ్యాప్తికి సుల్తాను అందించిన ఘనమైన సేవలను మెచ్చుకొని, మతాధికారులు ఆతనికి "ఆలాహజ్రతు, బన్దెగానె ఆలి, ఆజమెహుమాయూను, సులతానుజుల్లె సుబహానీ, అల్మవదు తాయిదుల్లా, ఖాదిమె అహెలెబేతె రసూలిల్లా, సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషా" అన్న బిరుదు లిచ్చి సత్కరించారు. మీరు మోమిను, సులతానునకు చెప్పి కాదనిపించుకున్నదిలేదు. అయితే భాగ్యమతి నుండి ఆతనిని వేరుచేయుటకు ఆతడు చేసిన కంఠశోషణ బధిరశంఖారావమె అయింది. భాగ్యమతికి ఇస్లాంమతము ఇప్పించవలెనని మోమిను చేసిన ప్రయత్నాలు కూడ అడవిగాచిన వెన్నెలలే అయ్యాయి.

సులతాను మహమ్మదుఖులీకి ఇద్దరు అన్నలు, ముగ్గురు తమ్ములు. ఖుదాబందా ఆతని స్వంతతమ్ముడు. మంచివాడు. అన్న యందు విశ్వాసవినయాలు గలవాడు. సులతాను కూడ తమ్ముని యందు అనురక్తుడు. అయితే రాజ్యంలోని ముష్కులు ఖుదాబందాను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రభావితునిచేసి తమవైపు మలచుకున్నారు. సులతాను నిస్సంతువుగ చనిపోతే రాజు తమ్ముళ్లందరిలోకి పెద్దవాడైన ఖుదాబందాయే సహజంగ సులతానవుతాడు. అయితే షియ్యాలు వారి నాయకుడైన మీరు మహమ్మదుమోమిను, ఆ సహజ ప్రవాహానికి అడ్డు తగులక మానరు. అందువల్ల గోలకొండలోని సున్నీ ముస్లిములు, నిస్సంతువైన సులతాను మరణానంతరం, ఖుదాబందాను సులతానుగ జేయుటకు సుసంఘటితం కాసాగారు. ఆ ధ్యేయసాధనకు పటుత్వమైన పథకం వేసుకున్నారు. గట్టిగా ప్రయత్నాలు మొదలుపెట్టారు.

ప్రధాని మీరుమోమినునకు ఆ సంగతి తెలిసింది. ఈగను నమిలినంత వికారం కలిగిందాతనికి. ఆయనకు అటుల జరగటం సుతరాము గిట్టదు. రెండు దశాబ్దాలుగా అతడు తన శక్తియుక్తులను సర్వం ధారపోసి, గోలకొండ రాజ్యాన్ని షియావిశ్వాసాలకు బలమైన పట్టుగొమ్మగ రూపొందించాడు. సున్నీల బలం పెరిగితే తానింత కాలం కట్టుకున్న కంచుకోటలు కూలిపోతవి. అట్లు జరుగరాదు. జరుగనీయరాదని తీర్మానించుకున్నాడు. సులతాను ఖులీ ఆలోచన గూడా ఆ దారిలోనే నడిచింది. అయితే పేష్వా మీరుమోమిను ఎంత విడమరిచి చెప్పినా, ఎంతదూరమో సాధక బాధకాలు నచ్చజెప్పినా, భాగ్యమతికి ఇస్లాంమతం ఇప్పించటానికి సులతాను మహమ్మదుఖులీ సమ్మతించలేదు. ఫలితంగ భవిష్యత్తు అంధకార బంధురమైంది. వారసత్వపు సమస్య క్రమేపి జటిలతరం కాసాగింది.

దట్టమైన చీకట్లు అలుముకున్న గోలకొండ రాజ్యాకాశపు అంచులలో తళుక్కుమని ఒక ఆశాకిరణం మెరిసింది. 1592 అంతంలో భాగ్యమతి చూలాలన్న వార్త అందరికి కర్ణపేయమైంది. నెలలునిండి 1593 లో పురుడుపోసుకున్న భాగ్యమతికి ఒక శిశువు జన్మించింది. సులతాను అతివైభవంగా వేడుకలు జరిపించాడు. అమితంగ దాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మాలు జేశాడు. దేవాలయాలలో, మసీదులలో, పూజలు, ప్రార్థనలు జరిపించాడు. గద్దె ఎక్కిన పదమూడు సంవత్సరాలకు సులతాను సంతానవంతుడు గావటం, రాజ్యంలో అందరికి అమితమైన ఆహ్లాద ప్రమోదాలు కలిగించాయి. పుట్టినది ఆడ శిశువు అన్న సంగతి, అవధు లెరుగని ఆనందోత్సాహాలలో వివశులై నర్తించుచున్న ప్రజానీకాన్ని నిస్తేజులను చేయలేదు. అయితే పరిపాలకులకూ, సులతానునకు రాచకుటుంబానికి ఆ వార్త కొంత అలజడి కలిగించకపోలేదు.

పట్టువదలని విక్రమార్కుని అపరావతారమైన ప్రధాని మీర్ మహమ్మదు మోమిను, సులతాను మహమ్మదు ఖులీకి వారసత్వపు సమస్యను గురించి మరల విపులంగ వివరించాడు. ఇస్లాం మతములో దత్తతకు అధికారికామోదము లేదన్నాడు. స్వంత తమ్ముడైన ఖుదా బందా సజీవులుగనున్న రాజసోదరులలో జ్యేష్ఠుడు. కాన సహజముగ ఆతనే సింహాసనానికి ఉత్తరాధికారి అవుతాడు. ఆతను రాజైతే సున్నీల ఆధిక్యము అధికమౌతుంది. అట్లు జరిగితే ఇంతకాలము షియ్యా విశ్వాసాలను స్థిరమైన పునాదులపై నిలుపుటకు తాము జేసిన సేవలు, త్యాగాలు నీరుగారిపోతాయి. సులతానుకు కల్గినది ఆడపిల్ల. ఆ శిశువు తల్లి కాఫరు. అందువల్ల ఆమెకు రాజ్యార్హత వుండదు. ఆ శిశువు తల్లి ఇస్లాం మతం బుచ్చుకుంటే ముస్లిం తల్లి దండ్రులకు జన్మించిన ఆ శిశువునకు రాజ్యంపై హక్కు ఏర్పడు తుంది. రాజు చిన్న తమ్ముడు మహమ్మదు అమీన్ రాకుమారుడు షియ్యా. ఆతనికి మధ్యనే మగ శిశువు జన్మించాడు. ఇస్లాం మతం బుచ్చుకున్న భాగ్యమతి కూతురుని ఆ శిశువునకిచ్చి పెండ్లిచేస్తే, సుల్తాను కూతురి రాజ్యార్హత సుస్థిరం అవుతుంది అని వాదించాడు మోమిను. ఎట్టకేలకు భాగ్యమతితో సంప్రదించుమని సులతాను మీర్ మహమ్మదు మోమినును ఆదేశించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్ని విషయాలు వాని పరమార్థాలు సాధకబాధకాలు భాగ్యమతికి వివరించాడు పేష్వామోమిను. ఆమె ఇస్లాం మతం పుచ్చుకోకుంటే ఆమె సంతానానికి రాజ్యార్హత వుండదన్నాడు. సులతాను వంశం మరియు పాలనము అంతరించి పోతాయన్నాడు. ఆమె కారణంగా ముస్లిములలో సులతానునకు వ్యతిరేకంగా గల భావాలు ఆమె ఇస్లాం మతం స్వీకరిస్తే తగ్గిపోతాయన్నాడు. ఆమె ముసల్మానైతే ఆమె సంతానికి రాజ్యార్హత కలుగుతుందన్నాడు. రాజు వంశం నిలుస్తుందన్నాడు. సులతాను వంశం చిరకాలం నిలువటం సులతాను సంతానం రాజ్యాన్ని పాలించటం, ముసల్మానులలో రాజునకు గల వ్యతిరేకాభిప్రాయం సమసిపోవటంకన్న, భాగ్యమతికి మిన్నగా కావలసిందేమీ లేదు. ఆమె ఇస్లాం మతం స్వీకరించింది. ఆమెకు హైదరుమహెలు అని పేరు పెట్టబడింది. రాజాంతఃపురంలో ఆమె పేరు పెట్టబడిన హైదరుమహెలులో, భాగ్యమతి హైదరుమహెలుగా ప్రవేశించింది. ఈ మత పరివర్తన 1604 - 5 ప్రాంతంలో జరిగియుండవచ్చునని ఊహించిన వచ్చు ప్రమాదముండక పోవచ్చును.

—(o)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. సంతానం

భాగ్యమతీ ఖులీఖుతుబుషాలకు 1593 లో ఒక్క ఆడ శిశువు జన్మించింది. ఆ పాపకు హయాతు బఖ్షుబేగం అని పేరు పెట్టుకున్నారు. ఆమె పుట్టిన తదుపరి కొంతకాలానికి భాగ్యమతి ఇస్లాం మతం స్వీకరించింది. ఆ పాపను అతిగారాబంగ పెంచుకున్నారు. అన్ని విద్దెలందూ ఆమె నిష్ణాతురాలైంది. ఆమె అందచందాలు తల్లివి. సరళతా సౌహార్ద్రాలు తండ్రివి. రాజకీయ చతురతను ఆమె ఒడిసి పుచ్చుకుంది తాతనుండి తన కుమారునకు హయాతు బఖ్షుబేగం నిచ్చి పెండ్లి జేయుమని ఈరాను చక్రవర్తి సుల్తాను మహమ్మదుఖులీకి సందేశమంపించాడు. పేష్వా మీర్‌మహమ్మదు మోమిను హితవు నను సరించి హయాతు బఖ్షుబేగం వివాహం 1607 లో సులతాను తమ్ముని కొడుకైన మహమ్మదు రాకుమారునితో అతివైభవంగా జరుపబడింది. 11-1-1612 లో సుల్తాను మహమ్మదుఖులీ మరణించాడు. ఆమె తన భర్త సులతాను మహమ్మదు ఖుతుబుషాతో గలసి 1626 వరకు రాజ్యమును ప్రతిభావంతంగ పరిపాలించింది.

ఆ యువ దంపతులకు 1614 మరియు 1616 లో అబ్దుల్లా మీర్జా మరియు అలీమీర్జాలను ఇద్దరు కుమారులు జన్మించారు. ఆమెకు కుల్సూంబేగం అను కూతురున్నదంటారు. ఆమె భర్త 31-1-1626 లో దివంగతుడయ్యాడు. వారి పెద్దకుమారుడైన అబ్దుల్లామీర్జా పట్టాభిషేకం చారుమినారువద్ద 1-2-1626 న వైభవంగ జరుపబడింది. అప్పు డబ్దుల్లా వయస్సు పన్నెండు సంవత్సరాలు మాత్రమే. రాజమాత యైన హయాతు బఖ్షుబేగం తన అత్తగారైన ఖానం ఆఘా కోరిక ప్రకారం, తన ఆడపడుచు మొగడు షామహమ్మదును ప్రధానిగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నియమించింది. ఆమె రాజ్యపాలకురాలిగను, రాజు సంరక్షకురాలుగను దక్షతగ బహుకాలం కర్తవ్య నిర్వహణ చేసింది. షామహమ్మదు అసమర్థుడని త్వరలోనే తేలిపోయింది. తల్లి కోరికపై అబ్దుల్లా పాషా స్వయముగ పరిపాలనా బాధ్యతలు స్వీకరించాడు. అనంతరం కొడుకు కోరితే తప్ప ఆమె పరిపాలనలోను, రాజకీయాలలోను కల్పించుకొనలేదు.

1636లో మొఘలాయీలు విధించిన 'ఇన్కియాదునామ' ఒప్పందం 1649 లో పేష్వా ఇబినేఖాతూన్ నిష్క్రమణ, 1655 లో మీర్జా మహమ్మదు సయీదు మీర్జుమ్లా తిరుగుబాటులవల్ల గోలకొండ రాజ్యపు పరపతి పాతాళానికంట దిగజారింది. అస్థిరతను సృష్టించింది. అనను భవజ్ఞుడూ భీరువూ అయిన అబ్దుల్లా బెదిరిపోయాడు. తల్లి సహాయమర్థించాడు. అందువల్ల ఆమె మరల రంగంలో ప్రవేశించింది. గోలకొండకోట గోడల నీడలలో ఆమె 9-3-1656 న దక్కను సూబేదారైన అవురంగ్‌జేబుతో సుదీర్ఘ చర్చలను జరిపింది. మొఘలు రాకుమారునితో ఒక వొప్పందం చేసుకున్నది. పరిణామంగా అబ్దుల్లా ఖుతుబుషా కాలంలో మొఘలాయీలు మరల దురాక్రమణ తలపెట్టలేదు. ఇది హయాతు బఖ్షిబేగం దక్షతకు రాజకీయ చతురతకు మరొక ఉజ్వల ఉదాహరణం. దీని అనంతరం ఆమె రాజకీయాల నుండి వైదొలగింది.

ఈ ఒప్పందం ప్రకారం అబ్దుల్లా అనంతరం రాజుగావలసిన అవురంగజేబు పెద్దకుమారుడు మహమ్మదు సులతాను, తండ్రిచే ఖైదు చేయబడ్డాడు. హయాతు బఖ్షిబేగం రంగ నిష్క్రమణ చేసింది. అబ్దుల్లా పాషాకు పరిపాలనయందు అభిరుచి సన్నగిల్లింది. ఆతని పెద్ద అల్లుడైన సయ్యదు నిజామొద్దను అహమదు రాజ్యాన్ని, రాజ్యాంగాలను రాజును క్రమంగా స్వాధీనపరుచుకున్నాడు. 1656 నుండి 1666 వరకు ఆతను సమస్తాధికారాలను కైవసం జేసుకును రాజుగనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలించాడనవచ్చును. అమీరుల కాతడన్న హడలు. అబ్దుల్లాకు ఆతన్ని చూస్తే కంపరం. సయ్యదు నిజామొద్దీను తన మిత్రుడైన సయ్యదు సులతానుతో అబ్దుల్లాపాషా మూడవ కూతురి నిశ్చితార్థం జేయించాడు. అనంతరం వారిరువురి మధ్య పచ్చిగడ్డి భగ్గుమని మండసాగింది. సయ్యదు సులతానుతో జరిగిన రాజకుమారి నిశ్చితార్థం రద్దుచేయకున్న తాను సపరివారముగ మొఘలాయిాలలో చేరిపోతానని ఆడడు బెదరించాడు. ఆర్భాటంగ ప్రయాణసన్నాహం ప్రారంభించాడు. తల్లి హయాతు బఖ్షుబేగం, భార్య సరమాబేగంల సలహా ననుసరించి, ఘాజిబండ ఆశ్రమంలోనున్న అబుల్హసనను రాజకుమారుని రాజనగరికి రప్పించి, ఫిబ్రవరి 1662 లో రాజు తన మూడవ కూతురుని ఆతనికిచ్చి పెండ్లి చేశాడు. తల్లి దక్షత అబ్దుల్లాను మరొకసారి కాపాడింది. సయ్యదు నిజామొద్దీను శాంతించాడు. 13-2-1667 న హయాతు బఖ్షుబేగం మరణించింది. నిజామొద్దీను నిరంకుశుడయ్యాడు. రాజు, ఉమ్రావులు అధికారులు నిస్తేజులయ్యారు. గర్విష్ఠి సయ్యదు నిజామొద్దీనుని ఆమె మాత్రమే నియంత్రించ కలిగేది. ఆమె ప్రతిభా విశేషాలు మహిళలలో అరుదుగ గన్పిస్తాయి. క్షేత్ర బీజాల ఔన్నత్యానికి ఆమె జీవితము నిదర్శనము.

ఆమె గోలకొండకు పశ్చిమంలో దాదాపౌక మైలుదూరములో నున్న ఖుతుబుషాహి సులతానుల సమాధివాటికలో ఒక మహోన్నత సమాధియందు ఖననం చేయబడింది. ఆ సమాధికి అనుబంధమగు మసీదు అతిసుందరమైంది. ఆ సమాధిని ఆ ప్రార్థన స్థలాన్ని సందర్శించటానికి యాత్రికులు నిత్యం పెద్ద సంఖ్యలో వస్తూవుంటారు.

—(౦)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. కళ్యాణం

పరిస్థితుల ప్రభావాన్ని ఎదిరించటం తేలికగాదు. సులతాను మహమ్మదుఖులీ భాగ్యమతులకు ఇష్టంలేకున్నా, భాగ్యమతికి ఇస్లాం ఈయబడింది. ఆమె కూతురికి హయాతుబఖ్షు అని పేరుంచబడింది. రాణులు సంతానవతులైనప్పుడు, వారికి బిరుదులీయటం ముస్లిము పాలకుల సాంప్రదాయం. రాజాంతఃపురంలో ప్రేయసిగ ప్రవేశించిన నవోఢకు కూడ బిరుదులీయటం వారి ఆచారం. మతం మార్చుకున్నప్పుడును పేరులు మార్చటం బిరుదులీయటం సర్వసాధారణమైన ముస్లిం సాంప్రదాయం. భాగ్యమతి విషయంలోనూ సరిగ్గా అంతే జరిగింది. ఆమె సంతానవతి అయింది. ఆమె ఇస్లాంమతం స్వీకరించింది. ఆమె రాజ ప్రాసాదములో ప్రవేశించింది. ఆ సందర్భంలో సులతాను ఆమెకు హైదర్మహెలు అన్న బిరుదం ఇచ్చాడు. ఎనిమిది అంతస్థులుగల తన సౌధంలో నొక అంతస్థుకు హైదర్మహెలు అని నామకరణం చేశాడు. హైదర్మహెలుగా, భాగ్యమతి అందులో ప్రవేశించింది. ఈ అంతఃపురము నేటి మెహెందీలోని మిట్టికాషేరు కమానుకు పడమటనుండేది. దానికి సంబంధించిన మసీదు కొంతకాలం క్రిందటివరకు అచ్చట నిలచి ఉండెను.

భాగ్యమతి సులతానుల పెండ్లి వేడుకలు హైదర్మహెలులో ప్రతిసంవత్సరం వైభవంగా జరిగేవి. ఆరోజు సులతాను మహమ్మదు ఖులీ భాగ్యమతులను అభ్యంగనస్నానం జేయించేవారు. వారిని నూతన పోషకులతోనూ, అమూల్యాభరణాలతోనూ అలంకరించేవారు. వారి అంగవస్త్రాలకు బ్రహ్మముడి వేయబడేది. వారిని ఎదురెదురుగగాని, సరసనగాని మణిమయ ఆసనాలపై కూర్చొబెట్టేవారు. ఒక బంగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గిన్నెలో సారాగాని, పాలుగాని లేక నీరుగాని నింపెడివారు. దానిలో ఆ దపంపతులతో పరస్పరం ముఖావలోకనం జేయించేవారు. జీడిగింజ లను వారి తలలచుట్టూ త్రిప్పి దిష్టిదీసేవారు. అనంతరం ఆ గింజ లను నిప్పులో వేసేవారు. ఆ పొగ మరియు వాసన సమసిపోయాక, స్వర్ణరజిత తామ్ర నాణేలతో మరల దిష్టితీయబడేది. అనంతరం ఆ దంపతులకు మంగళహారతు లీయబడేవి. ఆపై రాణివాసపు స్త్రీలు మాత్రము ఆభరణాలు దుకూలాలు, అంగుళీయాలు, రత్నసంతతులు కానుకగ సమర్పించేవారు.

ఆ వేడుక సమయంలో లయబద్ధముగ పాడుటకును తాళబద్ధ ముగ ఆడుటకును, వీలుగా సులతాను ప్రతి సంవత్సరం ఒకగేయాన్ని వ్రాసి ఇచ్చేవాడు. ఆ గేయం అభినయ పూర్వకముగ ఆడి పాడబడేది. రాజ్యములో నృత్యగానాదులందు నిష్ణాతులైన వారు ఆ జంటముందు పెద్దకాలం ఆడిపాడి అలరించేవారు. అట్టి సందర్భాలలో సులతాను మహమ్మదుఖులీ వ్రాసిన కొన్ని గేయాలు కుల్లియాతులో కనిపిస్తాయి.

షబేబరాతు సందర్భాలలోనూ సులతాను మహమ్మదుఖులీ గేయాలు వ్రాసేవాడు. ఆ గేయాలలో కొన్నింటియందు భాగ్యమతి, హైదరుమహెలుల పేరులున్నవి. తరుచుగా ఆ పేరులు క్లుప్తంగా ఉండేవి. భాగ్యమతిని భాగ్ అని హైదరుమహెలును హైదరు అని ముద్దుగా సంబోదించేవాడు సులతాను. భాగ్ అనే పదాన్ని అదృష్టపరంగాను, భాగము అనే అర్థంలోనూ ప్రయోగించాడు. సంద ర్భాన్నిబట్టి ఆ పదము నామవాచకమో లేక విశేషణమో తెలికగనే తెలుసుకునే అవకాశాలున్నాయి.

భాగ్యమతి అతి సుకుమార కోమలి మరియు లావణ్యవతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యని సులతాను మహమ్మదుఖులీ వర్ణించాడు. ఆమె నృత్య స్థాయిని అందుకున్నవారే లేరన్నాడు. ఆమె తన కొప్పువిప్పి శిరోజాలు విదిలిస్తే కాటుకరాత్రి చీకట్లు అలుముకున్నట్లుంటిందట. ఆమె నవ్వితే నల్లటిచీకట్లు విడిపోయి ఉదయపు వెలుగులు దశదిశల ఆవరిస్తాయట. ఆమె అధరాల ఎరుపు జాతికెంపుల ఆభిజాత్యాన్ని సవాలు చేస్తుందట. ఆమె అందించే మధుపాత్రలోని మదిరానికన్న ఆమె అదరాల మాధుర్యం అమృతపుతీపి అవధులకు ఉపరిఆట. ఇట్లు వ్రాస్తూపోతే పెద్దగ్రంథమే అవుతుంది. గ్రంథ విస్తరణ ప్రస్తుతం ధ్యేయంగాదు.

ప్రేమికుడు అంధుడంటారు. ఈ ప్రేమికుడు అంధుడుకాడు. రసజ్ఞుడగు భావకుడు. తాను మునిగినది గంగ తాను వలచినది రంభ అన్న జాతీయనానుడి ఉంది. అయితే మహమ్మదుఖులీ ఏదో మురికి గుంటలో మునిగి దానిని గంగ అనుకోలేదు. ఆతను నిజమైన గంగ లోనే మునిగాడు. రంభోర్వశి మేనక తిలోత్తమాది అప్సరోభామినులు తన ప్రేయసికి హారతులు ఇవ్వాలి అని తాను గేయాలు వ్రాశాడు. కానీ ఆతను వలచినది రంభనుగాదు. తన ప్రేయసి రంభాది సురకామినులకన్నమిన్న. వారిచే సేవలందుకొనజాలు అతిలోక సౌందర్య రాశి. తాను వలచిన లావణ్యవతినీ తననూ ఆకాశాన తారలు వెలుగుచుండేంతవరకు కాపాడుమని అల్లాను అర్థిస్తూ ఆతను కవితలు అల్లాడు.

తాను ఇంతగ ప్రేమించినా, మన్నించినా, తన ఏకైక హృత్ప్రాణిగ ప్రతిష్ఠించినా ఆమె తల తిరిగిపోలేదట. ఆమెకు తన యందుగల ప్రేమ విశ్వాస వినయ విధేయతలు చల్లబడలేదట. ఆమె సర్వావస్థలందు తనను ఖుతుబుషా పాదదాసిగనె భావించేదట. ఖుతుబుషాకు పసందగు పద్ధతిన అలంకరించుకునేదట. ఆడిపాడి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మద్యపాత్రను అందించి కర్పూరపు విడియమిచ్చి అలరించేదట. అట్టి తన ప్రేయసిని తనను ఆచంద్రార్కముగ ప్రణయముతో బంధించి యుంచుమని అల్లాను ఆర్తితో ఒర్థించాడు సులతాను మహమ్మదు ఖులీకుతుబుషా.

భాగ్యమతి మహమ్మదుఖులీల అనుబంధం జన్మజన్మాల సంచిత రుణానుబంధం అనుపిస్తుంది. వారి పవిత్రప్రేమ సమాజపు ఉక్కుపిడికిలిని, మతపు కంచుకోటను అంతస్థుల అవరోధాలను అధిగమించి, విశృంఖల విహంగంవలె రెక్కలల్లార్చి, అనంత వినీలాకాశంలో విహరించింది. దాదాపు 1610 లో భాగ్యమతి మరణించింది. అప్పటికి ఆమె వయస్సు నాలుగుపదులుండవచ్చునని కొందరి భావన[1]. ఆయమ తన నలుబదేడవఏట 1016 హిజ్రీలో మరణించిందని భాదర్ఖాను నిర్ణయం[2]. భాగ్యమతి అకాలమరణం బాదుషాకు ఆశనిపాతమే అయింది. ఆతని ఆరోగ్యం శీఘ్రగతిని శిథిలం కాసాగింది. ఆమె ఎడబాటును సహించలేక సులతాను మహమ్మదుఖులీ పడకమీది నుండి లేవలేని దుర్బలస్థితికి జారుకున్నాడు. తన ప్రేయసి సమాధిని సతతం చూస్తూ గడుపాలెనన్న సులతాను కోరిక తీరటం ఒక సమస్య అయింది. ఆయన తపన జూడలేక ఆతని పరిచారకులు ఆతనిని పడకపై పరుండజేసి, హైదర్మహెలు అంతస్థుపైనున్న డాబాపైకి మోసుకొనిపోయి, కూర్చొపెట్టేవారు. తదేక ధ్యానదృష్టులతో సులతాను భాగ్యమతి సమాధిని చూస్తూ కూర్చుండేవాడు. క్లేశపూరితములైన ఈ నిత్యనైమిత్తికాలను విశ్వసనీయులును మమతాపూరిత హృదయులూ నైన ఆతని పరిచారకులు భరపడి దీర్చేవారు. భాగ్యమతి చావు కలిగించిన దుస్సహమైన బాధనుండి సులతాను కోలుకొనలేక పోయాడు. అసలే దుర్బలుడైన యాతను మరింత నీరసుడైపోయాడు.

1. శ్రీ నరేంద్రలూథర్ 9 AS. 2. తారీఖెఖుతుబుషాహి పుట 16.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన ప్రేయసికై తపిస్తూ రమారమి ఒకటిన్నర సంవత్సరం భారంగా గడిపాడు. రసజ్ఞుడు రసికుడు భావుకుడు కవి కళాతపస్వి ఉదారుడు దైవభీతి గల సులతాను, 1612 ప్రారంభం గాకముందే దివంగతు డయ్యాడు. ఆతను తన కొరకు నిర్మించుకున్న సుందర సమాధిలో ఖననం చేయబడ్డాడు. ఇంతటి పవిత్ర ప్రేమగల జంటలు ప్రపంచంలో పచ్చకర్పూరాలు.

—(o)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. భాగ్యమతే హైదరుమహాలు

భాగ్యమతీ మహమ్మదు ఖులీల పరిచయం 1578 దరిదాపుల నేర్పడింది. అప్పుడారాకుమారుని వయస్సు దాదాపు పదునాలుగేడులు. అప్పుడు భాగ్యమతి షోడశవర్షి. అందువల్ల తొలిపరిచయంలోనే వారి ప్రణయానికి పునాది పడిందని చెప్పటం సమంజసం అనుపించదు. అయితే 1580 ల వరకు అది ప్రగాఢ ప్రణయంగా మారియుంటుంది. అప్పుడు రాజకుమారుని వయస్సు షుమారు పదునారు సంవత్సరాలు. భాగ్యమతి పసునెన్మిదిఏడుల నవోఢ. 1580 లో సులతాను మహమ్మదిబ్రాహీం ఖుతుబుషా మరణమును మహమ్మదుఖులీ రాకుమారుని పట్టాభిషేకమును విభ్రమం కలిగించు మెఱపువేగంగ జరిగిపోయాయి. తండ్రి చావుకన్నముందే మహమ్మదుఖులీ భాగ్యమతుల ప్రణయం మారాకు తొడిగింది. అతను భాగ్యమతిని పెండ్లి చేసుకున్నాడు. అతను రాజైన తదుపరి భాగ్యమతికి మహారాణి స్థాయి కల్పించాడు. రాణికి అవసరమగు వసతులు, వైభోగాలు, లాంఛనాలను ఆధికారికముగా ఏర్పాటు చేశాడు. కాని ఇంకా ఆమెను రాచనగరిలో ప్రవేశపెట్టలేదు. దానికి కారణాలు రాజకీయాలు. మహమ్మదుఖులీకి ఇద్దరు అన్నలున్నారు. పెద్దన్న చంచలచిత్తుడగుటవలన తండ్రి ఆతనిని రాజ్యార్హుడుగ భావించలేదు. అందువల్ల సులతాను మహమ్మదిబ్రాహీం తన రెండవ కుమారుడైన ఖుతుబొద్దీనును యువరాజుగ నభిషేకించాడు. గోలకొండ సర్వచమూపతి, రాజునకత్యంత సన్నిహితుడు పలుకుబడి మరియు ప్రాబల్యాలుగల మీరుషా మీరు కూతురితో యువరాజు నిశ్చితార్థమైంది. యువరాజగు అన్న, ప్రబలుడగు అత్తని మామ, షామీరుషా ఖుంఢగ, మహమ్మదుఖులీ ప్రణయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రపంచంలో విశృంఖలముగా, వీరంగం వేయటం సాధ్యంకాదు. అందువల్ల సులతాను మహమ్మదుఖులీ తన ప్రణయాశ్వపు లగామును గుంజి పట్టుకున్నాడు.

యువరాజైన తన అన్నకు నిశ్చయింపబడిన షామీరుషా కూతురిని పెండ్లి జేసుకున్నాడు. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు రాలాయి. అనంతరం సులతాను మహమ్మదుఖులీ బీజాపురానికి వ్యతిరేకంగా షామీరుషా కోరిక మేరకు యుద్ధరంగంలో ప్రవేశించాడు. నల్దుర్గం కోటముందు తన సైనికులతో భుజంకలిపి వీరోచితంగా పోరాడాడు. దానివల్ల అతనికి సైన్యంలోను చమూపతులలోను మంచి పేరు, గౌరవం లభించాయి. బీజాపురానికి వ్యతిరేకంగా జరుగుచున్న సుదీర్ఘ పోరాటంలో, మీరుషామీర్ తరచు విఫలుడగుచుండటం వలనను, అతని ప్రత్యర్థియును గోలకొండ మరొక చమూపతియును అయిన మీరు జైనాలు గణనీయములగు విజయ పరంపరలను సాధించుటవలననూ, షామీరుషా ప్రాబల్యం పలుకుబడులు చాలవరకు తగ్గిపోయాయి. అది అదనుగ తీసుకున్నాడు మహమ్మదుఖులీ.

బురహాన్ నిజాంషా కోరికపై, అతనిమేలు అభ్యున్నతలకోసం యుద్ధంలోనికి దిగాయి గోలకొండ సైన్యాలు. దాదాపు రెండు సంవత్సరాలు ఎడతెగని యుద్ధాలు భయంకరంగా జరుగుచున్నా బురహాను నిజాంషా యుద్ధరంగంవైపు ఒకసారైనా రాలేదు. యువకుడైన మహమ్మదుఖులీకది తాపం కలిగించింది. గోలకొండ చమూపతులు దానిని అదనుగ దీసుకొని, మహమ్మదు ఖులీలో మరింత అశాంతిని ప్రేరేపించారు. గోలకొండ వాహినులెంత వీరోచితంగా పోరాడినా విజయం కనుచూపులోకి రాలేదు. ఎవ్వరి ప్రయోజనం కోసరం గోలకొండ సైన్యం బలిపెట్టబడుచున్నదో, ఆ నిజాంషా యుద్ధరంగం వైపైనా రాలేదు. అయినా బీజాపురం నిర్నిబంధంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాసోహం అనేంతవరకు యుద్ధం సాగవలసిందేనని, మీరుషామీరు నిశ్చితాభిప్రాయం. దీనివల్ల గోలకొండ సైనికులు మరియు చమూపతులందరూ మీరుషామీరు యెడ అసంతృప్తులైనారు.

ప్రబలుడైన మీరుషామీరు కూతురిని వివాహం చేసుకోవటంవల్ల యువరాజగు తన అన్న నిస్సహాయుడైనాడు. మీరుషామీరు బీజాపురానికి వ్యతిరేకముగ అనవసరంగ యుద్ధము సాగించుచుండటం వల్ల పలుకుబడి కోల్పోయాడు. సైన్యము సైన్యాధిపతులు ఆతనికి వ్యతిరేకులైనారు ఈ రెండు విషయాలు సులతాను మహమ్మదుఖులీకి అనుకూల వాతావరణం కలిగించాయి. ఆతను ధైర్యంగా మీరుషామీరును పదవినుంచి తొలగించాడు. ఆతనిని ఆతని కూతురు, తన మహారాణిని దేశమునుండి వెడల నడిపాడు. ఆతని రాజరికాన్ని పదిలపరుచుకున్నాడు.

భాగ్యమతి నివాసం చంచలంలోనే నిలచింది. ఆమె గోలకొండ కోటకు ప్రతి నిత్యము అట్టహాసంగ పోయి వస్తూండేది. ఆమె గోలకొండ రాకపోకలప్పుడు వేయిమంది ఆయుధ పాణులైన అశ్వికులు ఏనుగులు, పదాతులు, ఛత్రచామర ఢమరుకాది వాయిద్యములు, ఇతర రాజలాంఛనాలు వెంటనడిచేవి. ప్రత్యక్ష సాక్షులు మరియు కొందరు సంచారకులు ఈ రాకపోకలు వివరాలు వ్రాసి వుంచారు. ఒకటిన్నర దశాబ్దం అనంతరం దాదాపు 1594-95 ప్రాంతంలో భాగ్యమతి ఇస్లాం మతం పుచ్చుకుంది. ఆమె సంతానవతి గావటం వల్లనూ, ముసల్మానుగ మారటం వల్లనూ, రాజా మెకు హైదర్మహెలు అను బిరుదు ఇచ్చాడు. భాగ్యనగర మందలి రాచనగరిలో నిర్మించ ఒడిన ఒక అంతఃపురములో నొకదానికి, హైదర్మహెలు అను పేరు పెట్టబడింది. హైదర్మహెలను బిరుదుకలిగిన భాగ్యమతిని, ఆసౌధంలో ప్రవేశింప జేయించారు. ఆమె అంగరక్షకదళం జూలూఖానా (గుల్జారు హవుజు) మైదానంలో ప్రతిష్ఠింపబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సులతాను మహమ్మదుఖులీకి చాలమంది ప్రేయసిలుండేవారు. వారిలో హైదర్మహెలు ఒకతి. భాగ్యమతి అనే వ్యక్తే లేదనియును అందువల్ల లేని వ్యక్తికి హైదర్మహెలు అని బిరుదునివ్వడం, అసందర్భమన్న వాదూ వుంది. ఈ రెండు రకాల సిద్ధాంతాలను పరిశీలించి పరిష్కరించుటకు సహాయపడు చారిత్రిక సామాగ్రి ప్రస్తుతం తగినంతగ అందుబాటులో లేదు. తన "గుల్షనే ఇబ్రాహీమీ"లో సులతాను మహమ్మదు ఖులీ తన ప్రేయసి భాగ్యమతి పేర భాగ్యనగరం నిర్మించాడని మీరుఖాసిం హిందూషాఫిరిష్తా వ్రాశాడు. అయితే సులతాను తానుచేసిన పనికి పశ్చాత్తాపపడి భాగ్యనగరానికి హైదరాబాదని నామకరణం జేశాడని నమోదు చేశారు. సులతాను ఎందుకు పశ్చాత్తాప పడ్డాడో వివరించలేదు. ఆతని వ్రాతలనుబట్టి 1590 నుండి 1610 వరకు ఆ నగరానికి భాగ్యనగరం మరియు హైదరాబాదన్న రెండు పేరులు చలామణిలోనున్నట్లు తేలుచున్నవి.

చరిత్రలు ఈ విషయంలో ఖచ్చితమైన మార్గం చూపించవు. అందువల్ల నాటి సాహిత్య వీధులలో విహరించవలసి వుంటుంది. సులతాను మహమ్మదుఖులీ వ్రాసిన బృహత్కవితా సంకలనం "కుల్లియాతు" కరదీపికగ పరిశోధనకు సహకరిస్తుంది. కుల్లియాతును పరిశోధించి విపుల పీఠికలు వ్రాసిన బాబాయెఉర్దూ డా. అబుల్లాహ్ మరియు ప్రొఫెసరు మొహియుద్దీన్‌ఖాదరీ జోరుల అభిప్రాయాలుకూడ ఈ విషయంలో చాలా ఉపకరిస్తాయి.

ఒక వ్యక్తికి రాచదర్బారు ఖితాబులు బిరుదులుయిస్తే ఆవ్యక్తి అసలుపేరు అడుగున పడిపోతుంది. బిరుదె నిలుస్తుంది. మొఘలు చక్రవర్తులు జహన్గీరు షహజహానుల మరియు వారి దేవేరులు నూర్జహన్ ముమ్తాజుమహెలుల అసలు పేరులు వేరే వున్నవి. అవి తెలిసిన అభిజ్ఞులు బహుకొద్దిమంది మాత్రమే. సలీం జహన్గీవనియును, షాజహాన్ను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖుర్రం అనియును తెలిసిన వారిసంఖ్య క్లుప్తం. అట్టులే మెహరున్నిసా మరియు అర్జుమందుబానూ బేగంలే నూర్జహానుముమ్తాజు మహెలు లన్న విషయం కొద్దిమందికే తెలుసు. ఖుతుబుషాహీల కాలంలో నేక్నాంఖాను, ఆసఫ్‌జాహీల కాలంలో సాలారుజంగుల మొదటి పేరెరిగిన వారిసంఖ్య బహుపరిమితం అన్నది అపవాదు కాదు.

హైదర్మహెలు మహమ్మదుఖులీకి ప్రత్యేక ప్రేయసియని "కుల్లియాతు" పరిశీలనవలన తేలుతుంది. ఆతను భాగ్మతిని బహు గాఢంగ ప్రేమించాడని చరిత్రస్థం. స్థానిక గాథలూ దీనిని ధృవ పరుస్తున్నవి. అందువల్ల ఆతని ప్రత్యేకప్రేయసి హైదర్మహెలన్న బిరుదుగల యోష అంటే ఆయమ భాగ్యమతిదప్ప ఇతరంగాదన్నది విదితం. భాగ్యమతికి హైదర్మహెలన్న బిరుదమిచ్చిన పిదపనే భాగ్య నగరాన్ని హైదరాబాదుగా మార్చారన్నది నిర్వివాదాంశముగ చరిత్ర స్థము. హైదర్మహెలు భాగ్యమతిగాక వేరే వ్యక్తియైన సులతాను నకు అత్యంత ప్రీతిపాత్రురాలైన భాగ్యమతికి ఉపాయనముగ నిర్మించబడిన భాగ్యనగరపుపేరు హైదర్మహెల్‌గా మార్చటం పొసగదు. హైదర్మహెలు వేరేవ్యక్తియై ఆమెను సులతాను భాగ్యమతి అంత గాఢంగా ప్రేమించినట్లైతే భాగ్యనగరాన్ని హైదర్నగరుగ మార్చుటకు మారుగ మరొక సుందరనగరం నిర్మించి, దానికి హైదరు నగరం అని పేరుపెట్టబడియుండేది. అది అతిసహజం. భాగ్యమతి సంతానవతియైన పిదప, సులతానునకామె యందున్న ప్రేమ మరింత పెరిగింది. ఆతను సంతానవతియైన భాగ్యవతికి హైదర్‌మహెలు అన్న బిరుదము ఇచ్చాడన్నది సుప్రతిష్ఠతం. అందువల్ల ఆమెపేర నెలకొన్న పట్టణానికి రెండుపేరులు చిరకాలం సహజీవనం చేశాయి.

మహమ్మదుఖులీకుతుబుషా తన"కుల్లియాతు"లో అనేకచోటుల, భాగ్, భాగీన్‌లన్న భాగ్యమతి ముద్దుపేరులను పేర్కొనటమేగాక,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యమతి అందచందాలు హావభావాలు, వేషధారణ, నృత్య వైశారద్య మును హైదర్మహెలుకు ఆపాదిస్తూ గేయాలు వ్రాశాడు. పేరులు మారాయిగాని, రూపురేఖలు ఆటపాటల నైశిల్యం అలవాట్లు అలంకరణలు అన్నీ భాగ్యమతివే. సులతాను చేసిన విపుల వర్ణనలు ఆ యిరువురు ఒకేవ్యక్తి అని భేరికాడాండంవలె నినదించి చెప్పుచున్నవి. ప్రతి సంవత్సరమూ జరుపు వివాహపు వేడుకలప్పుడు, షబెబరాతు ఉత్సవాలప్పుడు, సులతాను అల్లిన కవితలు ఈ విషయాన్ని బలంగ సూచిస్తున్నవి. హైదర్మహెలు నృత్యకళాసంపదను ఆతను ఎన్నోసారులు ఎంతగానో ప్రసంశించియును తృప్తి చెందలేదు. ఆరోజులలో భాగ్యమతి అగ్రేసరాలైన నర్తకి అన్నది నిర్వివాదాంశము. భాగ్యమతి నృత్యానికి, అప్సరసల నృత్యం దీటురాదని సులతాను "కుల్లియాతు"లో స్పష్టంగా నమోదు చేశాడు. "కుల్లియాతు"లో ఎచ్చటెచ్చట హైదరుమహెలు పేరు వచ్చిందో అచట ఆమెను ఉత్తమశ్రేణి నర్తకి గనే ప్రస్తుతించాడు. మచ్చునకు ఒకటి రెండు మాటలు.

"నాతలపై దేదీప్యంగా ప్రకాశించు మణి నా నర్తకి హైదర్మహెలు. ఆమె ప్రతిరోజు ప్రణయగీతాలు ప్రేమ వాయిద్యాలు నిబ్బరంగా పలికిస్తూ వుంటుంది." (పుట 257 కుల్లియాతు)

"ఆమె ప్రేమగీతాలు ఆలపిస్తున్నప్పుడు ఆమె ముంజేతి కంకణాలూ నయనాలూ ఒకేరీతిన ప్రచలితాలై నటిస్తాయి." (కుల్లియాతు పుట 258).

హైదర్మహెలు జన్మదిన సందర్భముగ ప్రతిసంవత్సరము జరుగు నృత్యగానాది వినోదాలలో, దేశమందలి ప్రఖ్యాత నర్తకీ సమూహాలు, గాయనీ గాయకులు పాల్గొనేవారు. వారి ఆటపాటలకు అప్సరో భామినులే ముగ్ధులయ్యేవారట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన కుల్లియాతులో, తాను అల్లిన ఆణిముత్యాల మాలలకు ప్రపంచంలో సరియైన అవగాహన, మరియు వెల దొరకటం హైదర్మ హెలు నివసించు నగరంలోనే సాధ్యమని తన కుల్లియాతులో వ్రాశాడు. సుల్తాను మహమ్మదు ఖులీ తన కవితా స్వభావాన్ని దాని భావాన్ని భాగ్యమతి మాత్రమే గ్రహించగలదట. ఆమె మాత్రమే దానికి వెలగట్టగలదట. అంతటి అందాలరాశి కుశాగ్రబుద్ధి అప్సరో భామినుల ఆటపాటలనే సరకుజేయుని ఆనందమూర్తి తన హైదర్మ హెలుకు దిష్టి తగులుతుందేమోనన్న దిగులు సులతానును అన్ని వేళలా వెంటాడేదేమొ. హైదర్మహెలును దిష్టిదోషమునుండి తప్పించుటకు ఆమెకు జీడిగింజలతో దిష్టిదీసి నిప్పులోబోయండి అని వ్రాసుకున్నాడు సులతాను.

తెలుగుబిడ్డ, తెలుగుతల్లి తనయుడు. తెలుగుయోషకు భర్త సులతాను మహమ్మదుఖులీకి, జీడిగింజలతో దిష్టిదీయించటం అతి సహజంకదా? అతను "కుల్లియాతు"లో ఉపయోగించిన తెలుగుపదాలు కొల్లలు. ఎవరైనా ఓపికగ వాని పట్టిక సిద్ధపరుచాలి.

భాగ్యమతి మరియు హైదర్మహెలు ఒకరేనని "కుల్లియాతు" నిర్ద్వంద్వంగ నిరూపిస్తుంది. కన్నుల కామెరలున్న వారికి వస్తువులు కలరూపున గానరావు. వారి వానిని ఉన్నట్లు చూడలేరు. వారిని మనము సానుభూతితో చూడాలేగాని నిందించరాదు. మెదడును మౌఢ్యంతో కప్పుకున్న వారు సత్యం గ్రహించనొల్లరు. వారితో వాదించి ఒప్పించటం బ్రహ్మతరంగాదు. వారి ఇంగిత పక్షవాతానికి విరుగుడుండదు. కామెరల రోగులూ, బుద్ధిజనితోన్మాదులూ ఉంటారని సులతాను మహమ్మదు ఖులీ ఊహించాడు. ఇట్టి అస్వాభావిక బహిరాంధులను గురించియే కాబోలు అతని ఆవేదన—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"హమారి బేద్‌నే బూఝె నాకో ఆవో
హమారే అపురు ప్యార్ కె దరిమియానె"

అన్న, మా ఆంతర్యాలు అవగాహన జేసుకొనలేకున్నా వారు నా ప్రేయసి మరియు నామధ్యకు రావద్దు అని వ్రాసి పెట్టుకున్నాడు. కుల్లియాతు" పుటలు (79, 80) ఈ విషయాన్ని మరింత స్పష్టంగ నిరూపిస్తాయి.

"ప్రేయసీ నదీఒట్టు నేను నీ పేర ఏర్పడిన పట్టణంలో వుంటాను
ప్రపంచంలో మరేనగరం ఈ నగరమంత ప్రీతిమాత్రంగాదు"

—(०)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwa... post, and with the ... of the Department of Education Government of India, New Delhi.

9. అస్తినాస్తులు

భాగ్యమతియను వ్యక్తి లేదనియును అది కేవలం కాల్పనిక పాత్రయన్న వాదన గలదు. ఇరువదియ శతాబ్దం రెండవ పాదంలో మొదలయిన భాగ్యమతి అస్తినాస్తిల వివాదం హైదరాబాదు రాజ్యంలో పెద్ద దుమారం లేపింది. పుస్తకాలు కరపత్రాలు వాదప్రతివాదాలు పుంఖాను పుంఖాలుగా అవతరించాయి. 1966-67 నుండి ఈ ఉద్రేకాలు గాడినబడ్డాయి. ఆ వాదన 1990-91 లో కొంత సౌమ్యంగానే అయినా మరల తలఎత్తింది. పరిశోధకులు అందుబాటులో నున్న చారిత్రకాధారాలను నిర్లిప్తంగా శోధించి, తర్కానికి పరిశీలనకు నిలువగల సిద్ధాంతం చేయటం అవసరం. పరుషవాక్కు పిడివాదం, భావ్యంగాదు. విమతులు దురుద్దేశ పూరితులని ఆపాదించటం శోభ గూర్చదు.

భాగ్యమతికి సంబంధించిన చారిత్రకాధారాలు అంతగా అందుబాటులో లేవు. ఆమెను గురించి ప్రథమంగా పేర్కొన్న పారసీ గ్రంథం "తబ్కాతె అక్బరుషా." దీనిని అక్బరు చక్రవర్తి దర్బారీయుడు నిజామొద్దీను బక్షీ 1594 లో రచించాడు. అందులో "మహమ్మదిబ్రాహీం కుమారుడైన మహమ్మదుఅలీఖులి ఖుతుబుల్ముల్కు, తన హిందూప్రేయసి అయిన వ్యభిచారిణి భాగ్మతి పేర భాగ్నగర్ అను పట్టణాన్ని నిర్మించాడు" అని వ్రాశాడు. అనంతరం దక్కనులో మొఘలుచక్రవర్తి అక్బరు ప్రతినిధిగ 1591-95 వరకు బురహానుపూరులో నివసించిన ముల్లా అబుల్ ఫైజి ఫారసీ భాషలో "ఇన్షాయెఫైజి" అను పుస్తకాన్ని రచించాడు. ఆతను ప్రసిద్ధ ఫారసీ భాషాపండితుడు. రాజకీయవేత్త, అక్బరు చక్రవర్తి దర్బారులోని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవరత్నాలలో ఒకడు. దక్కనులోని రాజకీయ, ఆర్థిక, సామాజిక భౌగోళిక శాంతిభద్రతలను గురించిన సమాచారమును రహస్య పత్రముల ద్వారా మొఘలు స్మామ్రాట్టుకు పంపుటకు నియమించ బడిన రాజపురుషుడు. ఆతను పంపిన ఆ ఉత్తరాల సంపుటమే ఇన్షాయెఫైజియను పుస్తకము. దీని వ్రాతప్రతులు లండను నందలి ఇండియా ఆఫీసు గ్రంథాలయంలోను, హైదరాబాదునందలి ఆర్కైవ్సు లోనూ నున్నవి. వీని ప్రతులను అబ్దుల్లా ఖుతుబుషా యొక్క ఖాజీ మహమ్మదు మురాదు 1099 హిజ్రీలో వ్రాశాడు. వీనిలోని 16వ పుట యందు "మహమ్మదు ఖుతుబుల్‌ముల్కు మజహబెతషిదారదు, వ మామూరసాఖ్త వ ఇమారాతు ఫర్దాఖ భాగ్నగర్ బనాం భాగ్మతికేః పాహిషా కొహిన వ మాఘాఖాఖదీం అస్తు" అనగా మహమ్మదు ఖుతుబుల్‌ముల్కు షియావిశ్వాసాలు గలవాడు. వ్యభిచారిణియైన తన పాత ప్రేయసి పేర భాగ్నగర్ నిర్మించాడు అని వ్రాశాడు.

అక్బరు చక్రవర్తి దర్బారు నందలి నవరత్నాలలో నొకరైన అబుల్‌ఫజల్ గొప్ప పండితుడు. రాజనీతిజ్ఞుడు. మరియు చక్రవర్తికి అంతరంగికుడు. ఇతను కూడ దక్కను వచ్చి ఇచ్చటి పరిస్థితులను అవగాహన జేసుకుని తన "అక్బరునామ"లోని 774 మరియు 775 పుటలలో-"...అలీఖులీఖాన్ వ మహమ్మదుఖులీ వ కల్బు అలీ వ షాబేగ్ వదీగర్ బందగానె షఖావతు సరష్తు నజ్దీక్ భాగ్నగరు ఆలీజష్ నమూదన్దు", అనగ పైనుదహరించబడిన పెద్దమనుషులు భాగ్నగరం సమీపంలో కలుసుకున్నారు" అని వ్రాశాడు. ఈ వాక్యము గూడ 1591-94 ల మధ్యలోనే వ్రాయబడింది. ముగ్గురు ప్రముఖులు వేరు వేరు సందర్భాలలో భాగ్యమతి మరియు భాగ్యనగరుల పేరు లుదహరించారు. అనంతరం అబ్దుల్‌ఖాఫీ నిహామంది మరియు ఖాఫీఖానులు తమ "మాసిరె రహీమీ" మరియు "ముస్తఖబుల్‌ల్లుబాబు"లలో భాగ్మతీ భాగ్నగరుల పేరులు ఉదహరించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైవారందరూ దక్షిణాదివారుగారనియును వారెప్పుడూ హైదరాబాదు రాలేదనియును, వారు ఇచ్చటి రాజుల పేరులను సంఘటనల వివరాలను కూడ సరిగ వ్రాయలేకపోయారనియును అందువల్ల వారి వ్రాతలు నమ్మదగినవి గావనియును కొందరి వాదన. "గుల్షనే ఇబ్రాహిమి" గ్రంధకర్త ఫిరిష్తా (1570 నుండి 1623)" "మహమదు ఖులి భాగ్మతియను ఒక వయోజ్యేష్ట వ్యభిచారిణి భాగ్యమతిచే చాల ఆకర్షితుడు. ఆతను ఆమె పేర ఒక నగరం నిర్మించి దానికి భాగ్‌నుగ్గూర్ అని నామకరణం చేశాడు. అనంతరం అట్లు చేసినందులకు పశ్చాత్తాపము చెంది ఆ పట్టణానికి హైదర్నగరని మరల పేరుపెట్టాడు" అని వ్రాశాడు. ఆ ఫిరష్తా ఇతరుల వ్రాతలపై ఆధారపడినాడనియును, ఆతనికి ఖుతుబుషాహీల చరిత్రను గురించిన సరియైన అవగాహన లేదనియును, ఆతని వ్రాతలలో అక్షరదోషాలు సందర్భము మరియు కాలమానానికి సంబంధించిన దొసగులూ ఉన్నవి గాన ఫిరిష్తా వ్రాతలు ఆమోదయోగ్యముగావని కొందరి యభిప్రాయము.

ఈ చర్చలో మరింత ముందుకు బోకముందు ఒకటి రెండు విషయాలను అర్థం చేసుకోవాలి. 1591-95 ల మధ్య వ్రాయబడిన "ఇన్షాయెఫైజీ" మరియు 1609-10 లో వ్రాయబడిన "గుల్షనె ఇబ్రాహీమీ"లలో గ్రంథకర్తలు భాగ్మతిని" "పాహిషాయెకొహిన" అని పేర్కొన్నారు. పారసీభాషలో పాహిషా అంటే జారిణిలేక వేశ్య. కొహినా అన్న పాత లేక పారంపరిక అని అర్థం వస్తుంది. భాగ్మతి పారంపరిక వేశ్యావృత్తి గలదని వారు వ్రాశారు. విదేశీయులూ విమతులూ అయిన ఈ గ్రంధకర్తలు జనపదాల్లోకి జొచ్చుకొనిపోయి వారి ఆచార వ్యవహారాలను శాంతముగ వివరముగ సానుభూతితో అర్థం చేసుకున్నవారుకారు.

దేవాలయాలలో స్వామిని అలంకరించి అంతరాలయంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వామిముందు ఆడిపాడి సేవించువారీ దేవదాసీలని వారికి తెలియదు. అందుచే వారు వీరిని వృత్తి వేశ్యలని భ్రమించారు. దేవ చేటికలలో నీరసప్రకృతి వారుండరని వాదించుట సరిగాదు. అయితే దేవదాసీలందరూ వేశ్యావృత్తివారని చెప్పటం సాహసమే కాగలదు. రెండవ ప్రకరణంలో దేవదాసీలను గురించి చర్చించబడింది. భాగ్యమతి దేవదాసి. ఆ వర్గము వారికి నిష్ఠుర నీతినియమాలుండేవి. వారు బైటగాని సభలు సమావేశములలోగాని నాట్యం చేయరాదు. ఆడిపాడే వారందరూ పతితలు వేశ్యలు అని భావించటం పెరవారికి సహజమే. అందునా ఆ వ్యవస్థ ఆంతర్యం ధ్యేయం తెలియని వారు, వారి దేవసేవను వారి ఆటపాటలను తప్పుగ అర్థం చేసుకోవటం వ్రాయటం విడ్డూరంగాదు. భాగ్యమతి ఆటపాటలచే స్వామిని అలరించేది గాన ఆమె పారంపరిక వేశ్యయని వ్రాయటం జరిగింది. వారి వ్రాతలు భాగ్యమతి నైతిక సామాజికస్థాయిని అంతగ న్యూనపరుచజాలవు. పదునైదవ పదునారవ శతాబ్దము వరకు దేవదాసీ వ్యవస్థ పూర్తిగ పతనంగాలేదు.

1580 కి కొంత అటో ఇటో భాగ్మతీ మహమ్మదుఖులీలు ఆలుమగలైనారు. 1580 లో సులతాను మహమ్మదిబ్రాహిం అకస్మాత్తుగ మరణించాడు. ఆతను తన జీవితకాలంలోనే తన రెండవ కుమారుడైన హుస్సేనుఖులీని యువరాజుగ నియమించాడు. తన సర్వేచమూపతి మీరుషామీరు కూతురితో ఆ యువరాజు పెండ్లిని నిశ్చయంజేశాడు. కాని రాజకీయపరమైన మార్పులవల్ల చనిపోయిన సులతాను మూడవ కొడుకైన మహమ్మదుఖులీ సుల్తానయ్యాడు. తన పదవిని పదిలపరుచుకొనుట కాతను, అన్నకు నిశ్చయింపబడిన కన్నెను పెండ్లి చేసుకున్నాడు. బీజాపురము మరియు పెనుగొండ అధిపతులతో పోరాటములలోను, అలిఖానులూరు మున్నగు దళపతుల తిరుగుబాటులను అణచుటలోనూ కొంత సమయము పట్టింది. తన స్థానం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బలపడగనే షామీరుషాను తన రాణియైన ఆతని కూతురిని దేశబహిష్కృతులను చేశాడు.

గోలకొండ కోటలో జనసాంద్రత పెరుగుటవలన వాతావరణం కలుషితమైంది. రాజధానిగ ఒక క్రొత్త నగరాన్ని నిర్మించాలన్న అభిప్రాయం సులతాను మహమ్మదిబ్రహింనకే కలిగింది. అందుకోసరమే ఆతను ముందు మూసీనదిలో "నడువ"గ నున్నచోట వారధిని నిర్మించాడు. దానిని ఖుతుబుషాహీల కాలంలో "నడువ" అనేవారు. నడవ అంటే తెలుగుభాషలో వంతెన అని అర్థం. దారి లేక వంతెన అని చెప్పుకోవచ్చు. దానికి పురానపుల్ అన్న పేరు ఆసఫ్జాహీల కాలంలో రూఢి అయింది. పురానపూల్ నిర్మాణానికి భాగ్మతీ మహమ్మదుఖులీల ప్రణయమే కారణమైనదనిచెప్ప చారిత్రకాధారాలు లేవు. ఆ నడువ కావల, ముందే నివాసాలు ఏర్పరచుకున్నారు గోలకొండలోని అమీరులు అధికారులు మరియు సంపన్నులు. దానికి రూపకల్పనచేసి అమరపురికన్న మిన్నయైన నగరాన్ని నిర్మించాడు సులతాను మహమ్మదుఖులీ. భాగ్యవతి నివసించు చంచలములో కొత్త నగరానికి నడిబొడ్డుగ 1589 లో చారుమినారు నిర్మించబడింది. అది మఛ్లీబందరు బోవు రహదారిపై వుంది.

సులతాను ప్రేయసి భాగ్యమతి చంచలంలో నివసించేది. సుల్తానచ్చటికి వస్తూ పోతూ వుండేవాడు. భాగ్యమతికూడ అట్టహాసంగ కోటకు రాకపోకలు సాగిస్తూవుండేది. అందువలన ఆ ప్రదేశానికి భాగ్యనగరం అను పేరు వాడుకలోనికి వచ్చింది. ఆ వాడుక 1580 వరకు స్థిరపడిపోయింది. 1590 లో భాగ్యనగర నిర్మాణం మొదలైంది. 1596 వరకు నగర నిర్మాణం చాలవరకు పూర్తి అయింది. ముందు నుండె వాడుకలో నున్న భాగ్యనగరమన్న పేరు దానికి పెట్టాడు. సుల్తాను దానికి 1596 లో వేయించిన ఆధార శిలాఫలకంమీద "పర్ఖందె బునియాదు"అని చెక్కబడింది. ఫర్ఖందెబునియాదు అంటే భాగ్యనగరం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఫ్రెంచి వర్తకుడైన టెవర్నియరు 1648 మరియు 1652 లో రెండుసారులు ఇచటికి వచ్చాడు. అతను గోలకొండకు రాజధాని భాగ్నగరం అనియను అయితే దీనిని గోలకొండ అనే వ్యవరిస్తారని యును వ్రాశాడు. ప్రస్తుతపు సులతాను తాత, తాను అత్యంతము ప్రేమించిన భాగ్యమతి పేర ఈ పట్టణాన్ని నిర్మించాడు. ఇది మొదట విశ్రాంతి స్థలముగ నుండేది. దానిని ఆధారంగ జేసుకును ఆ సుల్తాను ఇచ్చట క్రొత్త పట్టణం నిర్మించాడు. దానికి తన భార్య పేర భాగ్నగరం అని పేరుంచాడు.

మరొక ఫ్రెంచి వర్తకుడు థియోనో. అతను కూడ ఈ నగరానికి రెండు పర్యాయాలు వచ్చాడు. ఆతను ఇచ్చట మొదటిసారి ఆరునెలలు, రెండవమారు దాదాపు రెండునెలలు గడిపాడు. ఈ రాజ్యానికి రాజధాని బాగ్నగరు అనియను దీనిని ఈరానీయులు అయిదరాబాదు అని పిలుస్తారనియును వ్రాశాడు. బాగ్నగరన్న పేరును, అతను తన పుస్తకములోని ప్రతిప్రకరణలోను పెక్కు పర్యాయాలు ఉపయోగించాడు. భాగ్యనగరం అందచందాలను, ప్రజల జీవిత విధానాలను, బాటలను తోటలను సత్రాలను స్నానాలగదులను గురించి విశ్వసనీయమైన అమూల్య సమాచారాలనందించాడు. 1614 లో డబ్ల్యూ. యం. మూర్లేండు రచించిన "Relations of Golconda in the early 17th century" లో షూరర్ మరియు మేథ్వోల్డులు తమపై డచ్చి మరియు ఆంగ్లేయ అధికారులకు బంపిన నివేదికలలో సులతాను జన్మదిన గౌరవార్థం. ఆడిపాడుటకు దేశము లోని నర్తకులందరూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో భాగ్య నగరం వస్తారని తెలిపారు. దానిని వ్యాఖ్యానిస్తూ 'మూర్లేండు' గోలకొండ రాజ్యానికి నూతన రాజధాని భాగ్యనగర్ లేక హైదరా బాదని వివరించాడు.

1666-67 లో హైదరాబాదొచ్చిన "ఫ్రాన్సిస్ బర్నియరు,"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్నగరన్న పేరు రెండు మూడు మారులు వ్రాశాడు. 1672 లో యిచ్చటికి వచ్చిన 'అబ్బేక్రే' "....ఇది సువిశాలమైన నగరం.... వ్యాపారులతోనూ ఆగంతకులతోనూ భాగ్నగరం క్రిక్కిరిసి ఉంటుంద"ని వ్రాశాడు. H.G. బ్రిగ్సు తన "దినైజామ్సు"తో "హైదరాబాదు మొదటిపేరు భాగ్నగర్. దీనిని మహమ్మదు ఖులీఖుతుబుషా తన ముఖ్యప్రేయసి భాగ్మతి పేర నిర్మించాడు.— ఇప్పుడు కూడ ప్రజలు ముఖ్యముగ హిందువులు దీనిని ఆ పేరుననే పిలుస్తారు" అని వ్రాశాడు. కలొనల్‌మిడోస్ టైలరు ఇచ్చట చాలకాలం గడిపాడు. 1883 లో అతను రచించిన "హిస్టరీ ఆఫ్ ఇండియా"లో హైదరాబాదు అసలుపేరు భాగ్నగరం. దీనిని సులతాను తన ప్రేయసి భాగ్మతి పేర అత్యంత సుందర నగరంగ నిర్మించాడు. ఇప్పటికి ఇచ్చటి బేంకర్సు తమ బహి పుస్తకాలలో భాగ్యనగరం అనే వ్రాస్తారు. ఆమె చనిపోయిన అనంతరం దీనిపేరు హైద్రాబాదుగ మార్చారు" అని వ్రాశాడు. యం. యస్. బిల్గిరామి వగైరాలు 1884 లో రచించిన తమ "History and Deseriptives Sketiches—"లో, క్రొత్త పట్టణానికి సులతాను హిందూ ప్రేయసి పేర భాగ్నగరం అని పేరు పెట్టబడింది. అనంతరం దీనిపేరు హైదరాబాదుగ మార్చబడింది. అయినను ఇచటి ప్రజలు ముఖ్యముగ హిందువులు దీనిని భాగ్నగరం అని పిలుస్తారు, అని వ్రాశాడు. జర్నల్ ఆఫ్ ఖుదాబఖ్షు యొక్క 47 వ సంచికలో అలీగఢ్ పరిశోధకుడు నజీరు అహమదుగారు, భాగ్నగర్ భాగ్మతులను గురించి చర్చించి ఆమె అస్తిత్వాన్ని నిరూపించాడు.

"రైజు ఆఫ్ ది మహమ్మడన్ పవరు" యొక్క పుటలు 334 మరియు 457 లో యువకుడైన మహమ్మదు ఖులీఖుతుబుషా నర్తకి భాగ్మతి ప్రేమలో చిక్కుకున్నాడు. దర్బారుకు ఆమె రాకపోకలు సాగించునప్పుడు ముందూ వెనకల నడుచుటకు వేయిమంది రౌతులను అంగరక్షకులుగ నియమించాడు... అతను గోలకొండనుండి ఎనిమిది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైళ్ళ దూరంలో అతి సుందరమగు నగరాన్ని నిర్మించి, దానికి తన ప్రేయసి పేర భాగ్నగరం అని నామకరణం చేశాడు. తదుపరి దీనినే హైదరాబాదన్నారు. అయినను ఆ పట్టణములోని ఒక భాగాన్ని యిప్పటికి భాగ్నగర్ అనే అంటారు.... పూర్వపు రాజధానికి ఎనిమిది మైళ్ళదూరాన ఒక క్రొత్త నగరానికి పునాదివేశాడు. అది యాతని ప్రేయసి పేర భాగ్నగర్ అని పిలువబడేది. ఆమె చనిపోయిన తరువాత దానికి హైదరాబాదని నామకరణం చేయబడింది. అయినను దాని మొదటి పేరు భాగ్నగరమే చలామణిలో ఉంది. అని వ్రాయ బడివుంది.

విలియం ఫాస్టరు రచించిన Early Travels in India లోని 22వ ప్రకరణమందలి 131వ పుటలో Travels of william Finch (1608-10)లో, జహంగీరు చక్రవర్తి జైత్రయాత్ర సంరంభ సందర్భములో, దక్షిణములోని ముగ్గురు సులతానులు సంయుక్తముగ చక్రవర్తిని ప్రతిఘటింప సన్నాహ పడినారనియును, అందులో బాగనగరు, రాజధానిగ గల గోలకొండ ప్రభువొకరని వ్రాశాడు. ఇదే తదుపరి హైదరాబాదన్న పేరు సంతరించుకున్న భాగ్యనగరం. ఇదే పుస్తకంలోని 182వ పుటలో, గోలకొండ ప్రభుత్వపు రాజధాని బాగనగరు అని స్పష్టముగ వ్రాయబడింది.

"Travels in Moghal Empire" యందలి 19వ పుటలో, మిర్జా మహమ్మదు సయీదు మీరుజుమ్లా, అయిదు వేల అశ్వికదళముతో భాగ్నగరంపై దండెత్తి రమ్మని అవురంగ్ జీబుకు వ్రాశాడని, ఫ్రాన్సిస్ బర్నియరు నమోదు చేశాడు. ఈ భాగ్నగరం 1589 లో భాగ్మతి పేర నిర్మించబడింది. ఈ ఉత్తరంలో రాజ్యపు దబీరులోముల్కు (chief Secretary) అబ్దుల్లాషాకు నమ్మిన బంటనియును, తనచేత నియమింపబడిన తన రక్తబంధువు ఆత్మీయుడున్నూ అనియును అతను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొఘలాయిల మొత్తము యుద్ధ వ్యయమును భరించటమేగాక ఆయనకు దినవెచ్చము క్రింద రోజుకు ఏబది వేల రూకలు చెల్లించుననియును వ్రాశాడు. మీరుజుమ్లా ఈ ఉత్తరములో భాగ్నగర్ పేరు మూడు పర్యాయాలు ఉటంకించాడు.

John Francois Gameth careri కూడ భాగ్మతి భాగ్నగరాలను గురించి వ్రాశాడు. భాగ్యమతి భాగ్నరులను గురించి ఇంత విస్తారమైన చారిత్రిక సమాచారమున్ననూ, భాగ్మతి కల్పిత వ్యక్తియనియును భాగ్నగరం అజీర్తిరోగి కన్నకలయనియును వాదించువారున్నారు. సులతాను మహమ్మదుఖులీ వ్రాసిన కుల్లియాతులోను సమకాలిన చరిత్రలలోనూ తెలుగు వాఙ్మయములోనూ భాగ్మతి భాగ్నగరాల ప్రసక్తి లేదని వాదించువారూ గలరు.

నసిరొద్దీనుహాష్మి రచించిన ఉర్దూ "ఆజ్ కా హైదరాబాదు"లోని 7వ పుట యందు "మహమ్మదుఖులీ రాణి తెలంగాణాలోని అత్యంత సుందరి, అనుపమ నర్తకి భాగ్మతి.... భాగ్మతికి హైదర్మహెలు అను బిరుదీయబడింది. రమణీయమైన హైదరాబాదు, మొదట ఈమె పేరుననే భాగ్నగరమని కట్టబడింది. తరువాత అది హైదరాబాదుగ మార్పు జెందింది. భాగ్మతికి హైదర్మహెలు అన్న బిరుదమీయబడిన పిదప ఈ మార్పు జరిగిందని అని వ్రాయబడింది.

"ఖుతుబియారాజుల కాలంలో సారస్వతవికాసము"లోని 110వ పుట యందు "....ఒక హిందూవేశ్య భాగ్మతి యుండెడిది. ఈమె మహమ్మదుఖులీ ప్రేయసి.... రాజామెకు హైదర్మహెలు అను బిరుదు యిచ్చాడు. ఈమె సూచనమీదనే క్రొత్త పట్టణం నిర్మించబడింది కనుక రాజు ఆమెపేర ఈ నగరానికి హైదరాబాదని పేరు పెట్టాడు. అయితే ఆమె ప్రజలలో తన మొదటిపేరు భాగ్యమతియనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రసిద్ధురాలు. అందువల్ల ఆ పట్టణము ఆమె పేరున భాగ్నగరమనే ప్రసిద్ధమైంది. మొఘలాయిలు దీనిని స్వాధీనపరుచుకొనువరకు హైదరాబాదన్న దీనిపేరునకు పరిగణన రాలేదు.

కుల్లియాతు

సులతాను మహమ్మదుఖులీఖుతుబుషా తన కవితా సంకలనమైన "కుల్లియాత్"లో భాగ్యమతి పేరు సూచించలేదనుట సత్యంగాదు. సామీప్య సాన్నిహిత్య సౌహార్ద్రాలున్నచోట ఆత్మీయుల పేరులు సంగ్రహించబడటం నాడునునేడును వ్యాప్తియందున్న సాంప్రదాయం. సులతాను భాగ్యమతిని భాగ్ అనియును హైదర్మహెలును హైదరు అనియును సంభోధిస్తూ కుల్లియాతులో గేయాలు వ్రాశాడు. ఆతని ప్రేయసుల సంఖ్య విస్తారం. వారిలో పందొమ్మిదిమంది సన్నిహితులు. వారిలో పన్నిద్దరు ఆతని కత్యంత ప్రీతిపాత్రులు. సులతాను షియ్యా. షియ్యాలకు పన్నెండుమంది (దవాజుదః) ఇమాములు మరింత పూజనీయులు. సుల్తానొకచోట షియాలకు పన్నిద్దరు ఇమాములు పూజనీయులు. షియ్యాయైన తనకు పన్నిద్దరు ప్రేయసులు అని వ్రాసుకున్నాడు. కుల్లియాతు ముద్రిత ప్రతిలోని 168వ పుటయందు"....నారీమణులలో భాగ్ (మతి) అలీదయవలన సదా ఖుతుబుషా అధరామృతం గ్రోలుతుంది" అని వ్రాశాడు. 161వ పుటలో తాను భాగ్యమతిని వివాహమాడిన సందర్భములో వ్రాసిన గేయంలో నిర్ద్వందంగ భాగ్యమతి పేరు సూచించారు.

"ప్రేం ప్యారికా సబుమిల్కె జల్వాగావో....
సోహాగ్ కె పూలో భాగ్మతి కే పేషానీపర్ ఖులే హైం
"అయ్ఖుదా మహమ్మదు ఖులీఖుతుబుషా అవుర్ ఇస్ పరీకు
ఉస్వఖ్తక్ జిందారఖు జబు తక్ సితారె హైం

అనగా ప్రియమైన ప్రేయసి వేడుకలకు అందరూ కలసి పాడండి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్మతి నుదిటిపై సౌభాగ్యపు పూలు వికసించాయి. ఓ అల్లా మహమ్మదు ఖులీఖుతుబుషా మరియు యాతని అప్సరోభామినిని ఆచంద్ర తారార్కము జీవించునట్లు ఆశ్వీరించు అని అర్థం.

మచ్చునకు మరొకటె.

"....నీటికె సద్కే ఖుతుబు హోంకె సున్కర్ సంభోగ్
భాగౌంమిల్

ఖుతుబుకి దాసీహూం సకర్జ్ ఆపస్ కహ్వాయె భిసిర్థె"

తెలుగునేత "నబీదయవలన ఓ ఖుతుబుషా నీవు భాగ్మతితో సర్వసుఖాలు అనుభవించు. ఏలనన ఆమె సర్వాంగ సుందరముగ అలంకరించుకొని ఖుతుబుషా దాసీరంచు వచ్చినది.

ఇట్టి ఉపమానాలు కోకొల్లలు ప్రతిచోట భాగ్మతిని భాగ్ అని సంబోధించాడు. భాగ్మతే హైదర్మహెలని చెప్పుట పొసగదను వారు, మరొకమారు కుల్లియాతును శ్రద్ధగ చదువాలి. హైదర్మహెలును వర్ణించిన ప్రతి సందర్భములోనూ సుల్తాను ఆమెను ప్రఖ్యాత నర్తకి అని వ్రాశాడు. ఆతని రాణివాసులలోనున్న అంతెవాసలలో భాగ్యమతి మాత్రమే నర్తకి. ఆరోజులలో ముస్లిము రాచమందిరాలలో ఉత్తరవలె నాట్యం నేర్చుకున్నవారు లేరు. కుల్లియాతు ముద్రణ ప్రతిలోని 257 వ పుటలో "....ప్రతిరోజూ హైదర్మహలు ప్రేమ మృదంగం హృద్యమంగా మ్రోగిస్తుంది. నృత్యం చేస్తున్నప్పుడు ఆమె తలమీది నవరత్నాలు మిరుమిట్లు గొల్పుతాయి. ప్రణయము ప్రేమల నభినయించు ఆమె ముందు సురనర్తకినులు సిగ్గుచే తలవంచుకుంటారు. హైదరు దాస్యంవల్ల సురశిరోమణులకు మకుటాయమానమైన నర్తకి నీకు లభించింది. నబీకు నమస్కరించు... ఆమె తన కనుబొమ్మలను ఆటబొమ్మలవలె నాడించగలదు." హైదర్మహలు (భాగ్యమతి)ను పెండ్లి చేసుకున్న వార్షిక వేడుకలప్పుడు దేశమందలి ప్రసిద్ధ గాయనీ నర్తకులు సత్కరించబడెడివారు. హైదర్మహెలు నర్తకి గాకున్న ఈ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్కారానికి అర్థం లేదు. హైదర్మహెలు భాగ్యమతి గాకున్న ఇంతటి ఈ నాట్యవిన్నాణము ఆమెకు అలవడు అవకాశము లేదు. హైదర్మహెలు వివాహపు వేడుకల సందర్భములో దంపతులను సరసన కూర్చొబెట్టటం దిష్టిదీయటం ఆరతులీయటం బ్రహ్మముడులు వేయటం ఒకరినోటికొకరు తాంబూలాలందించుకోవటం, నీటితో నిండిన గిన్నెలో ముఖావలోకనం జేయటం కుల్లియాతులో వర్ణించ బడ్డాయి. హైదర్మహెలు పూర్వాశ్రమంలో హిందువుగాకపోతే ఈ వేడుకలకు పరామార్థం లేదు. వానికి సుల్తాను సమ్మతించడు. భాగ్యమతిగాని హైదర్మహెలూ అంగీకరించదు. భాగ్యమతియే హైదర్మహెలు అని నిర్ధరించుటకు కుల్లియాతులో తగినంత సమాచారం ఉంది. తుదకు సులతానే సంశయాత్ములను "హమారా భేద్ నైన్ బూజ్తే నాకో ఆపు హమరె అవుర్ ప్యారకె దరియానే" మా ప్రేమ రహస్యం తెలుసుకోలేనివారు మా ప్రేమ మధ్య దూర వద్దని హెచ్చరించాడు.. భాగ్యమతి పేరు కుల్లియాతులో బహుదా సూచితమైంది. భాగ్యమతే హైదర్మహెలు అని కుల్లియాత్‌లో నిర్ద్వంద్వముగ నిరూపితం.

సమకాలీన చరిత్రల మూగనోము

ఖుతుబుషాహీల పరిపాలన కాలమందు 1612 నుండి చరిత్రలలో భాగ్యమతి పేరు కన్పించదు. ఒక గోలకొండ చరిత్రలోనే గాక, బీజాపూర్, మరియు అహమదునగరు రాజ్యాలలో ఆ కాలమందు వ్రాయబడిన చరిత్రలలోగూడ భాగ్యమతి పేరగు పడదు. సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషా ఆమెకు హైదర్మహెలన్న బిరుదమిచ్చాడు. రాచ దర్బారునుండి ఒకపరి బిరుదీయబడిన తదుపరి, అసలు పేరు మరుగునపడి బిరుదు నామమే వాడుకలోనికి వస్తుంది. భాగ్యమతి విషయంలోనూ అచ్చంగ అంతే జరిగింది. ఆమె అల్లుడు సులతాను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహమ్మదు ఖుతుబుషా మరియు ఆతని ప్రధాని మరియు గురువూ అయిన మీరుమోమినులకు, మహారాణి హయ్యాతు బఖ్షిబేగం తల్లి ఒక సాధారణ నర్తకి అని చెప్పుకోవటం న్యూనత అనిపించినది. అందు వల్ల సులతాను మహమ్మదు ఖుతుబుషా కాలంలో వ్రాయబడిన చరిత్రలలోనూ అనంతరం 1681 వరకు ఇచ్చట వ్రాయబడిన చరిత్రల లోనూ భాగ్యమతి పేరు ప్రయత్న పూర్వకంగ లుప్తం చేయబడింది. ఆ పనికి రాజాజ్ఞపై చరిత్రకారులు నియోగింపబడ్డారు.[1]

ఖుతుబుషాహి వంశముతో దక్కనులోని ఆదిల్షాహి, మరియు నిజాంషాహీ వంశాలకు, ఇచ్చి పుచ్చుకునే చక్కని సంబంధాలు, చిక్కని దౌత్యసాన్నిహిత్యాలుండేవి. అందువల్ల ఖుతుబుషాహీల వంశగౌరవాన్ని కించపరిచే సమాచారాన్ని ప్రచారం చేయటం సత్సాం ప్రదాయముగాదు. కాన సమకాలీనంలో ఆ రాజ్యాలయందు వ్రాయ బడిన చరిత్రలలోకూడ భాగ్యమతి పేరు సూచితముగా లేదు. తారీఖే మహమ్మదు ఖుతుబుషాహీలో ముఖ్యముగ కావలెనని భాగ్యమతి పేరు లుప్తము చేయబడింది. సులతానుల ప్రోత్సాహంతో అనంతరం వ్రాయబడిన హదీఖ తుస్సులాతీను మరియు హదాయ ఖతుస్సులాతీనులలో భాగ్మతి పేరు సూచితమేకాలేదు. సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషా కాలంలో వ్రాయబడినదే అయినా "ఖుతుబు మిస్తరి" అను ప్రబంధములోను ఆమె సూచనలు గానరావు. "సుల్తాను మహమ్మదు ఖులీ భాగ్యమతుల పేరులు సూచితాలుమాత్రమే. ఖుతుబు షాహీల అనంతరం వ్రాయబడిన మహనామాలో కూడ తానాషా మేనల్లుని కొడుకైన అబుమహమ్మదు ప్రేరణవల్ల గ్రంథకర్త భాగ్యమతి పేరు చేర్చలేదని విషయజ్ఞుల మతము. బరహానెమాసిరీ లిఖిత ప్రతిలో భాగ్యమతి పేరున్నదంటారు. అది నాకు దొరకలేదు. ముద్రణ ప్రతిలో ఆమె పేరు లుప్తమైంది. కారణము శోధించవలసిన అవసరముంది.

1. అబూఖిన్ అబ్దుల్లా నిషాపురి - నిజామొద్దీన్ అహమదు సయీదీ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు వాఙ్మయంలో

తెలుగు వాఙ్మయంలో భాగ్యనగరం పేరు లేదన్నవాదన సరియైనదిగాదు. మిత్రులు కీర్తిశేషులు అగ్రశేణి చారిత్రక పరిశోధకులు శాసన పరిష్కర్తలు, డాక్టరు నెలటూరి వెంకటరమణయ్యగారు ఏదో సందర్భములో, విజయనగర సామ్రాట్టులైన వీరనరసింహరాయ కృష్ణదేవరాయల రాయభారులు భాగ్యనగరంలోను గోలకొండ దౌత్య వర్గం విజయనగరంలోనూ నుండేదని తెలిపారు. 16 వ శతాబ్దంలో రచించబడిన రాయవాచకము మరియు కృష్ణదేవరాయ విజయములో నుండి బాబాజిపంతులు అనువ్యక్తి భాగ్యనగరపు దూతగ విజయనగరములో నుండేదని చదివి వినిపించారు. ఈ పుస్తకము ప్రతులు పుదుక్కోట గ్రంథాలయములో నున్నవి. దీనిని చిన్నతనములో నేను కృష్ణదేవరాయ ఆంధ్రా భాషా నిలయంలో చదివాను. అప్పుడు నాకి పరిశోధన దృష్టిలేదు. ఇప్పు డచటది లభ్యంగావటంలేదు. నరసింహ విలాసమను పద్యకావ్యంలో భాగ్యనగరపు పేరున్నదని శ్రీ నరేంద్ర లూథరుగారివల్ల తెలిసింది. శ్రీ కే. యస్. మూర్తిగారు మహమ్మదు ఖులీని భాగ్యనగరాధినాధ మరియు భాగ్యనగరాధీశయని వర్ణిస్తూ ఇటుప్రోలు కవి ఒకరు వ్రాశారని ఉపన్యసించారు.

భాగ్యమతి కల్పిత వ్యక్తియని వాదించువారు ఆమెను వయస్సు మరిలిన వేశ్యయని శరిస్తారు. తమ వాదనను తామే గాయపరచుకుంటు న్నారు. సమకాలీన చరిత్రలో ఆమె పేరులేదనియును ప్రాచీన పారిసీ చారిత్రికుల వ్రాతలు నమ్మదగినవి గావనియును సులతాను విరచిత కుల్లియాతులోను, తెలుగు సారస్వతములోనూ భాగ్యమతి పేరెచ్చటనూ లేదన్న వారి వాదన శాస్త్రీయంగాదు. సత్యముగాదు. వాదన చేయు వారి వాదనలో హుందాతనం లేదు. పసగానరాదు. ఆ పంథాలో అగ్రేసరుడు, గొప్ప చారిత్రిక పరిశోధకుడు. అతనిని నిందించటం అసూయ నాపాదించుటం అనుచితం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1984లో నేను ఒకవిషయం పరిశోధిస్తున్నప్పుడు "ఆర్కైవ్సు"లో ఒక పురాపత్రం చూడటం తటస్థించింది. దాని తెలుగాసేతను ఆ పత్రం ప్రతిని క్రింద పొందుపరుస్తున్నాను. ఈ పత్రంవల్ల 1636 లో కూడ సర్కారీ కాగితాలలో భాగ్యనగరపు పేరున్నట్లు ధృవపడుతుంది. హైదరాబాదు పాతబస్తీలోని రైనుబజారునందు ఇటీవల వెలుగులోనికి వచ్చిన సమాధికి సర్ఫెఖాసునుండి దీపాలంకరణ మున్నగు నిత్య నైమిత్తిక వేడుకలు జరుగుతుండేవట. ఆ సమాధి భాగ్యమతిదని స్థానికుల విశ్వాసం. ఆ చుట్టుప్రక్కల భాగ్యమతి వంశీకులమని చెప్పుకొనువారిప్పటికిని నివసిస్తున్నారు. వారిలో కొందరిని, సులతాను మహమ్మదుఖులీ ఆ ప్రాంతంలోని తాటి ఈతచెట్ల పన్నునుండి మినహాయిస్తూ ఫర్మానా జారీచేశాడన్న బలమైన వాడుకగలదు. సర్ఫెఖాసు మరియు అబ్కారీ కాగితాలు శోధించవలసిన అవసర మెంతైనా ఉంది. ఇప్పటికి పల్లెపట్టులలో ప్రజలు భాగ్యమతి కథలు చెప్పుకుంటారు. ఆమె ప్రణయగాథలు పాడుకుంటారు.

భాగ్యనగరం

భాగ్యనగరం కొన్ని పల్లెలను కలుపుకొని ఏర్పడిన పట్టణం. ఆ పల్లెలలో ఒకటైన చంచలంలో దేవకామినులకన్న మిన్నయైన లావణ్యరాసి పుత్తడిబొమ్మ, సంగీతలక్ష్మి. నాట్యమయూరి అనదగు దేవదాసి భాగ్యమతి నివసించేది. రాకుమారుడు మహమ్మదుఖులీ ఆమె ప్రణయంలో చిక్కుకున్నాడు. ఆ పల్లెల సముదాయాన్ని కలిపి ఆతను తన ప్రేయసిపేర ఒక నగరం నిర్మించాడు. జనసాంద్రత వల్ల వాతావరణము కలుషితమైన గోలకొండ నివాసయోగ్యము కానందున తన రాజధానిని నూతన నగరానికి మార్చాడు. అంతకు ముందే ఆ రాకుమారుని తండ్రి సులతాను మహమ్మదిబ్రాహిం గోలకొండ నుండి మఛ్లీబందరుపోవు రాజమార్గముపై మూసీనదిని దాటుటకు నరువ "(నడువ)ను నిర్మించాడు. ఆ నరువ పునాదిరాయిమీద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"యాహఫీజు" అని చెక్కబడింది. సంఖ్యాశాస్త్రం ప్రకారము అది 1578 వ సంవత్సరమౌతుంది. నైజాం రాజుల కాలంలో మూసీనదిపై మరికొన్ని వంతెనలు నిర్మింపబడుటవలన ఈ నడువ "పురానాపుల్" అని పిలువపడుతూవుంది. నడువ అంటే నదిపై నిర్మించు వంతెన అని అర్థం. వడువ తెలుగు పదము.

సులతాను మహమ్మదిబ్రాహీం కాలం వరకు గోలకొండ పట్టణపు జనాభా బాగా పెరిగిపోయింది. అచ్చటి నీరు వాయువు వాతావరణాలు బాగా కలుషితాలు అయ్యాయి. అందువల్ల గోలకొండ పట్టణం రాజధానికి అయోగ్యంగ భావింపబడింది. మహమ్మదిబ్రాహీం కోటబైట క్రొత్త నగరాన్ని నిర్మించబూనాడు. అయితే భూగర్భ జలాలు తగినంతగ దొరకలేదు. కావున అచ్చట రాజధానిని నిర్మించే ప్రయత్నాన్ని సులతాను విరమించుకున్నాడు. గోలకొండ నుండి చంచలం సమీపముగ మచ్లీ బందరుపోవు బిడారాల, పాంథుల సంఖ్య బాగా పెరిగింది. వర్షాకాలంలో మూసానదిని దాటటం కష్టమయ్యేది. నదిని దాటటం చలికాలంలోనూ ఇబ్బందిగనే వుండేది. సంవత్సరం అంతా ప్రయాణం సుకరముచేయు నుద్దేశంతో, సులతాను మహమ్మదిబ్రాహీం నదిపై నడువను కట్టించాడు. పొంగిపొరలు మూసీనదిలో రాకుమారుడు తన గుర్రాన్ని ఉరికించి ప్రమాదం ఎదుర్కొంటూ ఆవలి తీరానగల చంచలంలోని తన ప్రేయసిని కలువబోయాడన్న కలువరపరుచు వార్త విన్నాడు సులతాను. మరల అట్టి ప్రమాదం రాకుండా రాకుమారుని చంచలం ప్రయాణాలను సురక్షితంజేయు నుద్దేశంతో సులతానీ నడువను నిర్మించాడన్న వాడుకకు చారిత్రికాధారాలు కన్పించవు. గోలకొండలోని వాతావరణం కలుషితమైనందున కలవారు, కులీనులు, అమీరులు మూసీనదికి తూర్పున నివాసాలు ఏర్పరుచుకోసాగారు. ఈ "నడువ" నిర్మించబడ్డాక అట్టి నివాస నిర్మాణాలు వేగం పుంజుకున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహమ్మదుఖులీ రాకుమారుడు 5-6-1580 లో సుల్తానుగ నభిషిక్తుడయ్యాడు. ఆమీద నూతన నగర నిర్మాణం పథకం ప్రకారం వేగంగ ముందుకు సాగింది. ఆతని ప్రధాని ఈరాను నగరాల సొంపులు, ప్రపంచంలోని అందమైన పట్టణాల సొగసులు అమర్చి ఈ క్రొత్త పట్టణాన్ని తీర్చిదిద్దు ప్రయత్నంలో సుల్తానున కెంతగానో సహాయపడ్డారు. ఏడూళ్ళను కలిపి ఈ కొత్త పట్టణాన్ని రూపొందించారు. వాటికలు, నందనానికి దీటగు తోటలు అందమైన బాటలు వసతులు ఏర్పాటు చేశారు. పదునాలుగువేల ఇండ్లు కట్టించి వివిధ వృత్తుల వారికి యిచ్చారు. చారుమినారు, జామెమజ్జిదు, బాదుషాహీ అషూర్ఖాన జూలుఖాన (లంగరుహౌజు) దారుషిఫా చార్కమానులు ఏడెనిమది అంతస్థుల అతిలోకసుందరములైన రాజనగరాలు నిర్మించబడ్డాయి. సత్రాలు స్నానాల స్థావరాలు కల్పించబడ్డాయి. ఈ పట్టణానికి భాగ్యమతి నివాసమైన చంచలం కేంద్రం. ఆ సమీపాననే విశ్వవిఖ్యాత చార్మినారు, ఆ సమీపానన్న నాలుగు తోరణాలమధ్యగల సువిశాల మైదానంలో సుల్తాను అంగరక్షక సైన్యపు శిబిరముండేది. పడమటితోరణం షెరుఅలీ కమాను, రాచనగరికి ప్రవేశద్వారముగ నుండేది. నఖారనౌబతుషహనాయిలు తూర్పుతోరణంమీద ప్రతి ఝామున భోరుకొల్పుచుండేవి. ఆ నూతన నగరానికి సులతాను ప్రేయసి పేర భాగ్యనగరమని నామకరణం చేయబడింది.

ఎవ్వరూ వాహనారూఢులైకాని పల్లకిలో కూర్చొనిగాని రాజానుమతిలేనిదే రాచనగరిలోనికి ప్రవేశించ వీలుగాదు. భాగ్యమతి వేయి మంది అశ్వసైనికులు పరిచారకులు రాజలాంఛనాలు ముందు వెనుకల నడువ, రాజాంతఃపురానికి వస్తూపోతూ వుండేది. 1580 ప్రాంతంలో ఆమెను సుల్తానుఖులీ పెండ్లి చేసుకున్నాడు. 1603 లో ఆ దంపతుల కొక ఆడపిల్ల జన్మించింది. ఆమెకు హయాతు బఖ్షిబేగం అని నామకరణం చేయబడింది. అదృష్టజాతకురాలైన అమె ఖుతుబుషాహీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజులలో వరుసగ ఒకరికి కూతురు మరొక మకుటాధిపతికి పట్టపురాణి, మూడవ బాదుషాకు తల్లి. ఆమె 1612 నుండి 1667 వరకు ప్రతిభా వంతంగ దేశాన్ని పరిపాలించింది. మతగురువుల వొత్తిడివల్ల భాగ్య మతికి సులతాను 1595-96 ప్రాంతంలో ఇస్లాంమతం ఇప్పించాడు. హైదర్మహెలు అన్న బిరుదిచ్చాడు. తన అంతఃపురాలలో నొకదాని ఒక అంతస్థుకు హైదర్మహెలు అన్న పేరుపెట్టాడు. హైదర్మహెలు అందులో ప్రవేశించింది. భాగ్యనగరానికి హైదరాబాదు అని పేరుంచ బడింది. అయితే భాగ్యనగరమన్న పేరు నాడు నేడూ కూడా సమసి పోలేదు.

ఆ నగరంలో 1589-90 లో చార్మినారు నిర్మించబడింది. 1595 లో బాదుషాహీ ఆషూర్ఖాన 1596 లో దారుషిఫా, 1597 లో జామెమష్జిదు, 1605 లో సైదాబాదు మష్జిదు 1608 లో లింగంపల్లి ఉద్యానవనం, 1609, 1610 లలో నౌబతుపహాడు మరియు కొహితూర్ (ఫలక్‌నామా) పై రాచవిశ్రాంతి మందిరాలు నిర్మింపబడ్డాయి.

భాగ్యనగరపు అందచందాలను వసతులను విన్నాణాలను రాజాంతః పురపుడాబు దర్పాలను బాటల పొందికలను ఉద్యానవనాల ఇంపుసొంపులను ప్రజల జీవితరీతులను పాలనా పద్ధతులను తెలుపు వివరాలెన్నో గ్రంథస్థాలయ్యాయి. వానిని యదాతథంగగాని క్లుప్తీక రించిగాని ఇందు పొందుపరుచ వీలుగాదు. ఖుతుబుషాహీ రాజ్యం పరాధీనమగుటకు దాదాపు ముప్పది సంవత్సరాలుముందు ఇచ్చటికి రెండుసార్లు వచ్చి ప్రతి విషయాన్ని పరిశీలించి ఖచ్చితమైన సమాధార మందించాడు థీవోనో. ఆతని వ్రాతలు విశ్వసనీయాలని చారిత్ర కులు అంగీకరిస్తారు. అతను గోలకొండకు రాజధాని బాగ్నగర్ BAGNAGAR అనియును, దానిని పరిషియనులు అయిదరాబాడు అంటారు అనియును వ్రాశాడు. దీని లాటిట్యూడు 17-10లు. ఇది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక ఎత్తైన మెట్ట ప్రదేశంలో ఉంది. నాలుగు క్రోసుల దూరంలో గుట్టల బారొకటి దీనిని చుట్టుకొని వుంది. దీని వాతావరణం శుభ్రం మరియు ఆరోగ్యప్రదం అని తెలిపాడు. ఆతను - "మేము మొదట సమీపించిన దీని వాడ, మట్టిగోడలు గడ్డికప్పులు ఎత్తు తక్కువగల ఇండ్లు కలిగియున్నది. అవి మామూలు గుడిసెలు. మేము ఈ వాడ లోని ఒకవైపు నుంచి రెండవకొనదాకా పోయాము. ఇది చాల పొడగైన పల్లె. దాని చివరన వంతెన వుంది. అచట కొత్వాలు మనుషులు, ఆగంతకుల సామానులను క్షుణ్ణంగ శోధిస్తారు. అయితే సులతాను స్నేహితుడైన అఫ్‌నజరు అనువాడు మాబిడారపు సర్దారు నెఱుగును. అఫ్‌నజరిచ్చిన ఉత్తరం మాబిడారపు నాయకుడు చూపగ, మావస్తు సంచయాన్ని శోధించకుండానే మమ్ములను పట్టణంలోకి ప్రవేశింప అనుమతించాడు కొత్వాలు. మేము వారధిదాటాము. దాని వెడల్పు రమారమి 20 అడుగులు. స్నిగ్ధమైన పెద్ద సలుపరాళ్ళు దానిమీద చక్కగ పరుచబడియున్నవి. దాని క్రింద నది పిల్లకాలువవలె పారుచున్నది. వానకాలంలో ఇది పారిస్‌నగరం మధ్యలో ప్రవహించు సీనునదివలె వెడల్పుగ పారుతుంది. నదిదాటి మేము నగర ద్వారం సమీపించాము. అది అంత దృఢమైనదిగాదు. నగరంలో ప్రవేశించిన మేము, రెండువైపుల బారులుదీరి ఎత్తు తక్కువ ఇండ్లు గల వీధిగుండా ఒక పావుగంట ప్రయాణించాము. దారివెంట గల ఇండ్ల ముందు సొంపులీను ఉద్యానవనాలు సురభిళపరిమిళాలు ఉదారంగ పంచు పూలవాటికలు ఉన్నవి.

"మేము నియామతుఖాను సరాయె (సత్రము)లో వసతి ఏర్పరుచుకున్నాము. దీని ప్రవేశద్వారం వీధివైపే వుంది. గది వొకంటికి నెలకు రూపాయి చొప్పున అద్దె చెల్లించి రెండుగదులు తీసుకున్నాను. ఈ నగరం శిలువవలె పొడుపు ఎక్కువ, వెడల్పు తక్కువ. వంతెన నుండి చార్మినారు వరకు ఈబాట వంకరలు లేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చక్కగ వుంది. చారుమినారు దాటినపిదప దీని తీరువేరు. చారుమినారు దాటిన పిదప ఎడమకు తిరిగితే ఒక సువిశాలమైన మైదానంలో ప్రవేశిస్తాము. అచ్చటనుండి నగర ద్వారానికి పోవటానికి మరొకబాట ఉంది. నేను ఈ పట్టణపు పొడవును కొలిచాను. భాగ్నగరం పొడవు 5650 అడుగులు. వంతెన నుండి కమానుల వరకు వెడల్పు 2450 అడుగులు. అచ్చటినుండి మైదానం ద్వారా మచ్లీపట్నంబోవు గేటుకు 3200 అడుగులు. ఆ ద్వారము దాటిన తరువాత గల వీధిపొడవు 1100 అడుగులు.

భాగ్యనగరంలో పెద్దమైదానాలు సుందరసువిశాల ఉద్యానవాటికలు చాల ఉన్నాయి. వానిలో రాజాంతఃపురము ముందున్న మైదానం చాల పెద్దది. దానిలో తూర్పుపడమరగ రెండు పెద్దభవనాలున్నవి. వానిలో లోతైన నేళమాళిగలు గలవు. ఆసౌధాల కప్పులు చెక్కలచె నిర్మింపబడ్డాయి. వీని ఎత్తు రమారమి 25 అడుగులు. ఇవి కర్ర స్తంబాలమీద నిలచియున్నవి. కప్పులు చదనముగ నున్నవి. కమానులమీద రాతి బాలిస్టరులు గలవు. వాననీరు జారిపోవుటకు వాని కొనలకు గొట్టములు అమర్చబడియున్నవి. ఈ భవనాలు (దీవానులు) కోత్వాలు కార్యాలయాలుగ వాడబడుచున్నాయి. వాని క్రిందనున్న నేలమాళిగలను చెలసాలలుగ ఉపయోగిస్తున్నారు. వీనిలో నీటిహౌజులున్నవి. రాచసౌధోపరి భాగాలకు కూడ బాలిసరులున్నవి. వానిలో ఒక ప్రత్యేక విభాగముంది. ప్రతిరోజూ అనేకమారులచ్చట వాయిద్యాలు మ్రోగింపబడుతాయి. ఈ ప్రదేశము మధ్యలో రాజసౌధము ముందు మూడడుగుల మందము రమారమి ముప్పది అడుగుల ఎత్తుగల బలమైనగోడ వుంది. ఆ యావరణలో రాజు మనోరంజనకు ఏనుగుల పోరాటం ఏర్పాటుచేస్తారు.

రాజాంతఃపురాలు

వీని పొడవు 380 అడుగులు వానిని కొంత ముందుకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొడిగించి చారుమినారుకు కలిపారు. అచ్చటొక సువిశాలమైన సౌధము వద్ద ఆ ప్రాకారం ఆగిపోతుంది. మంచిమెరుగు వచ్చునట్లు, నునుపు చేయబడిన రాళ్ళతో రాచనగరాలు నిర్మించారు. అవి గోడలలోని స్తంభాలమీద నిర్మింపబడ్డాయి. వానికి చుట్టూ బహుచక్కని వరండాలున్నవి. ఎత్తైన సౌధాలకు కూడ నీరు ధారళముగ అందు ఏర్పాట్లున్నవి. సులతాను అనుమతిలేనిదే వాహనాలమీద ఎవ్వరూ రాచనగరిలో ప్రవేశించ వీలులేదు.

"ఈ నగరంలో చతుష్కోణాకారం గల మరొక సువిశాలమైన మైదానం వుంది. ఇచ్చట ధనవంతులగు నాగరికులు, అమీరులు పెద్ద అధికారులు భవనాలు కట్టుకుని నివసిస్తున్నారు. ఈ పట్టణంలోని సత్రాలు (సరాయెలు) పరిశుభ్రమైనవి, చాల అందమైనవి, అన్ని వసతులు కలిగియున్నవి. నియామతుల్లా సరాయె రాజాంతఃపురానికి ఎదురుగనున్న అతిసుందర నందనాన్ని ఆనుకొనియున్న రాచబాటపైనున్నది. ఇది చాల విశాలమైన ఉద్యానవనం. దీనిలో ఫలములు నీడనిచ్చు అనేక జాతుల చెట్లు, సువాననలు వెదజల్లు వివిధ రంగుల పూలమొక్కలు, విస్తారంగ పెంచబడుచున్నవి. దీనిలో ఒక పెద్ద నీటి కుద్యమున్నది. అచ్చట ముసల్మానులు నమాజు చేయుచుందురు. ఈ నగరంలో అందమైన తోటలు చాలచాల ఎక్కువ.

నాలుగు సమముఖాలుగల చార్మినారు ప్రతిముఖము 55 అడుగుల వెడల్పు 35 అడుగులు ఎత్తు కలిగియున్నది. నాలుగవైపుల తెరుచుకున్న అందమైన కమానులున్నవి. వానిమీద పదికోణాలుగల్గి 55 అడుగుల ఎత్తుగల నాలుగుమీనారులున్నవి. ప్రతి మీనారులో నాలుగు గేలరీలున్నవి. క్రింది నుంచి ఇది డోముగ కన్పిస్తుంది. డోము క్రింద సువిశాలమైన దీవానుంది. అది భూమిమట్టానికి 8 అడుగుల ఎత్తున వుంది. అందమైన చార్మినారుచుట్టూ, కట్టతో కట్టబడి గడ్డిచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కప్పబడిన పండ్ల దుకాణాలు నెలకొని చార్మినారు అందాన్ని ఆరగిస్తున్నాయి.

భాగ్నరం ప్రజలు

ఈ పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు చాల వున్నాయి. వానిలో ముఖ్యమైనది కోత్వాలు కార్యాలయం. కోత్వాలు నేఱ నిరోధకుడు. శాంతిభద్రతలను కాపాడు అధికారి. ఆతనా నగరానికి అత్యున్నత న్యాయనిర్ణేత. పౌర, నేఱచట్టాలను అమలుపరుచు అధికారి. రాజుగారు నిర్మించిన భవనాలను ఆతనే అద్దెకిస్తాడు. అతను నగర పాలకుడు. ఈ నగరంలో లక్ష్మి ప్రసన్నులగు వణిక్ప్రభువులు, కోటికి పడగలెత్తు బేహారులు, అప్పిచ్చువారు, సొమ్ములు చేయువారు, ఆభరణాలమ్ము వారు చాలమంది నివసిస్తారు. నిపుణులూ నిష్ణాతులూనైన కళాకారులు పారిశ్రామికులు శ్రామికులు పెద్దసంఖ్యలో నున్నారు. ప్రమత్తమైన సైన్యం కలిగిన ఈ సులతాను, ముందొకసారి తృటిలో గండం నుంచి తప్పించుకున్నాడు. అట్టి ప్రమాదం పునరావృత్తం కారాదన్న సంకల్పంతో తుర్కీ అరబీ ఫారసీ మరియు మొఘలు అశ్వికులతో సమాయత్తపరుచబడిన నలుబదివేల ప్రబలమైన అశ్విక దళం ఈ నగరంలో యుద్ధప్రాతిపదికపై సర్వదా సిద్ధంగ వుంటుంది. ఆసియా అయిరోపాలలోని పలుదేశాల నుండి వర్తకం నిమిత్తం వచ్చిన వారి సంఖ్య పెద్దదే. ప్రజాస్నాన వాటికలు చాల ఉపయోగములో నున్నవి. స్త్రీలకు గౌరవస్వేచ్ఛ లున్నాయి. వేశ్యవాటికలకు కొరత లేదు. ఇచ్చట బంగారు పెగోడా (వరహ) రూపాయి అర్థరూపాయి పైసలూ చెలామణిలో నున్నవి. పాతపెగోడ ఎనిమిది ఫ్రెంచి లివర్సు (బాయి) కు సమానం. గోలకొండ రాజ్యం వజ్రగర్భ.

నేటి క్రొత్త వంతెననుండి పాత వోల్యాది వరకు మూసీనది ఉత్తర తీరాన ఒక సరళరేఖను గీయాలి. క్రొత్త వంతెన తూర్పు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తీరాన ఉత్తరంగ కొంతజరిగి, ప్రభుత్వ ప్రసూతిశాల, మెహెంది, హైకోర్టు సిటీ కాలేజి పేట్లా బురుజును కలుపుకొని, మరొక సరళ రేఖను గీయాలి. వాని మధ్య విశాలమైన సమతల మైదానం ఏర్పడు తుంది. దానిలో ప్రభుత్వ కర్మాగారాలు, కార్యాలయాలు, రక్షక దళాల నివేశాలు పరిచారిక పరిచారకులు నివసించు భవనాలు, ఏడెన్మి దంతస్థుల రాజాంతః పురాలు, సౌధాలు నిర్మించబడ్డాయి. రాచనగ రుల పేరులు : 1. దాదు మహెలు, 2. సాజన్ మహెలు, 3. లాల్ మహెలు, 4. చందనమెహెలు, 5. హైదర్ మెహెలు, 6. దరియా మహెలు, 7. ఖుదాదాదు మహెలు. తన కూతురు హయాతులుబ్షి బేగం వివాహం అయిన పిదప, 1610 లో సుల్తాను మహమ్మదు ఖులీ ఖుదాదు మహెలును నిర్మించి అందులో కూతురినీ అల్లుడిని ప్రవేశపెట్టించాడు.

నాలుగు తోరణాలలో పడ్మటి దానిపేరు షేరు అలీకమాను. అది రాచనగరికి ప్రవేశద్వారం. రాచనగరును, అందలి అంతే వాసులనూ దృష్టిదోసము. దుష్ట గ్రహవీక్షణము నుండి రక్షించుటకు, పెష్వా మీరుమహమ్మదుమోమిన్ ఆ తోరణం వెనుక అందమైన ఓ నల్లని రాతిస్తంభం పాతించాడు. దానిమీద ఖురాను సూక్తులు, మంత్రాలు చెక్కించాడు. దానికి తాయెత్తులు గట్టించాడు. దుష్టశక్తు లను తొలగించు సామర్థ్యంకల షెరు అలీకమాను క్రమముగ సెహిరె బాతులు కమాను మరియు మిట్టీ కా షేరుకమాను అను పేరులు సంత రించుకుంది. ఆ స్తంభం వెనుక రాచనగరు ఎత్తైన సింహద్వార ముంది. అంబారీ ఏనుగులుకూడ దానిలో నుండి సునాయాసముగ రాచనగరులోనికి ప్రవేశించగలవు.

సింహద్వారపు చౌకట్లుమంచి గంధపు మరియు మేలిమి బంగా రపు మందమైన పలకలచే నిర్మింపబడ్డాయి. వజ్ర వైడూర్యాది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవరత్నాలు మరియు ఆణిముత్యాలచే అందమగు వివిధాకారములుగ కుట్టబడిన, అమూల్యమగు పసుపురంగు పట్టు అవనిక ఆ ప్రవేశద్వారం మీద వేలాడుతూవుంటుంది.

చారుకమాను మధ్యగల గుల్జారు హౌజును ఆ రోజులలో చారు సూకా (చారుముఖి) హవుజ్ అనేవారు. కళాహృదయుడైన రాజు ఆ మైదానంచుట్టూ తాటి, కొబ్బరి, లవంగి, ఇలాచి, ఖర్జూర మున్నగు అందమైన ఎత్తగు చెట్లు నాటించాడు. అవి పెరిగి ఆ మైదానానికి ఎంతో సోయగం కల్పించాయి. ఆ మైదానంలో అంగరక్షకులు అంతః పుర రక్షణలు దాదాపు వేయిమంది అప్రమత్తంగా కాపలా కాస్తూ వుంటారు.

—(౦)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10. భాగ్యమతి సమాధి

1016 వ హి(జికి ఇంచుమించు సమానమైన 1609 - 10 లో భాగ్యమతి చనిపోయింది. సుల్తాను మహమ్మదు ఖులీ ఆమె జీవితం లోనే ఆమెకూ తనకూ సమాధుల నిర్మాణం (పారంభించాడు. భాగ్య మతి చనిపోవుటకు ముందే ఆమె సమాధి నిర్మాణం పూర్తి అయింది. అది యార్జమీదుఖులీ మరియు సులతాను మహమ్మదిబ్రాహీంల సమా ధుల నడుమ, మహమ్మదుఖులీఖుతుబుషా సమాధికి మరింత సమీ పంగ నున్నది. నేటికిని ఇది మంచి స్థితిలోనే వుంది. దానిలో ఆయమ ఆల్లుడైన సులతాను మహమ్మదుఖుతుబుషా కూతురు కుల్సూం బేగం ఖననం చేయబడింది. ఈ కుల్సూంబేగం హయతుబుఖ్షబేగం కుమార్తె గాదు, ఆమె సపత్ని కూతురని ఒక వాదుంది. హయాతుబుఖ్షబేగం నకును, ఆమె సవితికినికూడ కుల్సూంబేగం అను కూతురు లున్నా రనియు, ఈ సమాధిలో ఖననం చేయబడిన కుల్సూంబేగం హయతు బఖ్ష సపత్నికూతురని మరొక వాడుకవుంది. నిజమేది అయినా కుల్సూంబేగం భాగ్యమతి కూతురు కూతుకో లేక కూతురి సవతికూతురో అవుతుంది. ఎటుజూనినా ఆ కుల్సూంబేగం భాగ్యమతికి మనమరాలె అవుతుంది. ఇప్పుడీ సమాధిని కుల్సూబేగం సమాధి అంటారు. దీనిలో మూడు సమాధులున్నవి. దేనిమీదనూ శిలా ఫలకం లేదు. అందువల్ల ఏ సమాధి ఎవరిదో చెప్పటం కష్టం. భాగ్యమతి శిలాఫలకం సమాధిపై నుండి తొలగించి లంగరుపైజులో భద్రపరుచబడిందంటారు డాక్టరు జోరుగారు కాని (ప్రస్తుతం దాని ఆచూకీ దొరకటం లేదు.

ఆంధ్రప్రదేశ్ (ప్రభుత్వంలో దేశీయాంగ మున్నగు శాఖల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంత్రి పదవులను నిర్వహించిన నవాబు మీరు అహమదు అలీఖాను గారు, హైదరాబాదులోని మౌలాకచల్లా ఖబరిస్థాన్ సమీపంలో భాగ్మతి సమాధి కలదన్నారు. ఆ సమాధివద్ద పశులకాపరులు పండ్లు అమ్ముకొనువారు దాని సమీపంలో నివశించు హిందూ ముస్లిములు ఆ సమాధి భాగ్మతిదేననియును, కొంతకాలం క్రితం వరకూ సర్వెఖాను వైపున సందలు నడుపబడదెదనియును, దీపాలంకరణ చేయబడేదని యును నిస్సంకోచంగా తనకు తెలిపారట. అందువల్ల ఆ సమాధి భాగ్యమతి సమాధియని తాను నమ్ముచున్నామని నవాబుగారు ఉటం కించారు. భాగ్మతి చంచలం నివాసి. అచ్చటి పంట పొలాలు, మీరె ఆలం చెఱువు, రెవిన్యూ రికార్డులో చంచలం గ్రామంలోనివిగనే నేడునూ నమోదు చేయబడుచున్నది. అంత గొప్పరాజును వివాహ మాడి హైదర్మహెలు అన్న బిరుదము దాల్చి, వైభవోపేతమైన జీవితం గడిపిన భాగ్యమతి తన గ్రామంతో తెగదెంపులు చేసుకొన లేదు. అందువల్లనే ఆమె రాజుల స్మశానవాటికలోగాక తన జన్మ స్థానంలోని ఒక మొగలితోటలో ఖననం అయింది. ఆ ప్రదేశమిప్పుడు హైదరాబాదు పాతబస్తీలో కేవడాబను అని ప్రసిద్ధము. ఇప్పుడచ్చట మొగలి పూదోటలేదు. పేరు మాత్రం ఉంది. ఈ సమాధిమీదనూ శిలాఫలకం లేదు.

ఖుతుబుషాహినగర అభివృద్ధి శాఖవారు దీనిని బాగుజేయిం చారు. దాని ఛాయాచిత్తురువును పరిశీలనగచూస్తే, కొన్ని మౌలిక విష యాలు జాగ్రత్తగ విశ్లేషణం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడుతుంది. కుల్సూంబేగం సమాధిచిత్తరువును, భాగ్యమతిదిగ ప్రస్తుతం వెలుగు లోనికి వచ్చిన సమాధి చిత్తరువును పరిశీలిస్తే, ఖుతుబుషాహిల గుంబ దలకు మౌలికంగావుండే కొన్ని లక్షణాలు, భాగ్యమతి సమాధిగ ఇటీవల వెలుగులోనికి వచ్చినదానికి లేవు. ఖుతుబుషాహీల గుంబదులు సువిశాలమైన చతుష్కోణాకారాల ఎత్తైన వేదికలమీద నిర్మించ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బడ్డాయి. నేలమాళిగలో సమాధులుంటాయి. సమాధులపైనగల గుంబదులచుట్టూ ఒకటి రెండు వరసలో విన్నాణమైన స్టకోపని వుంటుంది. గుంబదులకు నాలుగువైపులా చిన్న మీనారులుంటవి. ఈ లక్షణాలన్నీ సుల్తాను మహమ్మదు ఖులీఖుతుబుషా గుంబదులో ప్రస్ఫుటంగానున్నవి. తన ప్రేయసికై నిర్మించిన సమాధినికూడ ఈ రీతిననే నిర్మించి యుంటాడని భావించుటలో తప్పులేదు. ప్రస్తుతం కుల్సూం బేగం సమాధియని చెప్పబడే సమాధిలో ఈ పోలికలన్నీ యున్నవి.

క్రొత్తగ వెలుగులోనికి వచ్చిన సమాధిలో ఈ పోలికలు ప్రస్ఫుటంగ గానిపించవు. దానిమీద శిలాఫలకం లేదు. ఒకవేళ నున్నట్లైతే ఎప్పుడు పోయిందో తెలియదు. తనకై తనభర్త నిర్మించిన సమాధిని గాదని భాగ్మతి తన సమాధిని చంచలంలోని మొగిలి పూతోటలో నిర్మించుకున్నదని చెప్పటం సమంజసంగాదు. ఆయమ అట్లు తన సమాధిని వేరుగ, భర్త జీవితకాలంలో నిర్మించుకున్నదని చెప్ప ఆధారాలు లేవు.

అయితే సర్ఫెఖాసువారు ఈ సమాధికి ఉర్సులు సందలులు దీపమాలికలు ఏర్పాటు చేశారన్న బలమైనవాడుక ఉంది. అది ప్రజల విశ్వాసము. దానిని తేలికగ తీసివేయటం సరికాదు. సర్ఫెఖాసు రికార్డ్సును పరిశోధించి వారీ వేడుకలను ఎందుకు ఎప్పటినుండి నడిపారో, అనంతరం ఎందుకు ఎప్పుడు ఆపుజేశారో తెలుసుకొనవలసిన అవసరముంది. నగర నిర్మాతనుకాదని ఆతని ప్రేయసి సమాధివద్ద వేడుకలు జరుపు అవసరం సర్ఫెఖాసున కెందుకు కలిగిందో శోధించవలెను. పై విషయాలన్నీ ఖచ్చితంగా తేలెదనుక ఇటీవల వెలుగులోనికి వచ్చిన సమాధిని భాగ్యమతి సమాధియని నిర్ధరించుటం సమంజసంగాదు.

—(౦)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11. క్లుప్తీకృత అనుబంధాలు

1. మున్నుడి

శ్రీ ఆబిదు అలీఖాను - సియాసతు ఉర్దూ దినపత్రిక సంపాదకులు

1990 లో లండను నగరమందు హైదరాబాదీయులందరూ వైభవంగ హైదరాబాదు దినోత్సవం జరుపుకున్నారు. ఇంగ్లాండులోని అన్నిప్రాంతాల నుండి దాదాపు నాలుగువందలమంది హైదరాబాదీయులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. పలువు రుపన్యసించారు. కొందరు వక్తలు భాగ్యమతి కల్పితవ్యక్తి అని ఉపన్యసించారు. భాగ్మతి లేకున్న భాగ్యనగరం లేదనియును, భాగ్మతి లేకున్న హైదర్మహెలు హైదరాబాదులకు ఆస్కారం లేదనియును వివరిస్తూ నేను ఉపన్యసించాను. హైదరాబాదు పర్థందేబునియాదుకు జీవనాడి భాగ్యమతి. ఆమె ప్రేమ, త్యాగము సంస్కృతులకు ప్రత్యేక సజీవోదాహరణం అని చెప్పాను. నేను చెప్పిన విషయాలు సర్వత్రా ఆమోదించబడ్డాయి. భాగ్యమతి మిథ్యయన్న వారు ఏకాకులయ్యారు.

పోయిన సంవత్సరం భాగ్యనగర నిర్మాణపు చతుశ్శతాబ్ది ఉత్సవాల సందర్భములో అనేక సభలు సమావేశాలు జరిగాయి. ఆ కాలములోనే భాగ్మతి జీర్ణసమాధి బైటపడింది. ఖులీఖుతుబుషా నగరాభివృద్ధి సంస్థవారు దానిని నా అభ్యర్థనపై నుద్ధరించారు. భాగ్యమతిని గురించి శోధించి సత్యం బైటపెట్టవలెనన్న సంకల్పం నాలో బలంగ వేరూనింది. శ్రీ నరేంద్ర లూథరు రచించిన "హైదరాభాధు"లో భాగ్యమతికి సంబంధించిన ప్రకరణను చదివాను. విస్తార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాచార సామగ్రిని సంతరించుకున్న శ్రీ నరేంద్రలూథర్ పుస్తకం చరిత్ర పాఠకులకు పరిశోధకులకు అమూల్యమైనది. ఆయన పేరు హైదరాబాదు చరిత్ర పరిశోధకులలో గౌరవస్థానం సంపాదించు కుంది. సనదులు పురాపత్రాల సహాయమువల్ల కూడ వారు భాగ్మతి అస్థిత్వాన్ని ఋజుపుపరచటం మరింత ముదావహం.

భాగ్యమతి మిథ్యయని చేసిన శ్రీ హరూన్‌ఖాన్ షెర్వాని వాదాన్ని, డాక్టరు సయ్యదు మొహియద్దీను ఖాదిరీజోరు చారిత్రికాధారా లతో పూర్వపక్షం జేశారు. "కుల్లియాతు" నుండియును భాగ్మతి అస్తి త్వాన్ని వారు స్థిరపరిచారు.

శ్రీ భూపాలరావు పురావస్తుశాఖ డిప్యూటీ డైరెక్టరుగ పనిచేసి రిటైరు అయ్యారు. గోలకొండను, ముఖ్యముగ ఖుతుబుషాహీల కాల మునుగురించి పరిశోధించుటలో వారు తమ జీవితం పండించుకున్నారు. గోలకొండలోని ప్రతి అంగుళము వారికి సుపరిచితము. మాదన్నను గురించి వారు వ్రాసిన ఆంగ్లపుస్తకంలోని భాగ్మతి ప్రకరణ నాకుపకరించింది. వారు పారశీ ఉర్దూ ఆంధ్రాంగ్లభాషలలో ప్రవేశమున్న వారు. మరాఠీ, కన్నడ భాషలతో పరిచయము గలవారు. ఆ భాషలలో దొరుకు సమాచారముతో వారు భాగ్మతి అస్తిత్వాన్ని నిరూపించారు.

నవాబు శ్రీ మీరు అహమ్మదు అలీఖాను భాగ్మతి సమాధిని గురించిన నూతన విషయా లెన్నింటినో వెలుగులోనికి దెచ్చారు.

సర్వశ్రీలు డాక్టరు జోరు నరేంద్రలూథర్ భూపాలరావు మరియు నవాబు మీరు అహమ్మదలీఖాన్‌ల వ్యాసాలు భాగ్మతి అస్తి త్వాన్ని గురించిన అమూల్యమైన పరిశోధన సమాచారమందించాయి. భాగ్మతిలేకున్న భాగ్యనగర చతుశ్శతాబ్ది ఉత్సవాలకు అర్థంలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్మతిని గురించిన చిత్తరువుల వ్యాసాల సనదుల అధికార సమాచార భండాగారం సేకరించబడిందని సగర్వంగ చెప్పుచున్నాను. హైదరాబాదు నగర చరిత్రకు హైదరాబాదు సభ్యతా సంస్కృతులు జీవనాడి, గంగాజమ్నీ సౌభాతృత్వానికి పునాది రాయియైన భాగ్యమతి చిత్తరువులు సనదులు మున్నగునవి సాలారుజంగు మ్యూజియం మరియు ఆర్కైవ్సులో లభించాయి.

భాగ్యమతి సమాధికి సంబంధించిన వేడుకలను సర్వెఖాన్ జరిపించేదని వయోవృద్ధులు వలన తెలిసింది. సర్వెఖాన్ మతశాఖలో, సంబంధిత కవిలెను గురించిన పరిశోధన మొదలైంది. ఆ కవిలె దొరుకుతుందని అనుకుంటున్నాను. దానివల్ల భాగ్యమతి అస్తిత్వం మరింత బలపడగలదని నమ్ముచున్నాను.

భాగ్యమతి సమాధిమీద ఒక శిలాఫలకముండేదట. దానిలో ఆమె జనన మరణాది వివరాలు గలవట. దానిని ఎవ్వరో తీశారు. వారు దానిని కృపయా తిరిగి ఇచ్చివేయవలెనని గోరుచున్నాను. అది మరల సమాధికి కూర్చబడుతుంది.

భాగ్మతిపై ఒక విపుల గ్రంధం ప్రకటించబడకున్న, హైదరాబాద్‌నగర చతుశ్శతాబ్ది ఉత్సవాలు సుసంపన్నములైనవని చెప్పవీలుగాదు. అందువల్ల సియాసత ఉర్దూ దినపత్రిక యాజమాన్యము, భాగ్మతి"ని ముందుగ ఉర్దూ భాషలో ప్రకటిస్తున్నది. దీనిని సియాసతు పత్రిక తన నలుబదిమూడవ వార్షిక వేడుకల సందర్భముగ ఒక పరిశోధన పత్రముగ ప్రజల కందిస్తున్నది. హైదరాబాదీయులు హైదరాబాదును ప్రేమించువారు, ఈ పుస్తకాన్ని స్వీకరిస్తారని ప్రోత్సహిస్తారని ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. భాగ్మతి - భాగ్నగరం

డా॥ సయ్యదు మొహియొద్దీన్ ఖాదరీ జోరు

డాక్టరు సయ్యదు మొహియొద్దీన్‌ఖాదరి జోరు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూ ప్రొఫెసరుగ ఉద్యోగం చేశారు. ఖుతుబు షాహి రాజులను గురించి, ముఖ్యముగ సుల్తాను మహమ్మదుఖులీ ఖుతుబుషా మరియు అతని ప్రేయసి భాగ్యమతిని గురించియును అతని కుల్లియాతును గురించియును చాలలోతుగ పరిశోధించారు. "ఇదారే అదబియాతు"ను స్థాపించి ఉర్దూభాషకు, ఖుతుబుషాహిల చరిత్రకు దక్కను సంస్కృతికి ఎంతో సేవజేశారు. వారు మొదలు పెట్టిన "యూమెఖుతుబుషాహి" వేడుకలు దినదిన ప్రవర్ధమానాలై దక్కను సంస్కృతికిని ఎనలేని సేవజేస్తున్నవి. (గ్రంథకర్త)

ప్రొఫెసరు హరూన్‌ఖాన్‌షెర్వాని భాగ్యమతి మిథ్యయని ఒక కరపత్రం ప్రకటించారు. వారు చరిత్రలను, చరిత్ర పరిశోధన లలో తలలు పండించుకున్న వ్యక్తులను సంప్రదించినట్లు లేదు. వారి వ్రాతలకు ఆధారం పిరిష్తా వ్రాసిన గుల్షనే ఇబ్రాహిమి. వారి దృష్టిలో అతని వ్రాతలు విశ్వసనీయాలుకావు. ఫారసీభాషలో అపార పండి తులు ముల్లా అబుల్‌ఫైజి, అబుల్ఫజలు మరియు నిజామొద్దీను బఖ్షీలు భాగ్యనగరం మరియు భాగ్యమతి అస్తిత్వాలను గురించి వ్రాశారు. వారు ముగ్గురూ అక్బరు చక్రవర్తి దర్బారీయులు. అధికారికంగ పెద్దకాలం దక్కనులో గడిపారు. అయినా వారెప్పుడు హైద్రాబాదు రాలేదన్న కారణాన షెర్వానిగారు వారి వ్రాతలు త్రోసిపుచ్చారు.

భాగ్యమతి భాగ్యనగరుల పేరులు దక్కనులో 1611 తరు వాత వ్రాయబడిన చరిత్రలో కన్పించవు. ఈ సమకాలీన లిఖిత చరిత్ర సమాచారం మాత్రమే విశ్వసనీయమని శ్రీ షెర్వానిగారి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మతము. ఈ చరిత్రలలో మొదటిది తారీఖె మహమ్మదు ఖుతుబుషాహి. సులతాను మహమ్మదు ఖుతుబుషా ఆదేశముపై 1616 లో మహమ్మదు బిన్ అబ్దుల్లా (తురాబు) చే వ్రాయబడింది. ఆ సులతానుకు తన మహారాణి, భాగ్యమతి కూతురని చెప్పుకోవటం అయిష్టం. ఫైజీ మరియు ఫిరిష్తా మున్నగు చారిత్రకులు భాగ్యమతిని "షాహిషా కొహినా" అని సంబోధించటం ఆయనకు జుగుప్సాకరంగ దోచింది. అందువల్ల భాగ్యమతి పేరు ప్రయత్న పూర్వకంగ చరిత్రల నుండి చెఱిపివేయబడింది. దక్కనులోని సులతానులకు, ఖుతుబుషాహీలతో ఇచ్చిపుచ్చుకొనే చిక్కని చక్కని సంబంధాలుండేవి. వారి రాజకీయ ప్రయోజనాలెట్టివైనా, వంశగౌరవ ప్రతిష్ఠలకు సంబంధించిన విషయాలలో, వారు ఖుతుబుషాహీలను గౌరవించేవారు. అందుచే ఆ కాలములో బీజాపూర్ మరియు అహమదు నగర రాజ్యాలలో వ్రాయబడిన చరిత్రలందు భాగ్యమతి పేరు లుప్తము చేయబడింది. సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషా అంత్యకాలములో భాగ్యమతి మరణానంతరం 1610 దరిదాపుల వ్రాయ బడిన "ఖుతుబు మిష్తరి" అనబడు ప్రబంధంలో భాగ్యమతి పేరు లేదు. భాగ్యమతి, "మిష్తరి"గ సంబోధించ బడింది. భాగ్యమతికి తాను హైదర్మహెలు అను బిరుదు ఇచ్చిన తదుపరి సులతాను మహమ్మదు ఖులీగూడా ఆమెను భాగ్యమతియని గాక హైదరు మహెలు అనే పిలువసాగాడు. మైమరుపు లేక మతిమరుపు వలన ఒక్కొక్క ధోరణిలో ఆమెను "భాగ్" అని సంబోధించాడు. అది వేరు మాట.

19 వ శతాబ్దంలో వ్రాయబడిన మాఃనామా రచయిత భాగ్యమతి కథను నిరాకరించుటకు కారణం, అబుల్హసను తానాషా మేనల్లుడు అబూమహమ్మదు సంతానపు ప్రోత్సహమె. అది జగ మెరిగిన రహస్యం. బురహానసే మాసిరివి ముద్రించునప్పుడు, ముద్రాపకుడు సయ్యదు హాష్మిఫర్హాబాదీ అనేక అంశాలను లుప్తం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేశాడన్నది శ్రీ షేర్వానికి తెలుసు. కావున ఆ రెండు గ్రంథాల వెనుక నుండి అలుగులు సంధించుటం వారికి శోభించదు.

8639

శ్రీ షేర్వాని ఒక విదేశీ వర్తకుడు అన్యభావంతో వ్రాసిన భాగ్నగర్ అనువాదంపై తమ వాదాన్ని నిలుపబూనటం ఆశ్చర్యం కలిగిస్తుంది. పారసీ ఆంగ్లాంధ్ర ఉర్దూ భాషలలో భాగ్యమతి భాగ్య నగరుల అస్తిత్వాన్ని సమర్థిస్తూన్న కోకొల్లలైన వ్రాతలను వారు అంగీకరించనొల్లరు. కుల్లియాతులో భాగ్యమతి పేరు, ఆమె బిరుదు నామమైన హైదర్మహెలు పేరు పలుమారులు పేర్కొనబడినవి. హైదరు మహెలు సులతాను ప్రత్యేక ప్రేయసియని కుల్లియాత్‌ను చదివినవారికి తెలుస్తుంది. భాగ్యమతి మంచి నర్తకి, హైదర్మహెలు కూడ గొప్ప నర్తకే. దానివలన వారిద్దరూ, పేరు పరివర్తన చెంది ఒకే వ్యక్తియని తేలుతుంది. వివాహ వేడుకల సందర్భమున హైదర్మహెలులో జరిగే వేడుకలు - దిష్టితీయటం, హిరతులీయటం, క్రొత్త బట్టలు కట్టబెట్టటం, సరసన కూర్చొబెట్టి కొంగులకు బ్రహ్మముడి వేయటం, ఒకరినోటి తమలపాకు లొకరందుకోవటం పానయ పాత్రలో ముఖావలోకనం జేయించటం మున్నగు వేడుకలు, ప్రత్యేకంగ స్థానికాలు. బహుళంగ హైదరాబాదు తెలుగు సాంప్రదాయాలు. ఇవన్నియును హైదర్మహెలు నందు వర్తింపజేయటం అంటే ఆమె ముస్లింగ పరివర్తన చెందిన వ్యక్తి అన్నమాట. అందువలన ఆమె ఇస్లామతం పుచ్చుకున్న భాగ్యమతి యని తేలుచున్నది. హైదర్మహెలు కేశ, దంత, పుష్పధారణ చిరునగవు మున్నగు విశేషాలను వర్ణించినప్పుడు అపర్ణన భాగ్యమతికె చెందుతుందని తెలుస్తుంది. 90, 161, 164, 257, 258, 268, 312 మరియు 324 మున్నగు పుటలలోని గేయాలు శ్రద్ధగ చదివితే భాగ్యమతి అస్తిత్వం, హైదర్మహెలు, భాగ్యమతులు భిన్నులుగారన్న సత్యం నిరూపితమౌతుంది. సులతాను తన జీవితాంతం భాగ్యమతిని తన ప్రాణంకన్నగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రేమించాడు. ఆమె మరణం కలిగించిన సంతాపం నుండి కొలుకోలేక ఒకటిన్నర సంవత్సరాలలో మరణించాడు.

3. భాగ్యమతి చారిత్రక అస్థిత్వం

శ్రీ నరేంద్ర లూథర్, I.A.S.

శ్రీ నరేంద్రలూథరు I.A.S. తమ ఉద్యోగకాలమంతా ఆంధ్ర ప్రదేశ్‌లోనే గడిపారు. వారు హైదరాబాదు చరిత్రను గురించి లోతుగ పరిశీలించారు. భాగ్యమతి అస్తిత్వాన్ని గురించి వారు విశిష్ఠ మైన పరిశోధన చేశారు. హైదరాబాదు చారిత్రక పరిశోధకులలో వారికి సమున్నత స్థానం వుంది. (గ్రంథకర్త)

ఒక సులతాను ఒక సాధారణ స్త్రీని ప్రేమించటం విడ్డూరం గాదు. అయితే ఆ ప్రేమ నిలకడగ నిలవటం నిజంగ ఆశ్చర్యకరమే: సులతాను ఆమెను పెండ్లి చేసుకోవటం, ఆమె పేర సుందరనగరం నిర్మించటం ప్రశంసనీయం. ఇది పవిత్ర ప్రేమకు నీతి నిజాయితీలకు నిదర్శనం. పరిపాలకులలో ఇంతటి నిజాయితీ విశ్వా సాలు అరుదు. రాజాంతఃపురాలలోని చాలమంది స్త్రీలు ఒక్కరాత్రికే రాణులు. మణిలాల్ రచించిన "మొఘలుగ్లోరి"లో మొఘలు అంతః పురములలోని స్త్రీలు దివారాత్రాలు అనుభవించు హృదయవిదారక విషయాలను వివరించాడు. సుల్తాను మహమ్మదు ఖులీఖుతుబుషా అంతఃపురంలోని స్త్రీలు గూడా, దయనీయమైన వాతావరణంలో జీవించారు. కాని భాగ్యమతి తుదివరకు సులతాను హృదయంపై అధికారం చెలాయించింది. బహుశః ఆమె తన నలుబదవఏట మర ణించి యుంటుంది. దాదాపు ఒకటిన్నర సంవత్సరాల అనంతరం, సులతాను తన నలుబదిఆరవఏట మరణించాడు.[1]

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చరిత్ర పీఠాధిపతి ప్రొఫెసర్

1. శ్రీ నరేంద్రలూథరు "హైదరాబా..."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ హారూన్‌ఖాను షెర్వాని భాగ్యమతియను వ్యక్తియును హైదరాబాదు నగరానికి భాగ్యనగరమన్న పేరు ఎప్పుడూ వుండేదిగాదనియును 1967 లో సిద్ధాంతరీకరించారు. శ్రీ షెర్వాని వంటి గొప్ప పరిశోధకుడు చేసిన ప్రకటనను పరిగణించవలెను. అందువల్ల భాగ్యమతిని గురించిన కొన్ని చారిత్రికాంశాలను క్లుప్తంగానైనా చర్చించటం అవసరం.

మూసీనది ఆవలితీరాన చంచలం గ్రామంలో నివసించేది ఒక అతిలోకసుందర బాలిక. ఆమెపేరు భాగ్యమతి. మహమ్మదుఖులీ రాకుమారుడు ఆమె ప్రేమవాగురులలో చిక్కుకున్నాడు. ఒక నిశిన తన ప్రేయసినిచూడ బైలుదేరాడు. ఆ రాకుమారుని, పొంగి హోరెత్తుచు పారుచున్న మూసినది అడ్డగించింది. రాకుమారుడా ముచికుందుని గర్జింపులకు బెదరలేదు. తన గుర్రాన్ని వరదలోనున్న నదిని దాటించి తన ప్రేయసిని చేరుకున్నాడు. అవార్తవిన్న యాతని తండ్రి సులతాను మహమ్మదిబ్రాహిం నదిపై 1578 లో వంతెన గట్టించాడు. దానివల్ల రాకుమారుని చంచలం యాత్రలు నిరాఘాటంగా సురక్షితంగ సాగాయి. 1580 లో సులతాను మహమ్మదు ఇబ్రాహిం మరణించాడు. రాకుమారుడు మహమ్మదుఖులీరాజై భాగ్యమతిని పెండ్లి చేసుకున్నాడు. చంచలం గ్రామాన్ని కేంద్ర బిందువుగ జేసుకొని కొత్త నగరాన్ని నిర్మించాడు. దానికి తన ప్రేయసిపేర భాగ్యనగరమని నామకరణం చేశాడు.

మహమ్మదుఖులీ రాకుమారుడు దివంగత సులతాను పెద్ద కొడుకుగాదు. యువరాజునుగాదు. అనూహ్య పరిస్థితులలో ఆతను రాజయ్యాడు. తన స్థానాన్ని పదిల పరుచుకోవటానికి ఆతను రాజ్యపు సర్వసేనాపతి షామీరుషా కూతురిని వివాహం జేసుకున్నాడు. తనకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బలం చేకూరగానే, షామీర్‌షాను తనకు రాణియైన ఆతని కూతురిని దేశము నుండి వెడల నడిపాడు. బీజాపురపు సుల్తాను, జీర్ణవిజయనగర స్వామ్రాట్టు, మరియు తిరుగుబాటు చేసిన అలీఖాను లూర్‌మున్నగువారి బెడదనుండి విముక్తుడైనాడు. అనంతరం చంచలం కేంద్రంగ నిర్మిస్తున్న నగర నిర్మాణపు బాధ్యతను ప్రధాని మీర్‌మహమ్మద్ మోమిన్‌నకు దాఖలు పరిచాడు. 1590 నాటికి చారుమినారు నిర్మాణం పూర్తి అయింది. భాగ్యనగర నిర్మాణం వేగం పుంజుకుంది. ఆ నగరానికి 1596 లో వేసిన అధార శిలాఫలకంమీద "ఫర్బందేబునియాద్" అని చెక్కబడింది. పర్బందెబునియాద్ అంటే భాగ్యనగరం.

పిరిష్తా తన "గుల్షనెఇబ్రాహిమీ"లో మహమ్మదుఖులీపై భాగమతి యను ఒక సామాన్య స్త్రీ ప్రభావం పడింది. ఆతను గోలకొండ కోటకు నాలుగుక్రోసుల దూరంలో ఒక నూతన నగరం కట్టించి దానికి ఆమెపేర భాగ్యనగరం అని పెట్టాడు. అనంతరం తాను చేసిన పనికి పశ్చాత్తాపపడి ఆ పేరును హైదర్నగరుగ మార్చాడు. కాని స్థానికులు దానిని భాగ్యనగరమనె పిలుస్తారని వ్రాశాడు. 1590 నుండి 1594 వరకు దక్కనులో అక్బరుచక్రవర్తి ప్రతినిధిగ ఖురహానుపూర్‌లో నివసించిన ముల్లాఅబుల్‌ఫైజి, భాగ్యమతి, ఖులీ ఖుతుబుషా పురాతనప్రేయసి. సులతానొక క్రొత్తనగరం నిర్మించి దానికి తన ప్రేయసి పేర భాగ్యనగరం అని పేరు పెట్టాడు అని వ్రాశాడు. అంతకంటె కొంతముందు ఆతని సమకాలికుడైన నిజామొద్దీను బఖ్షీయును, ఫైజీ అన్నయైన అబుల్‌ఫజల్ కూడ భాగ్యమతి మరియు భాగ్నగరులపేరు వ్రాశారు. 1648 మరియు 1652 లో ఈ నగరానికి వచ్చిన ఫ్రెంచి వర్తకుడు, టావర్నియరు, "ఈ రాజ్యపు రాజధానిపేరు భాగ్నరం. ఇది ఇప్పటి సులతాను తాత తన రాణిపేర నిర్మించాడు.... మరియు దానికి తన ప్రేయసిపేర భాగ్నగరం అని నామకరణం చేశాడు అని వ్రాసాడు. ఇచ్చటికి 1655

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరియు 1666 లో రెండుసారులు వచ్చిన మరొక ఫ్రెంచి వర్తకుడు థియోనో. ఆతను రాజ్యపు రాజధాని భాగ్నగర్ అనియును దీనిని ఈరానీయులు "అయిదరాబాద్" అంటారని వ్రాశాడు. బర్నియరను మరో ఫ్రెంచి వర్తకుడు తన పుస్తకంలో భాగ్నరమన్న పేరునే ప్రయోగించాడు "అబ్బెకర్రె" భాగ్నగరం వర్తకులతోనూ అగంతకుల తోనూ సదా క్రిక్కిరిసి వుంటుందని వ్రాశాడు.

"Relation of Golkonda" అను పుస్తకం 1614 లో వ్రాయ బడింది డచ్చిషూరర్ ఆంగ్లేయుడు Methwold తమపై అధికారు లకు పంపించిన నివేదికలలో రాజ్యంలోని నర్తకినులు అందరూ ప్రతి సంవత్సరము భాగ్నరంపోయి నాట్యం చేస్తారు" అని వ్రాశారు. ఆ పుస్తకాన్ని ప్రకటించిన More land భాగ్నగర్ అనగ హైదరా బాదు గోలకొండకు రాజధాని అని వివరించాడు.

1681 లో హెచ్. జి. బ్రిగ్యు ప్రకటించిన "ది నైజామ్సు" అన్న పుస్తకంలో హైదరాబాదు మొదటిపేరు భాగ్యనగరం. దానిని మహమ్మదుఖులీ తన ప్రేయసి నర్తకి భాగ్యమతిపేర నిర్మించాడు. ఇప్పటికీ ఇచ్చటి ప్రజలు ముఖ్యముగ హిందువులు దీనిని భాగ్యనగర మనే పిలుస్తారని వ్రాశాడు.

మెడొస్టైలరు తన "హిస్టరీ ఆఫ్ ఇండియా"లో హైదరాబాదు అసలుపేరు భాగ్నగర్. దీనికి సులతాను ముఖ్యప్రేయసి భాగ్మతి పేరుపెట్టబడింది అని వ్రాశాడు. సయ్యద్‌హుస్సేను బిల్గరామి 1884 లో వ్రాసిన పుస్తకంలో ఈ క్రొత్త పట్టణం, సుల్తాను హిందూప్రేయసి పేర భాగ్నగరం అని పిలువబడుతుంది ఇచ్చటి ప్రజలు ముఖ్యముగ హిందువులు దానిని ఇప్పటికిని ఈ పేరుననే పిలుస్తారని వ్రాశాడు. అలీఘడు ఆధ్యాపకుడు డాక్టరు నజీర్‌అహమ్మదు భాగ్యమతి భాగ్య నగరాల అస్తిత్వాన్ని గుర్తించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యమతి భాగ్యనగరుల కట్టుకథను, ఆసఫ్‌జాహీలు వారి అనుయాయులు ఖుతుబుషాహీలను అప్రతిష్ఠపాలు జేయటానికి కల్పించారు అంటారు శ్రీ షేర్వానిగారు. ఫైజి, ఫజల్, బక్షీ, నిహోమంది ఫిరిష్తాల వ్రాతలు నమ్మదగినవికావు అని కొట్టివేశారు. వారు సమకాలీన చరిత్రలైన తారిఖె మహమ్మదు ఖుతుబుషాహీ, హదీఖతుస్సలాతీను మరియు హోదాయుఖుస్సలాతీన్‌లో భాగ్నగరం పేరు లేదు. అన్నారు వారు. మహమ్మదు ఖులీఖుతుబుషా గేయసంపుటి "కుల్లియాత్"లో భాగ్మతి పేరులేదు. మహమ్మదు ఖులీఖుతుబుషావంటి మతాభినివేశి తన నగరానికి హైదర్‌నగర్ అనే పేరుపెట్టుకుంటాడు అంటారు వారు. సమకాలీన తెలుగు వాఙ్మయంలో భాగ్యనగరం పేరు లేదు. విదేశీయులు దీనిని భాగ్నగర్ ఉద్యానవాటిక అని వ్రాశారు, అని వాదిస్తారు వారు.

ప్రొఫెసరు షేర్వానిగారి అభ్యంతరాలు తర్కానికి పరిశీలనకు నిలువవు. అవి చరిత్రకు విరుద్ధం. సమకాలీన చరిత్రలన్నీ, రాజు ఆదేశానుసారం, భాగ్యమతి భాగ్యనగరుల పేరులను, చరిత్రనుండి ప్రజల మనస్సుల నుండి తుడిచివేయు నుద్దేశముతో వ్రాయబడినవి. సులతాను మహమ్మదుఖులీ వ్రాసిన 'కుల్లియాత్"లో చిట్టిపొట్టి పేరులున్నవి. అన్యాపదేశంగ భాగ్యమతియును చర్చించబడింది. ప్రొఫెసరు మసూదుహుస్సేను, "ఖుతుబుమిష్తరీ"లోని మిష్తరీ భాగ్యమతియేయని నిరూపించారు. ప్రొఫెసరు షేర్వాని వాదన నిర్మాణాత్మకముగాదని, యాతను త్రోసిపుచ్చారు. ధియోనో భాగ్నగర్‌ను గురించి ప్రొఫెసరు షెర్వానిగారి వాదన అర్థరహితం పేలవం అసమంజసమును.

తెలుగుభాషలోని రాయవాచకం నరసింహ విలాసం వైజయంతీ విలాసంలో భాగ్యనగర ముదహరించబడింది. సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషా భాగ్యనగరాధినాథుడుగను భాగ్యనగరేంద్రుడగను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేర్కొనబడినాడు. ఇటీవలె ఆంధ్రప్రదేశ్ ఆర్కైవుసులో జహిరొద్దీను ఖాజి భాగ్నగరు ముద్రగల కాగితం దొరికింది. దీనిని జూచిన పిదప భాగ్నగరం మిధ్యయన్న వాదన సమసిపోతుంది. భాగ్యనగరం దేశపు సంయుక్త సాంస్కృతికి ప్రతీక. ఆమె ఉన్నదని చెప్పు సాక్ష్యాలు కోకొల్లలు. ఉర్దూకవి ముఖ్తూం:-

"షహెర్ హై మొహబ్బతుక నిషాన్‌బాకీహై
తూనహీ హై తేరె చెషం న్రిగాని బాకీహై"

అని వ్రాసి ఈ చర్చకు భరత వాక్యం పలికాడు.

4. భాగ్యమతి సమాధి

నవాబు మీరు అహమ్మదు అలీఖానుగారు

నవాబు మీరు అహమ్మదుఅలీఖానుగారు హైదాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలలో పలు మంత్రి పదవులు నిర్వహించారు. వారు మాన్యులగు నాగరికులు. (గంథకర్త.)

మౌలాకచల్లా సమీపంలోని ఖబరస్తానును నేను పరిశీలిస్తు నప్పుడు ఆ సమీపంలో భాగ్యమతి సమాధి ఉందని తెలిసింది. సహచరుల యుక్తంగ నేను అచ్చటికి పోయాను. అచ్చట పసువులను మేపుకుంటున్న ఒక హిందూబాలుని, నేరేడుపండ్లు (గిన్నె) అమ్ముకుంటున్న ఒక ముస్లిముస్త్రీని, మమ్ములను చూడటానికి అచ్చటికి వచ్చిన వారిని, ఆ సమాధి ఎవ్వరిదని అడిగాను. తడబడకుండా వారందరు ముక్తకంఠంతో అది భాగ్యమతి సమాధి అని చెప్పారు. అంతేగాక అచ్చట దీపాలంకరణ, వార్షిక సందలుల ఉత్సవాలు కొన్ని సంవత్సరాల క్రితం వరకూ సర్ఫెఖాస్ వారు నడిపించారనియును చెప్పారు. భాగ్మతి చంచలం గ్రామ నివాసి. ఆమె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తదుపరి ముస్లిముగ పరివర్తన చెందినది. రెవిన్యూ లెఖ్ఖలలో నేటికిని చంచలం జిరాయితీభూములును, మీర్‌జుమ్లా చెలవును, చంచలం భూములనియును చంచలం చెరువనియును నమోదు చేయఁబడుచునవి. అందువల్ల చంచలం గ్రామంలోని ఈ సమాధి చంచలం నివాసి భాగ్మతిదిగ వొప్పుకొనవచ్చునని నేను భావిస్తున్నాను.

ఓమ్ తత్సత్

ఓమ్ శాంతిశ్శాంతి శాంతిః

—(౦)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12. సమీక్ష

భాగ్యమతి కల్పిత వ్యక్తియనియును ఆ పేరుగల వ్యక్తిగాని భాగ్నగరం అనే పట్టణంగాని ఎప్పుడూ ఉండలేదనియును నిర్ధరిస్తూ 1966-67 లో ప్రొఫెసరు హరూన్‌ఖాను షెర్వానిగారు ఒక కరపత్రం ప్రకటించారు.

భాగ్యమతి, సులతాను మహమ్మదు ప్రణయగాథను భాగ్యనగరు పేరును, పేర్కొనిన అబుల్ ఫైజి, నిజామొద్దీన్‌బఖ్షీ, అబుల్ ఫజలు, అబ్దుల్‌బాఖి నిహామంది మరియు ఖాఫీఖానులు మున్నగువారు హైదరాబాదునకు ఎప్పుడూ రాలేదనియును అందువలన వారి వ్రాతలకు విలువ లేదనియును త్రోసివేశారు. మహమ్మదుఖాసీంహిందుషా ఫిరిష్తాకు, గోలకొండ విషయాలు తెలియవు. ఇచ్చటి సులతానుల పేరులును ఆతనికి సరిగ తెలియవు. గోలకొండ బీజాపురముల మధ్య సరసత, సమరస సంబంధాలు, లోపించటం వలన, ఖుతుబుషాహి రాజులయందు ఫిరిష్తా నిష్పక్షపాతుడుగాడన్నారు. ఫిరిష్తా వినికిడిపై ఆధారపడి వ్రాశాడుగాన, ఆతని వ్రాతలు నమ్మదగినవి గావన్నారు. ఆతను తన "గుల్షనే ఇబ్రాహిమి"లో భాగ్యమతి భాగ్యనగరులను గురించి 1606-10 లో నమోదు చేసిన అభిప్రాయాలు మన్నించదగినవి కావని తేల్చారు. భాగ్యమతి భాగ్నగరుల అస్తిత్వాన్ని ధృవపరుస్తూ 1594 నుండి 1610 వరకు వ్రాసిన ప్రసిద్ధ పారసీ చరిత్రకారులైన ముల్లా అబుల్ ఫైజి, నిహామంది, అబుల్‌ఫజలు, బఖ్షీ, ఖాఫీఖాన్ మరియు ఫిరిష్తాల వ్రాతలను శ్రీ షెర్వానీగారు తేలికగ కొట్టివేశారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యమతి భర్త సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషాకు అల్లుడూ వారసుడూ, అయిన సులతాను మహమ్మదు ఖుతుబుషాకు, తన అత్త ఒక హిందూ వేశ్య అన్న భావం జుగుప్స కలిగించింది. 1616 లో అతను వ్రాయించిన "తారీఖె మహమ్మదు ఖుతుబుషాహి"లో భాగ్యమతి భాగ్యనగరాల పేరులను హుష్‌కాకిని జేయించాడు. 1644 లో నిజాముద్దీను అహమ్మదుచే వ్రాయబడిన, హదాయఖ్బుస్సులాతీన్, అనంతరం 1681లో మహమ్మదుబిన్ అబ్దుల్లా(అలీబిన్ తైఫూర్ బిస్తాని)చే రచించబడిన హదీఖ్బతుస్సులాతీన్‌లలో, భాగ్యమతి భాగ్నగరంల పేరులు లుప్తము చేయబడ్డాయి. సమకాలీనములైన ఈ చరిత్రలలో, భాగ్యమతి భాగ్యనగరుల పేరులు లేవు, గావున ఆ పేరులు కేవలం మిధ్య అన్నారు శ్రీ షెర్వాని. ఖుతుబుషాహీల పరిపాలన అంతమైన పిదప రచింపబడిన బురహానె మాసిరి, మరియు షాహ్నామాలలో గూడ ఆ పేరులు లేవు. ఖుతుబుషాహీల సమకాలీనములైన అహమదునగర్ మరియు బీజాపురీయులగు దర్బారు చారిత్రికుల వ్రాతలలోనూ, ఆ పేరులు లేకపోవటంవల్ల భాగ్యమతి భాగ్యనగరంలు మిధ్యయని తేల్చారు ప్రొఫెసరు షెర్వానిగారు. భాగ్యమతి భాగ్యనగరుల పుక్కిటిగాథను ఆసఫ్‌జాహీలు ఖుతుబుషాహీలను అపకీర్తిపాలుజేయుటకు కల్పించారన్నారు శ్రీ షెర్వాని.

ఈ పట్టణంలో అతిరమ్యములైన ఉద్యానవనాలు చాలగలవు. దీనిని అందువలన తోటల నగరం-బాగ్నగరం అంటారు అని వ్రాశాడో పరాశువాడు. ఆ వెంట్రుకను పట్టుకొని కొండనులాగ ప్రయత్నించారు శ్రీ షెర్వాని. ఆ పరాశువ్రాతలను సందర్భము నుండి వేరుజేసి, హైదరాబాదు తోటల నగరం లేక బాగ్నగరం అని వారు సిద్ధాంతీకరించారు. అయితే ఆ ఫ్రెంచి వర్తకుడు బాగ్నరమన్న పదాన్ని తన పుస్తకములోని ప్రతి ప్రకరణములోనూ, నామవాచకముగ పలు పర్యాయాలు ఉపయోగించాడు. దానిని ఎందుకో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

షేర్వానీగారు పరిగణలోనికి తీసుకోలేదు. భాగ్యమతి వొట్టి కల్పిత వ్యక్తి యనియును, ఆమె యెప్పుడూ వున్న వ్యక్తి గాదనియును గట్టిగ వాదిస్తూనే, ఆమె "పాహిషాయే కొహినా" అని, చదువువారికి వెక్కసము కలిగించు ధోరణిలో పెక్కుమారులు నొక్కి వాదించారు. భాగ్యమతి కల్పిత వ్యక్తి, ఆమె వృద్ధ వేశ్యయని ఒక్కేమాటలో తేలికగ తేల్చి చెప్పారు. లేని వ్యక్తి వృద్ధ జారిణి ఎట్లు కాగలదో వారు వివరించలేదు. అది ఊహించటం కష్టం. ఏదో ఒక నిర్ణయం తీసుకుని అందిన సమాచారాన్ని వక్రీకరించి దానిని తనకు అనుకూలంగ మరల్చుకోవటం అందరూ చేయలేరు. రెండు కాళ్ళున్నా తాను దానిని జూచినప్పుడు ఆ కోడికీ కాలు ఒక్కటేయని అందరినీ అందరూ దబాయించలేరు. శ్రీ షేర్వానిగారు మాత్రమే అట్లు చేయ గలిగారు.

తన అత్త ఒక ముసలి వేశ్యయని చెప్పకొనన నొల్లని సులతాను మహమ్మదు ఖుతుబుషా వ్రాయించిన "తారీఖె మహమ్మదు ఖుతుబుషాహి"లో భాగ్యమతి, భాగ్యనగరులు స్థానానికి నోచుకోలేదు. అనంతరం దానిని ఆధారంగ జేసుకుని, వ్రాయబడిన హదాయఖితుస్సులాతీన్ మరియు హదీఖితుసులాతీసులలో ఆ రెండు పేరులు లుప్తమయ్యాయి. పై మూడు చరిత్రలు రాజు అభిమతం మేఱకు, నిజాన్ని మరుగుపరుస్తూ వ్రాయబడినవి గాన నమ్మదగినవి గావు.

రాజ్యాల రాజకీయాలెట్లా వున్నా, రాచ వంశాల గౌరవాలకు సంబంధించిన విషయాలలో, దక్కనులోని సులతాను లందరూ సమాన స్కంధులుగ నిలవటం సహజం. అది సుసంప్రదాయం. అందువల్ల సులతాను మహమ్మదు ఖుతుబుషా, భాగ్మతి పేరును చెప్పకోవటం తన వంశగౌరవానికి భంగకరమని భావించినప్పుడు, దక్కనులోని సమకాలీనులగు నితర సులతానులు, ఆ సత్సాంప్రదాయాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాటించటం ధర్మం. వారు దాన్ని అక్షరాల మన్నించారు. అందువలన 1612 నుండి దాదాపు 1681 వరకు దక్కనులోని సమకాలీనులగు మూడు సుల్తనెటులలో వ్రాయబడిన చరిత్రలందు భాగ్యమతి, భాగ్యనగరుల పేరులు అదృశ్యములయ్యాయి. అందు విడ్డూరమేమియును లేదు. అయితే బుద్ధి పూర్వకముగ మారెడుకాయ వాటంగ వ్రాయబడిన చరిత్రలకు మాన్యత లోపిస్తుంది.

ఖాదరుఖాన్ బీదరీచే వ్రాయబడిన "తారిఖే ఖుతుబుషాహి" ఖుతుబుషాహీల చరిత్రకు దర్పణమని బహుజన మతము. ఈ పుస్తకానికి మాన్యత, స్థాయి వున్నవి. ఈ పుస్తకములో భాగ్యమతి, భాగ్యనగరుల పేరులున్నవి. భాగ్యనగరానికి దాని నిర్మాణానంతరం పదిహేను సంవత్సరాలకు హైదరాబాదని పేరు పెట్టబడిందని ఖాదరుఖాన్ వ్రాశాడు. "బాదు హప్తుదః సాల్ బహైదరాబాదు మౌసూం గర్దీద్."

సులతాను మహమ్మదు ఖులీఖుతుబుషా గేయ సంకలనం—"కుల్లియాత్"లో భాగ్యమతి ప్రసక్తి లేదంటారు శ్రీ షెర్వాని. కుల్లియాతును క్షుణ్ణంగా పరిశోధించిన బాబాయె ఉర్దూ డా॥ అబుల్ హక్ మరియు డా॥ సయ్యదు మొహియొద్దీన్ ఖాదిరీజోరు గారలు షెర్వాని గారి అభిప్రాయం సరిగాదన్నారు. కుల్లియాతునుండి డా॥ జోరుగారు ఉదారంగ ఉదాహరణలను పేర్కొంటూ, షెర్వానిగారి వ్రాతలు, నిరాధారాలని నిరూపించారు. తెలుగు వాఙ్మయంలో భాగ్యనగరం ప్రసక్తే లేదని షెర్వానిగారు నిష్కర్ష జేశారు. భాగ్యనగరపు రాయబారిగ విజయనగరంలో బాబాజి పంతులుండేవారని, సుప్రసిద్ధ పరిశోధకులు డా॥ నేలటూరి వెంకట రమణయ్యగారు బహుళ సాక్ష్యాధారాలతో నిరూపించారు. మహమ్మదు ఖులీఖుతుబుషాను,

1. తారీఖె ఖుతుబుషాహి పుట. 17.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగ్యనగరాధిపతిగను, భాగ్యనగరాధీశునిగను పేర్కొంటూ వ్రాసిన జటప్రోలు కవుల వ్రాతలున్నవి. కె.యస్.ఆర్. మూర్తిగారు అక్టోబరు 1990 లో సాలారుజంగు ప్రదర్శన శాలలో జరిపిన సెమినారునందు ఈ విషయాన్ని చర్చించారు.

విదేశీ సంచారకులు వర్తకులూ, దేశవిదేశీ చారిత్రకులు 1594 నుండి ఇరువదియవ శతాబ్దాంతం వరకు (1612 నుండి 1681 వరకు మినహాయించి) వ్రాసిన పుస్తకాలలో భాగ్యమతి మరియు భాగ్నగరుల ప్రసిక్తి వుంది. చరిత్ర గ్రంథాలు, సంచారకులు అందించిన సమాచారాలు కుల్లియాతు మరియు తెలుగు వాఙ్మయంలోనున్న ఆధారాలు శ్రీ షెర్వాని అభిప్రాయాలకు భిన్నంగ నున్నవి. ఒక నిర్ణయానికి ముందేవచ్చి, సందర్భము నుండి విడదీసిన, సందర్భశుద్ధి లేని కొన్ని వాక్యాలను, తమ కనుకూలముగ మలుచుకొని, ప్రొఫెసరు షేర్వాని గారు కరపత్రం ప్రకటించారు. ఏదో ఆవేశంలో వారు ఆ కరపత్రం ప్రకటించినట్లు కనిపిస్తుంది.

ఈ పుస్తకములో ఇంతకు ముందు జూపిన విశ్వసనీయ గ్రంథస్థ విషయాలు వారి దృష్టికి వచ్చి యుండవు వానిని వారు జూచి యుండినచో గొప్ప పరిశోధకులగు వారు అట్లు వ్రాసి యుండరు. ఈ చిరు పొత్తాన్ని ముగించుటకు ముందు భాగ్యమతి వయస్సును గురించి కొంత పరిశీలించవలసిన అవసరముంది. పారసీ భాషలో ఆమెను గురించి వ్రాసిన వారు కొందరు ఆమెను "పాహిషాయె కొహీనా" అని వ్రాశారు. పాహిషా అన్న జారిణి వేశ్య అను అర్థం వస్తుంది. కొహినా అంటే పాత జీర్ణ లేక పారంపరిక అని రూఢ్యర్థం. భాగ్యమతి దేవ దాసి యన్నది సునిశ్చితము. దేవదాసి, వృత్తి ధ్యేయ నియమాలు తెలియని విమతులు విదేశీయులు, వారిని వేశ్యలనుకోవటంలో ఆశ్చర్యపడ వలసినదేమియు లేదు. అదియునుగాక 16 వ శతాబ్దంలో దేవదాసీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యవస్థ నైతికంగా పతనమైంది. అందువల్ల కూడ వారు దేవదాసిని వేశ్యయని భావించియుందురు. కొహినా అంటే పురావృత్తి లేక పారంపరిక అనే అర్థం స్ఫురిస్తుంది. కాని జర్జర శరీరయైన ముదుసలి అనే అర్థం రాదు. పాహిషాయె కొహినాకు పారంపరిక వేశ్య లేక వృత్తి వేశ్యయని అర్థం చెప్పుకోవాలి కాని ప్రొఫెసరు షేర్వానిగారు కొహినాకు ముదుసలి యని అర్థం చెప్పుకొని, వెగటు పుట్టునట్లు, జుగుప్స కలుగునట్లు, రోతకే రోత వచ్చునట్లు ఏమేమో వ్రాశారు.

1016 వ హిజ్రీకి సరియైన 1610 లో భాగ్యమతి చనిపోయింది. అప్పుడామె వయస్సు 47 సంవత్సరాలని మాన్యతగల "తారీఖేఖుతుబుషాహి" రచయిత ఖాదరుఖాన్ బీదరి వ్రాస్తున్నాడు.[1] భాగ్యమతి చనిపోయిన ఒకటిన్నర సంవత్సరానికి సులతాను మహమ్మదు ఖులీ దివంగతుడయ్యాడు. అప్పుడాతని వయస్సు నలుబదారు సంవత్సరాలు. భాగ్యమతి వయస్సని "తారీఖే ఖుతుబుషాహి" సూచించిన నలుబదేడేడు (47) లకు దరిమిలా గడిచిన ఒకటిన్నర సంవత్సరము కలిపిన, సుల్తాను మహమ్మదు ఖులీ అంతమప్పుడు ఆయమ వయస్సు నలుబదెన్మిదిన్నర సంవత్సరాలు. అనగా ఆమె సుల్తానుకన్న దాదాపు రెండు సంవత్సరాలు పెద్ద.

శ్రీ నరేంద్రలూథర్ ఐ. ఏ. ఎస్., గారు తమ హైదరాబాదు చరిత్రలోని భాగ్యమతి ప్రకరణములో భాగ్యమతి తన నలుబదవ ఏట మరణించినదని వ్రాశారు[2] ఆమె తదనంతరం దాదాపు రెండు సంవత్సరాలకు సులతాను మహమ్మదు ఖులీ మరణించాడు. భాగ్యమతి వయస్సైన నలుబది సంవత్సరాలకు మరి రెండు సంవత్సరాలు

1. తారీఖె ఖుతుబుషాహి పుట. 16-17.

2. History of Hyderabad - by Sri Narendra Luther I A S.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలిపితే ఆమె వయస్సు సులతాను మహమ్మదు మరణమప్పుడు నలుబది రెండేడులు. ఆమె సుల్తానుకన్న నాలుగు సంవత్సరాలు చిన్నయని తేలుతుంది.

పారసీ అక్షర సాంఖ్యశాస్త్ర సిద్ధాంతం ప్రకారం, సుల్తాను మహమ్మదు ఖులీఖుతుబుషా 1565 లో జన్మించాడని, ప్రొఫెసరు అబ్దుల్మజీదు సిద్దీకిగారు నిర్ణయించారు. సుల్తానుకన్న భాగ్యమతి సుమారు రెండు సంవత్సరాలు పెద్ద గావచ్చునని "తారీఖె ఖుతుబు షాహీ" రచయిత అబ్దుల్ఖాదరు బీదరీ అంచనా. ఆ లెక్క ప్రకారం భాగ్యమతి 1563 లో జన్మించి యుంటుంది. 1563 లో జన్మించిన ఆమె 1610 లో మరణించింది. దాని ప్రకారం మరణించి నప్పుడామె వయస్సు సుమారు నలుబదెనిమిదేడులని తేలుచున్నది. దీని ప్రకారం భాగ్యమతి సులతానుల వయస్సులలో ఎక్కువ తేడా లేదు. భాగ్యమతి సులతానుకన్న దాదాపు ఒకటిన్నర లేక రెండేడులు పెద్ద. శ్రీ షేర్వాని అన్నట్లు రాకుమారుడు చూచినప్పుడు భాగ్యమతి ముడుతలు పడిన శరీరంగల ముదసలి గాదు. ఆమె షోడశాబ్దముల కౌమారి. అందువల్ల వారి వ్రాతలు అత్యుక్తి యని స్థిరపడుతుంది. భాగ్మతి విషయంలో యింకా ఎంతో లోతుగ పరిశోధించవలసిన అవసరముంది. ఆమె ఆర్షేయ పౌరుషేయాల వివరాలు, ఆమెను దేశదాసిగ సమర్పించవలసిన కారణాలు నాటి సామాజిక వ్యవస్థ వివరాలు సమగ్రముగ పరిశోధించవలసి యున్నది. ఆమె రూపు రేఖలు, హుందాతనము, ఠీవి, ఉదాత్తమైన నడవడి, ఉదార స్వభావము ఆమె ఉన్నత అభిజాత్యాన్ని చాటుచున్నాయి. భావి తరాల పరిశోధకులు ఈ విషయంపై కేంద్రీకృతులౌతారని ఆశిద్దాం.

-: ఓమ్ తత్సత్ :-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వారసత్వాన సంక్రమించిన ఆస్తి పంపకమునకు సంబంధించిన పత్రమిది. దీన్ని ధృవపరస్తూ భాగ్నగర్ ఖాజీ జహీరోద్దీను, 9 వ జమాదీ-ఉల్-అవ్వలుకు సరియగు 16-1-1627 న తన ముద్ర వేశాడు. ఈ ముద్రలో భాగ్నగర్ అనే పదము స్పష్టముగ నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded ... with the ... Department of Education Government of India, New Delhi.

ఉపయుక్త గ్రంథాలు

తెలుగు

ఆంధ్ర మహానగరములు. శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు

సంగ్రహాంధ్ర విజ్ఞానకోశము 4, 5 సం.

రాయవాచకం

నరసింహ విలాసం

English

Early travels in India	Jean-De-Thevonol
English Factories in India 1618 to 1666	Foster
History of late rebellion in the State of the great Moghal	Froncois Bermier
History of the Qutub Shaahi Dynasty	Prof. Haroon Khan Sherwani
History of Golconda	Prof. Abdul Majeed Siddiqi
Land Marks in Deccan	Ali Asghar Bilgerami
Mohammad Quli Qutub Shah	Prof. Haroon Khan Sherwani
Mohammad Quli Qutub Shah	Prof. Sayyad Mohuddin Quadri Zore
Mohammad Quli Qutub Shah	Prof. Masood Husain Khan
Relations	Schoorer
Relation	Mathwold
Relations with Golconda in early 16th century	Moreland
Travels in India	John Baptisla Tavermir
Travels in the Levant	Jean-De-Thevonot
The Illustrious Prime Minister	K. V. Bhoopala Rao

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Madanna	
The raise of Mahammadan power in India	H. G. Briggs
Travels of Abbe Karre	
Travels of willian Flinch	
The History of India	Philips Meadows taylor
The Nizams	M. C. Briggs
The Journal of Khuda Baksh Greental Public Libraries Vol. 47.	

Farsi

Burhane Maasiri	Ali Tabaa Tabaa
Burhane Raheemi	Nihamandi
Gulshan-E-Ibraheemi	Maahmmad Qaaseem
	Hindoo Shah Firishtha
Haduqat-n-ssalaatheen	Ali Bin Taifoor Bisthaani
Haduqat-n-ssalaatheen	Mirza Nizammuddin
	Ahmad Saidh
Maahnaama	Ghulaam Hussain Khan
Mutaqab-ul-lubaab	Khaafi Khaan
Tareekh-E-Qutubea	Quadar Khan Beedari
Tabqaat Akbar Shah	Nizammuddin Bakshi
Inshai Faize	Mulla Abul Faize
Akbar Naama	Abul Fazal

Urdu

Introduction to Kulliath	Baabai Urdu Lr Abal Haq
Kulliath	Prof. Sayyad Mohammad Qadri Zore
Nazre Quli	-Do-
Bhaagmathi	Sri Abid Ali Khan (Syasath Editor)

8631

—(o)—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL ... LIBRARY
Date
Acces on | 26-8-34
Class on |
Cat on |
Tag etc |
Filing |
E.A R. |
Any other |
Checked |

DONATION

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar